PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 182 | విజయవాడ, మంగళవారం 6 ఫిబ్రవరి 2024 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Tuesday 6 February 2024 | Rs

ఆర్‌పిలకు కాలపరిమితి జిఓను రద్దు చేయాలి

- ఎపి మెప్మా ఆర్‌పి ఉద్యోగుల సంఘం

2

మళ్లీ మెరిసిన బుమ్రా

- రెండో టెస్ట్‌లో ఇంగ్లండ్‌పై టీమిండియా గెలుపు
- సిరీస్ 1-1తో సమం

8

సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న బివి రాఘవులు, చిత్రంలో వై.వెంకటేశ్వరరావు, వి.శ్రీనివాసరావు, ఎంఎ బేబీ

ఇంటి వద్దకే సంక్షేమం

ఉభయసభల సమావేశంలో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్

- బహిష్కరించిన టిడిపి సభ్యులు
- అసత్యాలు చెబుతున్నారని ఆరోపణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందుతున్నాయని గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ తెలిపారు. పెద్ద ఎత్తున అమలుచేస్తున్న సంక్షేమ పథకాలతో రాష్ట్రంలో పేదరికం తగ్గిందని చెప్పారు. బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా సోమవారం ఉదయం జరిగిన ఉభయ సభల సంయుక్త సమావేశంలో ఆయన సభ్యుల నుద్దేశించి ప్రసంగించారు. నీతి ఆయోగ్ ప్రచురించిన చర్చాపత్రంలో ఎపిలో ప్రాథమిక పేదరిక గణన నిష్పత్తి 2015-16లో 11.77 శాతం ఉండగా, 2022-23 నాటికి 4.10 శాతానికి తగ్గిందని అంచనా వేసినట్లు తెలిపారు. అంతకుముందు శాసనసభ వద్దకు వచ్చిన ఆయనకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో పాటు, ఉభయ సభల అధిపతులు స్వాగతం పలికారు. అనంతరం దాదాపు రెండుగంటల పాటు గవర్నర్ ప్రసంగం సాగింది. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పలు సంక్షేమ, అభివృద్ధి పథకాలను గవర్నర్ వివరించారు. గవర్నర్ ప్రసంగం ప్రారంభించిన కాసేపటికే టిడిపి సభ్యులు తమ సీట్ల వద్దనుండి అభ్యంతరం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అబద్దాలు చెప్పిస్తోందని, అబద్దాలు చదవవద్దని కోరారు. మెగా డిఎస్‌సి తదితర అంశాలను వారు ప్రస్తావించారు. టిడిపి సభ్యులు నిరసన మధ్య గవర్నర్ ప్రసంగాన్ని కొనసాగించారు. దీంతో అచ్చెన్నాయుడు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, నందమూరి బాలకృష్ణతో పాటు మరికొందరు తమ సీట్ల నుండి ముందుకొచ్చి వాస్తవాలు చెప్పాలంటూ నినాదాలు చేశారు. కీలకమైన పోలవరాన్ని ఈ ప్రభుత్వం అటకెక్కించిందని, నాడు-నేడు

ఉభయ సభలనుద్దేశించి ప్రసంగిస్తున్న గవర్నర్ అబ్దుల్ నజీర్, మండలి ఛైర్మన్ మోషేను రాజు, స్పీకర్ తమ్మినేని

స్తంభించిపోయిందని, మహిళలపై అత్యాచారాలు, దాడులు పెరిగిపోయాయని నినాదాలు చేశారు. ప్రసంగాన్ని బహిష్కరిస్తున్నట్లు ప్రకటించి సభ నుండి వెళ్లిపోయారు. అనంతరం అధికార పక్ష సభ్యుల హర్షధ్వానాల మధ్య గవర్నర్ ప్రసంగాన్ని కొనసాగించారు. సంక్షేమ పథకాలన్నీ ప్రజలందరికీ ఇంటివద్దకే అందుతున్నాయని చెప్పారు. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టులో భూసేకరణ, పునరావాసం 22.42 శాతం పూర్తయిందని, ప్రాజెక్టు పనులు 74.01 శాతం పూర్తయ్యాయని తెలిపారు. రాష్ట్రానికి పోలవరం ప్రాజెక్టు జీవనాడిగా రూపొందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గత ఆరేళ్లుగా పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని ప్రభుత్వాలు చెబుతున్నా పునరావాసం విషయంలో వెనుకబడ్డ అంశాన్ని గవర్నర్ ప్రస్తావించారు. ప్రాజెక్టుతోపాటు ఆర్‌ఆండ్‌ఆర్ పనులను కూడా పూర్తిచేస్తామన్నారు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు మిగతా 7లో

8 వరకు అసెంబ్లీ

- బిఎసిలో నిర్ణయం
- టిడిపి బహిష్కరణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

శాసనసభ సమావేశాలను 8 వ తేది వరకు (నాలుగు రోజులు) నిర్వహించాలని బిఎసిలో నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశాన్ని ప్రధాన ప్రతిపక్షమైన టిడిపి సభ్యులు బహిష్కరించారు. స్పీకర్ తమ్మినేని సీతారాం అధ్యక్షతన జరిగిన సమావేశంలో శాసనసభాపక్షనేత జగన్మోహన్‌రెడ్డి, సభా వ్యవహారాలశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, మంత్రులు పెద్దిరెడ్డి, జోగి రమేష్, విప్ ముదునూరి ప్రసాదరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆరోతేదీన గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాల తీర్మానం, ఏడోతేదీన ఓన్ ఆన్ ఎకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టాలని నిర్ణయించారు. ఎనిమిదోతేదీన దీనిపై చర్చించి ఆమోదం తీసుకోనున్నారు. తొలుత మూడు రోజులు జరపాలని అనుకున్నప్పటికీ ప్రభుత్వానికి సంబంధించిన అనేక అంశాలపై చర్చించాలనే ఉద్దేశంతో ఒకరోజు పొడిగించినట్టు అధికారపక్ష సభ్యులు తెలిపారు. ఏడోతేదీ ఉదయం సచివాలయంలో కేబినెట్ సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో ఓన్ ఆన్ ఎకౌంట్ బడ్జెట్‌కు మంత్రిమండలి ఆమోదం తెలపనుంది.

- మాట నిలబెట్టుకున్నాం.. మళ్లీ గెలుస్తాం : వైసిపి
- అంకెలగారడీ : టిడిపి
- పథకాల పాఠం : సిపిఎం విమర్శ
- అంతా అసత్యాలే : సిపిఐ
- అభివృద్ధిపై స్పష్టమైన వైఖరి లేదు : పిడిఎఫ్
- వాస్తవాలు దాచారు : కాంగ్రెస్
- మేడిపండు చందం : జనసేన

2

ఉద్యోగుల, కార్మికుల సమస్యలపై అసెంబ్లీలో ప్రకటన చేయండి

- ముఖ్యమంత్రికి సిపిఎం డిమాండ్
- రాష్ట్ర కమిటీ తీర్మానం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

నూటికి 97 శాతం హామీలు అమలు చేశామని గొప్పలు చెప్పుకుంటున్న వైసిపి ప్రభుత్వం ఎన్నికలు సమీపిస్తున్నప్పటికీ కార్మికులు, ఉద్యోగులకిచ్చిన హామీలను నెరవేర్చలేదని సిపిఎం విమర్శించింది. ఉద్యోగులు, కార్మికులకు ఇచ్చిన హామీలు అమల్లోకి తెచ్చేందుకు తీసుకునే చర్యలపై ఈ అసెంబ్లీ సమావేశాలలోనే ముఖ్యమంత్రి ప్రకటన చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశం సోమవారం వై.వెంకటేశ్వరరావు అధ్యక్షతన విజయవాడలో ప్రారంభమైంది. పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు ఎం.ఎ.బేబీ, బి.వి.రాఘవులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా చేసిన తీర్మానాన్ని మీడియాకు విడుదల చేశారు. రాష్ట్రంలో మూడు లక్షల మంది కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులను రెగ్యులరైజ్ చేస్తానని, సమాన పనికి సమాన వేతనం అమలు చేస్తామని ఇచ్చిన హామీలను అమలు చేయలేదని పేర్కొన్నారు. విద్యుత్ రంగంలో కాంట్రాక్ట్ కార్మికులకు ఇచ్చిన హామీలు, డైరెక్ట్ పేమెంట్, రెగ్యులరైజేషన్ అమలు జరగలేదని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం అందరినీ రెగ్యులరైజ్ చేయాలని, సమానపనికి సమాన వేతనం అమలుచేయాలని రాష్ట్ర కమిటీ డిమాండు చేసింది. వారంలో సిపిఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్‌ను ఇస్తామన్న హామీని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయకపోగా, జిపిఎస్ పేరుతో మోసం చేయడానికి ప్రయత్నిస్తోందని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఒపిఎస్‌ను పునరుద్ధరించి ఎన్నికల వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం కేవలం 10,177 మందిని రెగ్యులర్ చేయడానికి ఉత్తర్వులు ఇచ్చినా ఇంకా అమలు కాలేదని పేర్కొంది. వివిధ ప్రభుత్వ రంగ సంస్థలు, మున్సిపల్, గ్రామ పంచాయితీ వంటి స్థానిక సంస్థలు, యూనివర్సిటీలు, టిటిడి, ప్రభుత్వ సొసైటీలు, ప్రభుత్వ పథకాల్లో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, డైలీవేజ్, కంటింజెంట్, మినిమం టైంస్కేల్ సమగ్రశిక్ష, నేషనల్ హెల్త్‌మిషన్, ఉపాధి హామీ, వెలుగు తదితర ప్రభుత్వ పథకాల్లో పనిచేస్తున్న వారికి సమాన పనికి సమాన వేతనం అమలు చెయ్యకపోగా కనీసం మినిమం టైంస్కేల్‌ను కూడా అమలు చెయ్యలేదని, నెల నెలా కనీసం వేతనాలను కూడా రెగ్యులర్‌గా చెల్లించడం లేదని తెలిపారు. కనీసం హెచ్‌ఆర్ పాలసీని కూడా రూపొందించలేకపోయిందని పేర్కొంది. రాష్ట్రంలో 70 షెడ్యూల్డ్ పరిశ్రమల్లో 50 లక్షల మంది కార్మికులకు ఒక్కరంగంలో కూడా కనీస వేతనాలు సవరణ జరగలేదని, చట్ట వ్యతిరేకంగా దారిమళ్లించిన భవన నిర్మాణ సంక్షేమ బోర్డు నిధులను వెంటనే బోర్డుకు చెల్లించాలని, సంక్షేమ పథకాలు అమలు కొనసాగించాలని పేర్కొంది. నిలుపుదల చేసిన కార్మిక సంక్షేమ బోర్డు పథకాలను కొనసాగిస్తూ వెంటనే ఉత్తర్వులు ఇవ్వాలని, రాష్ట్రంలో హమాలీలు, ట్రాన్స్‌పోర్టు అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది.

ఓట్ల కోసం శ్రీరాముడి పేరు దుర్వినియోగం

- రాష్ట్రాలను ఆర్థికంగా కుంగదీస్తోన్న కేంద్రం
- పదేళ్లలో ఎన్ని ఉద్యోగాలిచ్చారు?
- రాష్ట్రపతి ప్రసంగంపై సిపిఎం ఎంపిలు బ్రిట్టాస్, ఆరిఫ్

జాన్ బ్రిట్టాస్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

రాష్ట్రాలను కేంద్ర బిజెపి ప్రభుత్వం ఆర్థికంగా కుంగదీస్తోందని సిపిఎం రాజ్యసభ ఎంపి జాన్ బ్రిట్టాస్ విమర్శించారు. సోమవారం రాజ్యసభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చలో జాన్ బ్రిట్టాస్ మాట్లాడారు. దేశాన్ని విభజించి చీకటి మధ్య యుగంలోకి నెట్టేందుకు బిజెపి ప్రయత్నిస్తోందని విమర్శించారు. దీన్ని దేశ ప్రజలు అనుమతించరని అన్నారు. అయోధ్యలో జరిగిన ప్రాణ ప్రతిష్ట వేడుకను మోడీ ప్రభుత్వం ఎన్నికల ప్రయోజనాల కోసం రాజకీయ కార్యక్రమంగా మార్చిందని విమర్శించారు. ఓట్ల కోసం శ్రీరాముడిని దుర్వినియోగం చేస్తున్నారని దుయ్యబట్టారు. 'రాష్ట్రపతి ప్రసంగంలో అయోధ్య మూడుసార్లు ప్రస్తావనకు వచ్చింది. రాముడు అందరికీ చెందినవాడు. కరుణకు, సామరస్యానికి, ప్రేమకు ప్రతీక అయిన గాంధీజీ, రాముడు అందరివారు. కానీ మీరు దాన్ని విస్మరించారు. అయోధ్య వేడుకను బహిష్కరించడంపై ప్రతిపక్షాలను విమర్శిస్తున్నారు. శంకరాచార్యులు ఎందుకు బహిష్కరించారు? ఇదంతా రాజకీయ డ్రామా కాబట్టే వారు పాల్గొనేందుకు ఆసక్తి చూపలేదు' అని అన్నారు. 'మరి వారి వెంట కూడా ఇడి, ఇతరులు వస్తారేమో చూడాలి. బిజెపి సభ్యులంతా సుప్రీంకోర్టు గురించే మాట్లాడుతున్నారు. బాబ్రీ కూల్చివేత చట్టవిరుద్ధమని, నేరపూరిత చర్య అని సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. ఆ విషయాన్ని బిజెపి సభ్యులు మరిచిపోతున్నారు. ప్రధాని అయోధ్యలో ప్రాణ ప్రతిష్ట చేయకూడదు. ప్రాణం పోసుకోవాల్సింది ప్రజలే. ఆయన మణిపూర్ వెళ్లి అక్కడి ప్రజల కోసం ప్రాణ ప్రతిష్ట చేయాలి. రామ నామాన్ని జపించడం, రావణుడిని అనుసరించడం ద్రోహమని గాంధీ హరిజన్ పత్రికలో రాశారు. రాముడిని మోసం చేయలేరని గాంధీ కూడా రాశారు. శ్రీరాముడిని ముందుకుతెచ్చి ఎన్నికల్లో లబ్ధి పొందాలని బిజెపి చూస్తోంది' అని ఆయన విమర్శించారు'మోడీ ప్రభుత్వం అన్ని సంస్థలనూ నాశనం చేస్తోంది. పార్లమెంట్‌లో చర్చ లేదు. స్టాండింగ్ కమిటీలు సమావేశం కావడం లేదు. బిల్లులు హాట్ కేకుల్లా పాస్ అవుతున్నాయి. యుపిఎ ప్రభుత్వ హయాంలో జిడిపి వృద్ధి రేటు 6.8 శాతం. మోడీ పదేళ్ల పాలనలో జిడిపి వృద్ధి 5.9 శాతం మాత్రమే. 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారనే వాదన కపటమే. నీతి ఆయోగ్ లెక్కల్లో అన్నీ తప్పులే ఉన్నాయి. మరి ఆకలి సూచికలో దేశం ఎందుకు వెనుకబడి ఉంది. ఇతర సూచీల్లో కూడా భారత్ వెనుకంజలో ఉంది. ప్రభుత్వం రాష్ట్రాలను ఆర్థికంగా కుంగదీస్తోంది. దీనికి నిరసనగా కేరళ ప్రభుత్వం మొత్తం ఢిల్లీలో నిరసనకు దిగనుంది. కర్ణాటకలో కూడా నిరసనలు వ్యక్తమవుతున్నాయి.

ఉద్యోగాల సంగతేంటి? : ఎఎం ఆరిఫ్

పార్లమెంటులో రాష్ట్రపతి ప్రసంగం ఖాళీ వాదనలు తప్ప మరేమీ కాదని సిపిఎం లోక్‌సభ ఎంపి ఎఎం ఆరిఫ్ ఎద్దేవా చేశారు. అధికారంలోకి వచ్చిన పదేళ్లలో ఏడాదికి రెండు కోట్ల మందికి ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చి, పదేళ్లలో కోటి మిగతా 7లో

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే

- బ్యాలెట్ పేపర్ల తారు మారుపై సుప్రీం వ్యాఖ్య

న్యూఢిల్లీ : బ్యాలెట్ పేపర్లను ప్రిసైడింగ్ అధికారి తారుమారు చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. ఆ ప్రిసైడింగ్ అధికారిని విచారణ చేయాల్సిందేనని స్పష్టం చేసింది. జనవరి 30న జరిగిన చండీగఢ్ మేయర్ ఎన్నికపై దాఖలైన పిటిషన్ విచారణలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ సోమవారం ఈ వ్యాఖ్యలు చేశారు. అధికారి వ్యవహార శైలి చూసి తాను భయపడ్డానని అన్నారు. ఈ నెల 19న విచారణకు స్వయంగా హాజరుకావాలని అధికారిని ఆదేశించారు. చండీగఢ్ మేయర్ ఎన్నికకు వ్యతిరేకంగా ఆప్ కౌన్సిలర్ కుల్దీప్ కుమార్ టిటా (మేయర్ ఎన్నికల్లో ఓటమి చెందిన అభ్యర్థి) సుప్రీంకోర్టును ఆశ్రయించారు. చండీగఢ్ కార్పొరేషన్‌లో మొత్తం 35 మంది కౌన్సిలర్లు ఉన్నారు. వీరిలో బిజెపికి 14 మంది, ఆప్‌కు 13 మంది, కాంగ్రెస్‌కు ఏడుగురు, శిరోమణి అకాలీదళ్‌కు ఒకరు మిగతా 7లో

విశ్వాస పరీక్షలో నెగ్గిన చంపయీ సోరెన్

అవినీతిని నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పకుంటా : హేమంత్ సోరేన్

రాంచి : ముఖ్యమంత్రి చంపయీ సోరెన్ నేతృత్వంలోని జార్ఖండ్ ముక్తి మోర్చా సంకీర్ణ ప్రభుత్వం సోమవారం అసెంబ్లీలో జరిగిన విశ్వాస పరీక్షలో నెగ్గింది. 81మంది సభ్యులు గల అసెంబ్లీలో విశ్వాస తీర్మానానికి అనుకూలంగా 47మంది ఎంఎల్‌ఎలు ఓటు వేయగా, 29మంది వ్యతిరేకంగా ఓటు వేశారు. స్వతంత్ర ఎంఎల్‌ఎ సరయు రాయ్ గైర్హాజరయ్యారు. ఓటింగ్ సమయంలో 77మంది ఎంఎల్‌ఎలు సభలో వున్నారు. పాలక సంకీర్ణంలో జెఎంఎం, కాంగ్రెస్, ఆర్‌జెడి వుండగా, వెలుపలి నుండి సిపిఐ ఎంఎల్ (ఎల్) సభ్యుడు మద్దతు ఇస్తున్నారు. వ్యతిరేకంగా ఓటు వేసిన వారిలో బిజెపికి చెందిన 26మంది, ముగ్గురు ఎజెఎస్‌యు పార్టీకి చెందినవారు ఉన్నారు.

మనీ లాండరింగ్ కేసులో గత వారం ఇడి విచారించడంతో ముఖ్యమంత్రిగా వున్న హేమంత్ సోరేన్‌ను జనవరి 31న పదవికి రాజీనామా చేశారు. వెంటనే ఇడి ఆయనను అరెస్టు చేసింది. జెఎంఎం శాసనసభా పక్ష నేతగా ఎన్నికైన చంపయీ సోరేన్ ముఖ్యమంత్రిగా ఈ నెల 2వ తేదీన ప్రమాణ స్వీకారం చేశారు. సభలో బలాన్ని నిరూపించుకునేందుకు చంపయీ సోరేన్‌కు 10 రోజులు గడువి

చ్చారు. ఇడి కస్టడీలో వున్న హేమంత్ సోరేన్‌కు ప్రత్యేక పిఎంఎల్‌ఎ కోర్టు అనుమతినివ్వడంతో ఆయన బలపరీక్షలో పాల్గొన్నారు.

నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా : హేమంత్ సోరేన్

అసెంబ్లీలో హేమంత్ సోరేన్ మాట్లాడుతూ 8.5 ఎకరాల ప్లాట్‌కు సంబంధించి తనపై కేసు పెట్టారని, ఆ ప్లాట్ తన పేరు మీద ఉందని రుజువు చూపాలని బిజెపిని సవాల్ చేశారు. అలా చూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని స్పష్టం చేశారు. ఆదివాసీల కన్నీళ్లు వారికి పట్టవని, తాను ఏడవనని, సరైన సమయంలో వారి ప్రతి కుట్రకు సమాధానం చెబుతానని చెప్పారు. కోట్లు దోచుకుని విదేశాలకు పారిపోయిన వారిని వారు ఏమీ మిగతా 7లో

సాబ్జీ మృతి పట్ల శాసనమండలి సంతాపం

- ఉద్యమాలకు తీరని లోటన్న పలువురు ఎమ్మెల్సీలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పిడిఎఫ్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ మృతి పట్ల శాసనమండలి సంతాపం తెలిపింది. శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ఈ తీర్మానాన్ని మండలిలో సోమవారం ప్రవేశపెట్టారు. పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ.. 30 ఏళ్లపాటు ఉపాధ్యాయ ఉద్యమాల్లో యుటిఎఫ్ తరపున అనేక పోరాటాలు చేశారని తెలిపారు. ఉపాధ్యాయ సమస్యలే కాకుండా రైతులు, విద్యార్థులు, కార్మికుల సమస్యలను కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చి పరిష్కారానికి కృషి చేశారని చెప్పారు. పోలవరం నిర్వాసితులకు న్యాయం చేయాలని, సిపిఎస్ రద్దు, ఒపిఎస్ అమలు చేయాలని పాదయాత్ర చేయడంతోపాటు అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారని తెలిపారు. గిరిజనుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి చేశారని చెప్పారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. ఎమ్మెల్సీకి ముందు యుటిఎఫ్‌లో మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో సాబ్జీ పనిచేశారని, ఎస్‌టిఎఫ్‌ఐలో జాతీయ స్థాయిలో బాధ్యతలు నిర్వర్తించారని చెప్పారు. ఉద్యోగ, ఉపాధ్యాయ జెఎసికి కో-ఛైర్మన్‌గా చేశారని చెప్పారు. ప్రజాసంఘాలకు దన్నుగా నిలిచారని పేర్కొన్నారు. సిపిఎస్ రద్దు కోసం చేపట్టిన యాత్రకు నాయకుడిగా ఉన్నారని తెలిపారు. అలాంటి వ్యక్తి మృతి బాధాకరమన్నారు. సాబ్జీ మృతి పట్ల ఆయన కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ప్రమాదం ఎలా జరిగిందో విచారణ జరిపించి చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రమాదానికి సంబంధించిన కేసు వివరాలను శాసనమండలి ద్వారా తమకు తెలియజేయాలని కోరారు. మండలి ఛైర్మన్ కొయ్యా మోషేను రాజు మాట్లాడుతూ.. సాబ్జీతో తనకు వ్యక్తిగతంగా పరిచయం ఉందన్నారు. అనేక సమస్యలను తన దృష్టికి తీసుకొచ్చారని అన్నారు. ఉపాధ్యాయ సమస్యలతో పాటు రైతులు, కార్మికులు, విద్యార్థుల తరపున పోరాటం చేశారని వివరించారు. ప్రమాద ఘటనను జిల్లా ఎస్‌పి, కలెక్టరు తనకు ఫోన్ ద్వారా తెలిపారని, తాను వెంటనే కెఎస్ లక్ష్మణరావుకు, మాజీ పిడిఎఫ్ ఎమ్మెల్సీ వి బాలసుబ్రమణ్యంలకు ఫోన్ ద్వారా సమాచారం అందించానని చెప్పారు. సాబ్జీ మృతికి డిప్యూటీ ఛైర్మన్ మయన జకీయా ఖానమ్ సంతాపం తెలిపారు. ఎమ్మెల్సీలు ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, పి రఘువర్మ, కల్పలత రెడ్డి, అశోక్‌బాబు, పోతుల సునీత, పి చంద్రశేఖర్ రెడ్డి, ఎంవి రామచంద్రారెడ్డి, బిటి నాయుడు మాట్లాడుతూ.. సాబ్జీ మృతి ఉద్యోగ, ఉపాధ్యాయ ఉద్యమాలకు తీరని లోటు అని అన్నారు. మండలిలో అనేక సమస్యలను ప్రస్తావించారని చెప్పారు. సాబ్జీ ఆశయాలను కొనసాగిస్తామన్నారు. సాబ్జీ మృతికి సంతాపంగా సభ్యులు కొద్ది నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం ఛైర్మన్ మోషేను రాజు సభను వాయిదా వేశారు.

అధికారంలోకొస్తే పింఛను పెంపు

- ప్రజలు బటన్ నొక్కి వైసిపిని ఆలౌట్ చేయాలి
- సంక్షేమం, అభివృద్ధితో రాష్ట్రాన్ని గాడిలో పెడతాం
- 'రా... కదలిరా' సభల్లో చంద్రబాబు

ప్రజాశక్తి- అనకాపల్లి, ఏలూరు ప్రతినిధులు

టిడిపి-జనసేన కూటమి అధికారంలోకి వస్తే పేదలకు ఇచ్చే సామాజిక పింఛన్‌ను పెంచుతామని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు బటన్ నొక్కి వైసిపిని ఆలౌట్ చేయాలని, పులివెందులతో సహా 175 స్థానాల్లోనూ టిడిపి-జనసేన కూటమిని గెలిపించాలని కోరారు. బటన్ నొక్కుడు కాదు... నీ బొక్కుడు సంగతేంటని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు బటన్ నొక్కి జగన్‌ను జైలుకు పంపిస్తారని ఎద్దేవా చేశారు. వైసిపిని చిత్తుగా ఓడిస్తేనే రాష్ట్రానికి మోక్షం కలుగుతుందన్నారు. అనకాపల్లి జిల్లా కె.కోటపాడు మండలం గొండుపాలెం, ఏలూరు జిల్లా చింతలపూడిలో సోమవారం జరిగిన 'రా... కదలిరా' బహిరంగ సభల్లో చంద్రబాబు ప్రసంగించారు. బటన్ నొక్కుతున్నానని ముఖ్యమంత్రి గొప్పగా చెప్తున్నారని, నొక్కుడు కాదు... బొక్కుడు సంగతేమిటని ప్రశ్నించారు. ప్రజలకు రూ.పది ఇచ్చి రూ.వంద దోచుకున్నారని విమర్శించారు. తొమ్మిదిసార్లు కరెంటు ఛార్జీలు పెంచి రూ.64 వేల కోట్ల భారం మోపారని, రూ.60 మద్యం సీసాను రూ.200 చేశారని, ఆర్‌టిసి ఛార్జీలు, ఇంటి పన్నులు పెంచారని, చెత్త పన్ను విధించారని, ప్రజల బ్యాంకు ఖాతాను ఖాళీ చేశారని దుయ్యబట్టారు. ప్రతి ఇంటిపైనా గత ఐదేళ్లలో రూ.8 లక్షల వరకూ అదనపు భారం మోపారని విమర్శించారు. ముఖ్యమంత్రి వేసిన సొమ్ము ఐదేళ్లలో ఎంతుందో అందరికీ తెలిసిందేనన్నారు. జాబ్ కేలండర్, మద్య నిషేధం, సిపిఎస్ రద్దుకు, రైతుల ఆత్మహత్యల నివారణకు, గుంతలుపడిన రోడ్లను బాగు చేసేందుకు ఎందుకు బటన్ నొక్కలేదని ప్రశ్నించారు. నాసిరకం మద్యం వల్ల 30 వేల మంది చనిపోయినా సిఎంకు పట్టడం లేదని విమర్శించారు. రాష్ట్రంలో రోజుకు నలుగురు రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని తెలిపారు. రైతులను ఆదుకొనే చర్యలు ప్రభుత్వం తీసుకోకపోవడమే ఇందుకు కారణమని మిగతా 7లో

చింతలపూడి బహిరంగ సభలో విక్టరీ గుర్తు చూపిస్తున్న చంద్రబాబు

రోడ్డెక్కిన మిడ్డేమీల్స్ కార్మికులు

- సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు
- ఉద్యోగ భద్రత, బకాయి బిల్లులు చెల్లించాలని డిమాండ్

లోపలి పేజీలో..

తహశీల్దార్ హత్య కేసులో నిందితుడు అరెస్ట్

- కన్వీయన్స్ డీడ్ జాప్యమే ఘటనకు కారణం
- విశాఖ పోలీసు కమిషనర్ రవిశంకర్

పథకాల పారం / గవర్నర్ ప్రసంగంపై సిపిఎం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్ గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో చేయించిన ప్రసంగంలో ఐదేళ్ల కాలంలో అమలు అమలు చేసిన పథకాల పాఠాన్ని వల్లె వేయించిందని సిపిఎం రాష్ట్ర కమిటీ విమర్శించింది. ఈమేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. 'బటన్ నొక్కుడే ప్రభుత్వం సర్వస్వం మాదిరిగా ఏకరువు పెట్టించింది. మొత్తం ప్రసంగమంతా వివిధ పథకాల గురించి, ముఖ్యమంత్రి గొప్పతనం గురించి వివరించడమే తప్ప ప్రజల కష్టాలను పట్టించుకున్న పరిస్థితి లేదు. తమ భూములకు హక్కులు లేకుండా పోతున్నాయనే రైతుల ఆందోళనతో పాటు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ సహజ న్యాయసూత్రాలకు సైతం విరుద్ధంగా ఉందని రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులు ఆందోళన చేస్తున్న సమయంలో కూడా ఆ చట్టాన్ని గొప్పగాను, రీ సర్వేను చారిత్రాత్మకంగా గవర్నర్ ప్రసంగంలో పేర్కొనడం ప్రజల ఆందోళనలు పట్టించుకోని నిరంకుశ మహారాజులను తలపిస్తోంది. గవర్నర్ చేత కొన్ని అబద్దాలు చెప్పించడం మరీ దారుణం' అని పేర్కొంది.

అంకెలగారడీ

'గవర్నరు ప్రసంగం అంతా అంకెల గారడీ, అభూత కల్పనలు, అసత్యాలు, అర్ధసత్యాల మయం. ఎన్నికల ముందు ప్రజలను మోసగించడానికి గవర్నరు ద్వారా మరోసారి ప్రభుత్వం ప్రయత్నం చేసింది. పోలవరం, రాజధాని అంశాల్లో జరిగిన మోసం, రైతులు, నిరుద్యోగులు, యువతకు చేసిన దగా, దళితులు, బడుగు, బలహీనవర్గాలకు అందించే రాయితీల్లో దగా వంటి కీలకాంశాల ప్రస్తావన లేదు. విద్య, వైద్య రంగ ప్రమాణాలు దారుణంగా పడిపోయాయి. రాష్ట్రంలో దోపిడీ పెరిగి ధరలు పెరిగాయి. అమ్మఒడి పథకం అందుకునే తల్లులు 43.61 లక్షల మంది అయినప్పుడు విద్యార్థులు 83 లక్షలు ఎలా అయ్యారో జగన్ చెప్పాలి.ప్రాథమిక పాఠశాలలు మూతపడి లక్షలాది మంది విద్యార్థులు విద్యకు దూరమయ్యారు. కౌలు రైతుల ప్రసావ్తన గవర్నర్ ప్రసంగంలో లేదు.'

- టిడిపి ఎమ్మెల్సీలు బిటి నాయుడు, కంచర్ల శ్రీకాంత్, భూమిరెడ్డి రామ్‌గోపాల్ రెడ్డి, ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, నిమ్మల రామానాయుడు, బెందాళం అశోక్.

అంతా అసత్యాలే

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

'బడ్జెట్ సమావేశాలు సందర్భంగా శాసనసభలో ఉభయసభలనుద్దేశించి గవర్నరు జస్టిస్ అబ్దుల్ నజీర్ చేసిన ప్రసంగం ఒక అబద్దాల పుట్ట.. రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా విద్యారంగం ధ్వంసమైంది. 6 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుంచి బయటకు వెళ్లిపోయారు. అలాగే సాగునీటి రంగ పనులన్నీ స్తంభించి పోయాయి. అన్ని రంగాల్లో విఫలమైన జగన్ ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు గవర్నరుతో అబద్ధాలు మాట్లాడించింది. '

- కె.రామకృష్ణ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి.

వాస్తవాలు దాచారు

'గవర్నర్ ప్రసంగంలో రాష్ట్ర అభివృద్ధి అజెండాలేదు. సంక్షేమం గురించి మాత్రమే ప్రస్తావించారు. అప్పుల గురించి ప్రజలకు తెలియకుండా ప్రభుత్వం వాస్తవాలు దాచింది. బలహీన వర్గాలకు అందుతున్న సంక్షేమం గురించి చెబుతున్నారనే తప్ప బలహీన వర్గాల అభివృద్ధి గురించి ప్రస్తావించడం లేదు.'

- ఎపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్

మేడిపండు చందం

'గవర్నర్ ప్రసంగం మేడిపండు చందంగా ఉంది. నాడు నేడు పేరుతో పాఠశాలలను అభివృద్ధి చేశామని ప్రభుత్వం చెప్పుకుంటోంది. ఎంత మంది పిల్లలను విద్యకు దూరం చేశారో చెప్పాలి. గత ఐదేళ్లలో పెరిగిన డ్రాపవుట్స్ ఎందరో బహిర్గతం చేయాలి. పాఠశాలల విలీనం పేరుతో విద్యావ్యవస్థను అస్తవ్యస్తంగా మార్చారు.'

బొనబోయిన శ్రీనివాసయాదవ్, జనసేన ప్రధాన కార్యదర్శి

అసెంబ్లీ బహిష్కరణ చంద్రబాబు కుట్రే

చంద్రబాబు దుర్మార్గమైన కుట్రలో భాగంగానే గవర్నరు ప్రసంగా న్ని అడ్డుకుని, అసెంబ్లీని బహిష్కరించి టిడిపి సభ్యులు బయటకు వెళ్లారని వైసిపి ఎమ్మెల్సీ వి కళ్యాణి, ఎమ్మెల్యే సుధాకర బాబు విమర్శిం చారు. తన నియోజకవర్గం ఎమ్మెల్యే టికెట్‌ను వచ్చే ఎన్నికల్లో ఇతరు లకు కేటాయించినా వైసిపి ఆశయాలకు కట్టుబడి జగన్‌కు అండగా నిలుస్తామని సుధాకర్‌బాబు అన్నారు.

- కళ్యాణి, సుధాకర్ బాబు

అభివృద్ధిపై స్పష్టమైన వైఖరి లేదు

- ఖాళీ పోస్టులు భర్తీ చేయాలి
- పిడిఎఫ్ ఎమ్మెల్సీలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గవర్నరు ప్రసంగంలో రాష్ట్ర అభివృద్ధిపై స్పష్టమైన వైఖరి లోపించిందని పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్ కెఎస్ లక్ష్మణరావు అన్నారు. గవర్నరు ప్రసంగంపై పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఐ వెంకటేశ్వరరావుతో కలిసి ఆయన మీడియా పాయింట్లో మాట్లాడారు. డైరెక్టు బెనిఫిట్ స్కీం (డిబిటి)ల గురించి మాత్రమే గవర్నరు ప్రసంగంలో వివరించారన్నారు.

మొదటి పది పేజీల గవర్నరు ప్రసంగంలో విద్యారంగంలో మార్పులు తెచ్చామని చెప్పారని, విద్యారంగంలో ముఖ్యపాత్ర వహించే ఉపాధ్యాయ పోస్టుల భర్తీ గురించి ప్రస్తావించలేదన్నారు. వైసిపి

ఐ వెంకటేశ్వరరావు

కెఎస్ లక్ష్మణరావు

అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక డిఎస్‌సి నిర్వహించలేదని అన్నారు. ఇప్పుడు ఇస్తామన్న డిఎస్‌సిలోనూ 6,100 పోస్టులు భర్తీ చేస్తామని చెబుతున్నారన్నారు. 9 జిల్లాల్లో ఎస్‌జిటి పోస్టులు జీరోగా చూపించారన్నారు. 20 వేలకు పైగా ఉన్న ఉపాధ్యాయ ఖాళీలను డిఎస్‌సి ద్వారా భర్తీ చేయాలని, ఇతర శాఖల్లోని గ్రూప్-1, 2 పోస్టులను పెద్ద సంఖ్యలో భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇరిగేషన్ ప్రాజెక్టులకు కేటాయింపులను పెంచి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులకు న్యాయం చేయాలన్నారు.

మాట నిలబెట్టుకున్నాం.. మళ్లీ గెలుస్తాం

ప్రజాశక్తి-అమరావతిబ్యూరో

వైసిపి మేనిఫెస్టోను తూచా తప్పకుండా పాటించి ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని జలవనరులశాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. ప్రజల విశ్వాసం పొందిన వైసిపి మరోసారి విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడారు. వైసిపి ఇచ్చిన హామీలు గురించి చంద్రబాబు అసత్య ప్రచారం చేస్తున్నారన్నారు. చంద్రబాబు, పవన్‌కల్యాణ్, కాంగ్రెస్ పార్టీ దుష్టచతుష్టయం ఎన్నికుట్రలు పన్నినా జగన్ తిరిగి ముఖ్యమంత్రి అవుతారన్నారు. పవన్‌కల్యాణ్‌ను నమ్ముకుంటే కుక్కతోకను పట్టుకుని గోదావరి ఈదినట్టేనన్నారు. ఎన్నికల పొత్తులో జనసేనకు టిడిపి 25 అసెంబ్లీ స్థానాలు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. బాలశౌరి అన్యాయాలు, అక్రమాలు చేసిన బఫూన్ అని, ఎవరికైనా నమ్మకద్రోహం చేసే వ్యక్తి అని ఆరోపించారు.

- మంత్రి అంబటి రాంబాబు

ప్రగతి వినలేక ప్రతిపక్షం పలాయనం

గవర్నరు ప్రసంగంలో రాష్ట్రంలో జరిగిన ప్రగతి, సంక్షేమం గురించి వివరిస్తుంటే టిడిపి తట్టుకోలేకపోయిందని, టిడిపి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అసెంబ్లీ నుంచి పలాయనం చిత్తగించారని సమాచార పౌరసంబంధాలశాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ ఆరోపించారు. వైసిపి పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాల వల్ల టిడిపి హయాంలో రాష్ట్రంలో 11 శాతంగా ఉన్న పేదరికం 4 శాతానికి తగ్గిందని తెలిపారు. విద్య, వైద్యం, గ్రామీణ ప్రాంతాల్లో సచివాలయాలు, ఆర్‌బికెలు, పోర్టులు, మెడికల్ కాలేజీలు నిర్మాణాలతోపాటు రాష్ట్రంలో అమలైన సంక్షేమ పథకాలను ఆయన వివరించారు.

- మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ

రూ.3.55 లక్షలతో నాబార్డు రుణ ప్రణాళిక

రుణ ప్రణాళికను విడుదల చేస్తున్న మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి

వ్యవసాయశాఖ మంత్రి కాకాని

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వ్యవసాయంతో పాటు పలు ప్రాధాన్యత రంగాలకు 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.3.55 లక్షల కోట్ల అంచనాలతో నాబార్డు రూపొందించిన రుణ ప్రణాళికను రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాని గోవర్ధన రెడ్డి సోమవారం వెలగపూడి సచివాలయంలో విడుదల చేశారు. నాబార్డు ఆధ్వర్యాన రాష్ట్ర పరపతి సెమినార్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్టేట్ ఫోకస్ పేపర్ 2024-25ను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి కాకాని మాట్లాడుతూ.. ఈ ఫోకస్ పేపర్ 2024-25 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్రంలో బ్యాంకర్లు రూపొందించనున్న వార్షిక రుణ ప్రణాళిక (ఎసిపి)కు దిక్సూచిగా ఉండనుందని పేర్కొన్నారు. వ్యవసాయం, నీటిపారుదల, సామాజిక, గ్రామీణ కనెక్టివిటీ రంగాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు నాబార్డు కృషిని అభినందించారు. నాబార్డుతో పాటు బ్యాంకర్లు కూడా మౌలిక సదుపాయాల కల్పనకు రుణాలివ్వాలని కోరారు. కౌలు రైతులకు, సిఆర్‌సి కార్డుదారులకు విరివిగా రుణ సదుపాయం కల్పించాలని బ్యాంకర్లను మంత్రి కోరారు. కార్యక్రమంలో నాబార్డు చీఫ్ జనరల్ మేనేజర్ ఎంఆర్ గోపాల్, రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ ఆర్‌కె మహానా, ఎస్‌ఎల్‌బిసి కన్వీనరు ఎం రవీంద్రబాబు, వ్యవసాయశాఖ ముఖ్య కార్యదర్శి చిరంజీవ్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

గవర్నర్ ఎదుటే అభ్యంతర పదజాలం

నోటిదురుసు ప్రదర్శించిన అధికారపక్షం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అసెంబ్లీ సమావేశాల్లో గవర్నర్ సాక్షిగా అధికారపక్ష సభ్యులు ప్రతిపక్ష సభ్యులపై దూషణలకు దిగారు. ఒకవైపు గవర్నర్ ప్రసంగిస్తుండగానే అధికారపక్ష సభ్యులు 'అరేయ్..ఒరేయ్..పోరా' అంటూ ప్రతిపక్షసభ్యులను ద్దేశించి అభ్యంతర పదజాలాన్ని వాడటం వినిపించింది. ప్రసంగపాఠం లోని 41వ అంశాన్ని గవర్నర్ చదువుతున్న సమయంలో టిడిపి సభ్యులు గోరంట్ల బుచ్చయ్యచౌదరి, నిమ్మల రామానాయుడు తదితరులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈసమయంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బి.మధుసూదనరెడ్డి పెద్దగా అరుస్తూ అభ్యంతర పదాలు వాడటం వినిపించింది. అంగన్‌వాడీలకు న్యాయం చేయాలని బుచ్చియ్యచౌదరి నినాదాలు చేస్తున్న సమయంలోనూ ఆయన ఇదే విధంగా స్పందించారు. గవర్నర్ 70 అంశం చదువుతున్న సమయంలో టిడిపి సభ్యులు లేచి నిరసన వ్యక్తం చేశారు. జాబ్ క్యాలెండర్ లేదని, ప్రత్యేక హోదా తేలేకపోయారని, పోలవరం పూర్తి చేయలేదని, అంగన్‌వాడీలను మోసం చేశారని నినాదాలు చేశారు. జగన్‌కు ఇవే చివరి సమావేశాలు అంటూ బైబై అని ప్రచురించిన ప్లకార్డులను ప్రదర్శించారు. ప్రతిగా అధికారపక్ష సభ్యులు జై జగన్ అంటూ నినాదాలు చేశారు ఈ సమయంలో కూడా అధికారపక్షం నుండి ఒకరిద్దరు సభ్యులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం వినిపించింది. ఈ గందరగోళం అరుపులు కేకల మధ్య గవర్నర్ ఒక నిముషం తన ప్రసంగాన్ని ఆపారు. అనంతరం కొనసాగించారు.

ప్రదర్శనగా అసెంబ్లీకి వెళ్తున్న టిడిపి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

ఎమ్మెల్యే బాలకృష్ణ ఆగ్రహం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

శాసనసభ సమావేశాల సందర్భంగా టిడిపి ఎమ్మెల్యేలు వెంకటపాలెంలోని ఎన్‌టిఆర్ విగ్రహానికి సోమవారం పూలమాల వేసి నివాళులర్పించారు. అక్కడ నుండి జగన్ ప్రభుత్వ వైఫల్యాలకు సంబంధించిన అంశాలతోపాటు బైబై జగన్ అనే ప్లకార్డులను పట్టుకుని ప్రదర్శనగా శాసనసభవైపు వస్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. వారికి అడ్డంగా బారికేడ్లను పెట్టడంతో హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం పని అయిపోయిందని అన్నారు. ఇక ఈ ప్రభుత్వం ఇంటికి పోయే రోజులు దగ్గరపడ్డాయని హెచ్చరించారు. ఈ సందర్భంగా డిఎస్‌సి నోటిఫికేషన్‌తో తమను మోసం చేసిందని కొంత మంది నిరుద్యోగులు.. బాలకృష్ణ, అచ్చెన్నాయుడుకు వినతిపత్రం అందజేశారు. తమ పార్టీ అధికారంలోకి రాగానే డిఎస్‌సిలను పకడ్బందీగా వేస్తామని హామీ ఇచ్చారు.

కుమారుడిని జిల్లా పరిషత్ ఛైర్మన్ చేస్తామన్నారు

- పి గన్నవరం ఎమ్మెల్యే చిట్టిబాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అసెంబ్లీ టికెట్ కేటాయించలేకపోయినా తన కుటుంబాన్ని గుండెల్లో పెట్టుకుని చూసుకుంటామని సిఎం జగన్ హామీ ఇచ్చారని ఎమ్మెల్యే చిట్టిబాబు తెలిపారు. తన పెద్ద కుమారుడిని జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ముఖ్యమంత్రి తనకు రెండు సార్లు పోటీ చేసే అవకాశం ఇచ్చారని, తాజా సర్వేలు అనుకూలంగా లేకపోవడంతో టికెట్ ఇవ్వలేకపోతున్నామని సిఎం చెప్పారన్నారు.

విషపు టీ తాగిన ఘటనలో మరొకరు మృతి

ప్రజాశక్తి - మాచర్ల (పల్నాడు జిల్లా)

మృతుడు భానుప్రకాష్ (ఫైల్)

కుటుంబ కలహాల నేపథ్యంలో భర్త, పిల్లలకు ఎలుకల మందు కలిపి టీ ఇచ్చిన ఘటనలో ఓ కుమారుడు మృతి చెందగా, సోమవారం మరో కుమారుడు మరణించారు. దీంతో మృతుల సంఖ్య రెండుకు పెరిగింది. పల్నాడు జిల్లా మాచర్ల మండలం నారాయణరెడ్డిపురంలో ఆదివారం జరిగిన ఈ ఘటనపై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నారాయణరెడ్డిపురానికి చెందిన రవినాయక్‌కు తన అక్క కుమార్తె అయిన వసంతతో 15 ఏళ్ల క్రితం వివాహమైంది. వీరికి నలుగురు కుమారులు ఉన్నారు. వీరిలో ఒకరు తెలంగాణలోని వసంత తల్లి వద్ద ఉంటున్నారు. వసంత తరుచుగా పుట్టింటికి వెళ్తుండడంతో భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో ఆదివారం వసంత తల్లి నారాణరెడ్డిపురానికి వచ్చి కుమార్తెను తనతోపాటు తీసుకెళ్తానని చెప్పింది. అందుకు రవినాయక్ అభ్యంతరం చెప్పడంతో వివాదం చోటుచేసుకుంది. దీంతో ఆమె వెళ్లిపోగా.. తన తల్లితో గొడవ ఎందుకు పెట్టుకున్నావని భర్తపై వసంత ఆగ్రహం వ్యక్తం చేశారు.క్షణికావేశంలో భర్తతోపాటు తన ముగ్గురు పిల్లలకు ఎలుకల మందు కలిపిన టీ ఇచ్చి తానూ తాగింది. టీ రుచిగా లేదని రవినాయక్ కొద్దిగా తాగి వదిలేయగా.. పిల్లలు ముగ్గురు తాగారు. ఆదివారం సాయంత్రానికి అందరి ఆరోగ్యం విషమించడంతో వారిని మాచర్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం నర్సరావుపేటకు తరలిస్తుండగా ఈశ్వర్ (3) చనిపోయారు. రవినాయక్, ఉమేశ్వర్, భానుప్రకాష్ (12) నర్సరావుపేటలో చికిత్స పొందుతున్నారు. వసంతను గుంటూరు జిజిహెచ్‌కు తరలించారు. భానుప్రకాష్ పరిస్థితి విషమించడంతో సోమవారం సాయంత్రం హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందారు. ఎస్ఐ కొండారెడ్డి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

'చలో విజయవాడ'ను అడ్డుకోవడానికి పోలీసుల యత్నం

- పలువురు సర్పంచులకు, నాయకులకు 149 సిఆర్‌పి నోటీసులు
- గృహనిర్బంధాలు, అరెస్టులు

ప్రజాశక్తి- యంత్రాంగం

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల ఆరో తేదీన తలపెట్టిన 'చలో విజయవాడ' కార్యక్రమాన్ని అడ్డుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధానికి దిగింది. పలువురు సర్పంచులకు, సర్పంచ్ సంఘం నాయకులకు పోలీసులు 149 సిఆర్‌పి నోటీసులు ఇచ్చారు. పలువురిని గృహనిర్బంధం చేశారు. సర్పంచుల ఇంటి వద్దకు మకాం వేశారు. చలో విజయవాడకు వెళ్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గత నాలుగున్నర ఏళ్లుగా సర్పంచుల హక్కులను రాష్ట్ర ప్రభుత్వం కాలరాస్తోందని, పంచాయతీలకు 14 ఫైనాన్స్ నిధులను విడుదల చేయకుండా కక్షపూరితంగా వ్యవహరిస్తోందని, గ్రామాభివృద్ధికి నిధులు విడుదల చేయాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 'చలో విజయవాడ'కు పంచాయతీరాజ్ ఛాంబర్, సర్పంచుల సంఘం పిలుపు ఇచ్చాయి. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి నాయకులు, సర్పంచులు ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో వారిని అడ్డుకోవడానికి పోలీసులు రంగంలోకి దిగారు. టిడిపి నాయకులు, పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర కార్యదర్శి గేదెల రాజారావును విజయనగరం జిల్లా నెల్లిమర్ల మండలం దన్నానపేటలో సోమవారం రాత్రి హౌస్ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'చలో విజయవాడ'కు వెళ్లనీయకుండా ప్రభుత్వం కక్ష పూరితంగా గృహ నిర్బంధం చేయడం దారుణమన్నారు. రానున్న రోజుల్లో అధికార పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస మండలంలో పలువురు సర్పంచులకు పోలీసులు 149 సిఆర్‌పి నోటీసులు ఇచ్చారు. పలువురిని గృహ నిర్బంధం చేశారు. తూర్పుగోదావరి జిల్లా ఉండ్రాజవరం మండలం తాడిపర్రు సర్పంచ్ కరుటూరి నరేంద్రబాబును ఆదివారం రాత్రి నుంచే పోలీసులు గృహనిర్బంధంలో ఉంచారు. కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గ సర్పంచుల సంఘం అధ్యక్షులు ఆకెపోగు జయన్నను హౌస్ అరెస్టు చేశారు. తుగ్గలి సర్పంచ్ రాముల విజయ్‌ను స్థానిక పోలీసు స్టేషన్‌లో నిర్బంధించారు. కడప ఉమ్మడి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు కోనంపేట సర్పంచ్ లక్ష్మీనారాయణను, దపేపల్లి సర్పంచ్ దాసరి కేశవయ్యను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. తన కోడలి సీమంతం కార్యక్రమం పనుల్లో ఉన్నానని చెప్పిన పోలీసులు పట్టించుకోలేదని లక్ష్మీనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు.

హౌస్ అరెస్టులో ఉన్న తూర్పుగోదావరి జిల్లా ఉండ్రాజవరం మండలంలోని తాడిపర్రు సర్పంచ్ కరుటూరి నరేంద్రబాబు

ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎపి మెప్మా ఆర్‌పి ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి కె. ధనలక్ష్మి

ఆర్‌పిలకు కాలపరిమితి జిఓను రద్దు చేయాలి

- ఎపి మెప్మా ఆర్‌పి ఉద్యోగుల సంఘం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా)లో పనిచేసే రిసోర్స్ పర్సన్ (ఆర్‌పి)లకు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన మూడేళ్ల కాలపరిమితి జిఓను రద్దు చేయాలని ఎపి మెప్మా ఆర్‌పి (పట్టణ రిసోర్స్ పర్సన్) ఉద్యోగుల సంఘం (సిఐటియు) ప్రధాన కార్యదర్శి కె ధనలక్ష్మి డిమాండ్ చేశారు. ఆర్‌పిలకు కాలపరిమితి జిఓను రద్దు చేయాలని, హెచ్‌ఆర్ పాలసీని, గ్రూప్ ఇన్సూరెన్స్ అమలు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పట్టణ ప్రాంతాల నుండి ఆర్‌పిలు విజయవాడలోని ధర్నా చౌక్‌లో జరిగిన ధర్నాకు సోమవారం పెద్దయెత్తున హాజరయ్యారు. ఈ ధర్నానుద్దేశించి ధనలక్ష్మి మాట్లాడుతూ.. మెప్మాలో 16 ఏళ్లుగా పనిచేస్తున్న 8,500 మంది ఆర్‌పిలను తొలగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కాలపరిమితి జిఓను కుట్రపూరితంగా విడుదల చేసిందని విమర్శించారు. 8,500 ఆర్‌పిలను అకారణంగా తొలగిస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. తక్షణం కాలపరిమితి జిఓను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. చిరుద్యోగులైన ఆర్‌పిలను అధికార పార్టీ నాయకులు వేధింపులకు గురిచేస్తున్నారని, ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని ఆర్‌పిలకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. గుంటూరులో ఓ కార్పొరేటర్ ఏకంగా ఆర్‌పిల నుంచి రూ.లక్షలు వసూలు చేస్తున్నారని విమర్శించారు. ఆర్‌పిలకు ఇచ్చేది తక్కువ వేతనమైనా ప్రభుత్వం నిబంధనలు పెట్టడంతో చాలా మందికి రూ.ఐదు వేలకు మించి వేతనం రావడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే సభలకు, కార్యక్రమాలకు మహిళలను తరలించేందుకు కూడా ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. అలాగే ఆర్‌పిలకు లాగిన్ ఇవ్వకుండా వేధిస్తున్నారని అన్నారు. ధర్నా అనంతరం తాడేపల్లిలోని మెప్మా కార్యాలయంలో మెప్మా ఎమ్‌డి నాగలక్ష్మి, డైరెక్టరు ఆదినారాయణను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు జ్యోతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ధనలక్ష్మి ఆర్‌పిల సమస్యలను వివరించారు. ఆర్‌పిలందరికీ రూ.8 వేల వేతనం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే ఎస్‌ఎల్‌ఎఫ్ నుంచి రూ.2 వేలు ఇచ్చేలా ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇచ్చారు. గ్రూప్ ఇన్సూరెన్స్‌పై కూడా త్వరలో నిర్ణయం తీసుకుంటామని అన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు వెంకటేశ్వర్లు, నాయకులు శాంతి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ మినిట్స్ విడుదల

- సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టియు హర్షం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గత నెల 22న గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్‌తో అంగన్‌వాడీ డిమాండ్స్‌పై యూనియన్లతో కుదిరిన ఒప్పందానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం సోమవారం మినిట్స్ విడుదల చేయడం పట్ల ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు), ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (ఎఐటియుసి), ఎపి ప్రగతిశీల అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (ఐఎఫ్‌టియు) రాష్ట్ర కమిటీలు హర్షం వ్యక్తం చేశాయి. ఈ మేరకు సోమవారం ఆయా యూనియన్ల రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు కె సుబ్బరావమ్మ, జె లలితమ్మ, విఆర్ జ్యోతి ఒక ప్రకటన విడుదల చేశారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ వర్కర్స్, ఆయా, మినీ వర్కర్స్ వయసు పరిమితిని 60 నుంచి 62 ఏళ్లకు పెంచుతూ జిఓ జారీ చేసిందని తెలిపారు. మినీ వర్కర్ల ప్రమోషన్లకు 40 నుంచి 45 ఏళ్లకు పెంచుతూ మరో జిఓను, మినీ వర్కర్ల టిఎ బిల్లులకు సంబంధించిన జిఓలు గతంలో జారీ అయ్యాయని పేర్కొన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన మినిట్స్ ప్రకారం జులై 2024లో యూనియన్లతో చర్చించి అంగీకరించిన వేతనాలు అమలు చేస్తామని పేర్కొన్నారని, మినిట్స్‌లో రిటైర్‌మెంట్ బెనిఫిట్ వర్కర్‌కు రూ.50 వేల నుంచి రూ.1.20 లక్షలు, హెల్పరు, మినీ వర్కర్‌కు రూ.20 వేల నుంచి రూ.60 వేలకు పెరిగిందని తెలిపారు. రాష్ట్రంలోని 6,837 మినీ సెంటర్లను గైడ్‌లైన్స్ ప్రకారం మెయిన్ సెంటర్లుగా మార్చడానికి చర్యలు తీసుకుంటారన్నారు. చనిపోయిన కార్మికుల కుటుంబాలకు దహన ఖర్చులు రూ.20 వేలు చొప్పున చెల్లించడానికి అంగీకరించినట్లుగా మినిట్స్‌లో రాశారని, సమ్మె వేతనాలు చెల్లించడానికి, సమ్మె సందర్భంగా పెట్టిన కేసులు ఎత్తివేయడానికి, మిగిలిన అంశాలన్నింటిపైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జిఓలు విడుదల చేయనున్నట్లు తెలిపినట్లు యూనియన్ నేతలు పేర్కొన్నారు.

ఓటరు జాబితాలో లోపాలు

- సిఇఒకు ఎంఎ షరీఫ్ లేఖ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఓటరు జాబితాలో ఇంకా లోపాలు ఉన్నాయని, వాటిని సరిదిద్దాలని శాసనమండలి మాజీ ఛైర్మన్, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు ఎంఎ షరీఫ్ కోరారు. ఈ మేరకు ఎన్నికల ప్రధాన అధికారికి సోమవారం లేఖ రాశారు. జాబితాలో ఉన్న తప్పుల్ని సరిదిద్దాలని కోరారు. ఓటరు కార్డులో పేర్లు, ఇంటి నెంబర్లు తప్పులు ఉన్నాయని, మరణించిన వారి పేర్లను జాబితా నుంచి తొలగించలేదని పేర్కొన్నారు. ఒకే డోర్ నెంబర్లతో వందలాది ఓట్లు ఇంకా కొనసాగుతున్నాయని తెలిపారు. క్షేత్రస్థాయి పరిశీలన లేకుండా స్థానికంగా లేరంటూ వేలాది ఓట్లు తొలగించారని పేర్కొన్నారు. జిల్లాల వారీ ఓట్ల అవకతవకలపై తాము ఆధారాలు సమర్పించామని వివరించారు. తక్షణమే జాబితాలను ప్రక్షాళన చేయాలని కోరారు.

ఢిల్లీలో ధర్నాకు విశాఖ నుంచి బయలుదేరిన ఉక్కు కార్మికులు

'ఉక్కు'పై రాజకీయ పోరాటానికి సిద్ధం కావాలి

- స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయిస్ యూనియన్

ప్రజాశక్తి-ఉక్కునగరం (విశాఖపట్నం)

వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలూ కేంద్రంలోని మోడీ సర్కారుపై రాజకీయ పోరాటానికి సిద్ధం కావాలని స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) గౌరవాధ్యక్షులు జె.అయోధ్యరామ్ కోరారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా ఈ నెల 7, 8 తేదీల్లో దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగే ధర్నాలో పాల్గొనేందుకు సంఘం నాయకులు సోమవారం ఢిల్లీ పయనమయ్యారు. వారినుద్దేశించి ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ప్రభుత్వరంగ పరిశ్రమలను కార్పొరేట్ శక్తులకు కారుచౌకగా కట్టబెట్టేందుకు కుట్రలు చేస్తోందని విమర్శించారు. అందులో భాగంగానే విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను నూరు శాతం వ్యూహాత్మక అమ్మకానికి పెట్టిందని, దానికి వ్యతిరేకంగా మూడేళ్లుగా ఉద్యమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ క్రమంలో రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు మన రాష్ట్ర సంపదను కాపాడుకోవాలనే ప్రధాన లక్ష్యంగా ఈ అంశంపై కేంద్రంతో రాజకీయ పోరాటానికి సిద్ధం కావాలని కోరారు. తద్వారా స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకోగలమని తెలిపారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి యు.రామస్వామి, అధ్యక్షులు వైటి.దాస్, నాయకులు పి.శ్రీనివాసరాజు, టివికె.రాజు, శ్రీనివాస్, సతీష్, అప్పలరాజు, దాసరి శివ, నర్సింగరావు పాల్గొన్నారు.

ఎండిఎం కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

కమిషనర్‌కు ఎండిఎం పథకం కార్మికుల యూనియన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మధ్యాహ్న భోజనం(ఎండిఎం) పథకంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఎపి మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ రాష్ట్రప్రభుత్వాన్ని కోరింది. మధ్యాహ్న భోజనం పథకం డైరెక్టర్ ఎస్ఎస్ శోభికను యూనియన్ ప్రధాన కార్యదర్శి దయారమాదేవి సోమవారం కలిసి వినతిపత్రం అందించారు. అధికారంలోకి వస్తే రూ.10వేల వేతనం ఇస్తానని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రతిపక్షనేతగా హామీ ఇచ్చారని, దీనిని ఇప్పటి వరకు అమలు చేయలేదని తెలిపారు. ప్రతి నెల 5వ తేదీలోపు వేతనాలు, బిల్లులు ఇవ్వాలని కోరారు. మెనూ చార్జీలు రూ.20లు ఇవ్వాలని, గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని, పథకం అమలుకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని, కార్మికులకు గుర్తింపు కార్డులు ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. పథకాన్ని ప్రైవేట్ సంస్థలకు అప్పగించొద్దని విజ్ఞప్తి చేశారు. ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, వంట సమయంలో ప్రమాదానికి గురైన వారికి నష్ట పరిహారం చెల్లించాలని కోరారు. దహన సంస్కారాల ఖర్చులు ఇవ్వాలని తెలిపారు. హైస్కూల్‌లో పనిచేస్తున్న వారికి వేతనం ఇవ్వాలని, సెలవులు మంజూరు చేయాలని కోరారు. మెటర్నిటీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని తెలిపారు. ఏడాదికి రెండు జతల యూనిఫాం అందించాలని కోరారు. రెండు నెలలకొక్కసారి వర్కర్లతో ఎంఇవోలు సమావేశాలు నిర్వహించి టిఎ, డిఎలు ఇవ్వాలని తెలిపారు. శ్రీకాకుళం జిల్లా మెలియాపుట్టిలో వంట సమయంలో అగ్నిప్రమాదానికి గురై మృతిచెందిన మలిపెద్ది రమాదేవి కుటుంబానికి రూ.20లక్షల నష్టపరిహారం చెల్లించి ఇల్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. విద్యాశాఖ ముఖ్యకార్యదర్శితో చర్చించి సమస్యలను పరిష్కరిస్తామని డైరెక్టర్ హామీ ఇచ్చారు. డైరెక్టర్‌ను కలిసిన వారిలో ఎండిఎం కార్మికులు కె రాజేశ్వరి, బి మంగమ్మ, పి రాజేశ్వరి ఉన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

'కెఆర్ఎంబి కార్యాలయాన్ని విజయవాడలో ఏర్పాటు చేయాలి'

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కృష్ణానదీ యజమాన్య బోర్డు కార్యాలయాన్ని విజయవాడలోనే ఏర్పాటు చేయాలని ఎపి సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షులు ఆళ్ల వెంకటగోపాల కృష్ణారావు కోరారు. ఈ మేరకు సోమవారం హైదరాబాద్‌లోని కెఆర్ఎంబి కార్యాలయానికి వెళ్లి కృష్ణాబోర్డు ఛైర్మన్ శివనందన్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం కృష్ణానదీ పరివాహక ప్రాంతంతో ఎలాంటి సంబంధం లేని విశాఖపట్నంలో కెఆర్ఎంబి కార్యాలయం పెట్టడం సరైందికాదని తెలిపారు. కెఆర్ఎంబి కార్యాలయం విజయవాడలో వుంటే రైతులకు, అధికారులకు సౌలభ్యంగా వుంటుందని తెలిపారు. తక్షణం విజయవాడలో కృష్ణాబోర్డు కార్యాలయాన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

42 కేజీల గంజాయి స్వాధీనం

- ఇద్దరు అరెస్టు

ప్రజాశక్తి - పలాస (శ్రీకాకుళం)

విశాఖపట్నం నుంచి ఒడిశాకు తరలిస్తున్న 42 కేజీల గంజాయిని శ్రీకాకుళం జిల్లా పలాస రైల్వేస్టేషన్‌లో రైల్వే పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఒడిశాకు చెందిన ఇద్దరిని అరెస్టు చేశారు. విశాఖపట్నం లైన్స్ రైల్వే సిఐ కె.వెంకటరావు తెలిపిన వివరాల మేరకు.. పలాస రైల్వేస్టేషన్ రెండో ప్లాట్‌ఫారంపై అనుమానాస్పదంగా వ్యవహరిస్తున్న ఒడిశా రాష్ట్రం గంజాం జిల్లా బ్రహ్మాపూర్‌కు చెందిన శంకర్ మిశ్రా, సరోజ్ కుమార్ సాహుల వద్ద ఉన్న నాలుగు లగేజ్ బ్యాగులను తనిఖీ చేశారు. అందులో 42 కిలోల గంజాయి బయటపడింది. గంజాయి స్వాధీనం చేసుకుని, నిందితులను అరెస్టు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని సిఐ తెలిపారు.

మెగా డిఎస్‌సి పేరిట దగా

- అభ్యర్థులకు అండగా జనసేన : నాగబాబు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మెగా డిఎస్‌సి పేరుతో వైసిపి ప్రభుత్వం యువతను నిలువునా మోసం చేసిందని, రాష్ట్రంలో 25 వేల నుంచి 30 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉంటే కేవలం 6,100 పోస్టులు భర్తీ చేస్తామని చెప్పడం దారుణమని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె నాగబాబు పేర్కొన్నారు. ఎన్నికల సమయం దగ్గర పడుతున్న సమయంలో నిరుద్యోగులను మరోసారి మోసం చేసేందుకు నోటిఫికేషన్ డ్రామా ఆడుతున్నారని ఆయన ఆరోపించారు. మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో ఆయనను కలిసిన డిఎస్‌సి అభ్యర్థుల సమస్యలను నాగబాబు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డిఎస్‌సి అభ్యర్థులకు టిడిపి, జనసేన ప్రభుత్వంలో తప్పక న్యాయం చేస్తామన్నారు. రాష్ట్రంలో టెట్ క్వాలిఫై అయినవారు సుమారు 10 లక్షల మంది వరకు ఉన్నారని, వీరందరూ డిఎస్‌సి రాయడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు.

3న పెనుకొండలో 'జలకవనం'

- 25 వరకు నమోదుకు అవకాశం

ప్రజాశక్తి -పెనుకొండ

కవికాకి కోగిర జైసీతారామ్ శతజయంతిని పురస్కరించుకుని సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో రాయలసీమ జిల్లాల 'జలకవనం' కార్యక్రమాన్ని మార్చి మూడున శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ పట్టణంలో నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన బ్రోచర్లను సాహితీ స్రవంతి జిల్లా కన్వీనర్ హరి ఆధ్వర్యంలో సోమవారం పెనుకొండ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, సాహితీ స్రవంతి రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ ఎం.ప్రగతి ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సాగు, తాగునీటి కష్టాలను తెలియజేసేలా రాయలసీమ స్థాయి 'జలకవనం' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండలో గగన్‌మహల్ కేంద్రంగా మార్చి 3న ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఏ రాష్ట్రం వారైన జలకవనంలో పాల్గొని కవితలు, పాటలు, పద్యాలు వినిపించవచ్చునని, వాటితో సంకలనం తెస్తామన్నారు. పాల్గొనాలనుకునే కవులు ఈ నెల 25వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు వారి పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. రిజిస్ట్రేషన్ కోసం ఎ.హరి 9491355000, రాజశేఖర్ రెడ్డి 944508510 ఫోన్ నంబర్లను సంప్రదించాలని కోరారు.

ఉద్యోగులకు జీతాలు చెల్లించిన బైజూస్

న్యూఢిల్లీ : తీవ్ర ఆర్థిక కష్టాల్లో కొట్టుమిట్టాడుతున్న బైజూస్ ఎట్టకేలకు తన కంపెనీ ఉద్యోగులకు జీతాలు చెల్లించింది. జనవరి నెల జీతాలను చెల్లించినట్లు ఈ సంస్థ వ్యవస్థాపకులు బైజు రవీంద్రన్ ఉద్యోగులకు పంపిన లేఖలో పేర్కొన్నారు. తాను ఉద్యోగులకు ఈమెయిల్ ద్వారా పంపిన లెటర్‌లో 'సోమవారానికి మీకు జీతాలు అందుతాయని సమాచారం ఉంది. కానీ సోమవారం వరకూ ఎదురుచూడాల్సిన పనిలేదు. ముందే జీతాలను చెల్లించాను. నేను జీతాలు చెల్లించేందుకు గత కొన్ని నెలలుగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాను. మీరు న్యాయంగా చట్టబద్ధమైన వేతనాన్ని పొందేందుకు ఈసారి నేను మరింత ఎక్కువగా పోరాడాల్సి వచ్చింది. ప్రతి ఒక్కరూ త్యాగాలు చేశారు. ఎన్నడూ తీసుకోని నిర్ణయాలు తీసుకున్నారు. ఈ యుద్ధంలో ప్రతి ఒక్కరూ అలసిపోయారు. కానీ ఎవరూ వదులుకోవడానికి సిద్ధపడలేదు. దీనికి కారణం మనం నిర్మించుకున్న దానిపై మనకున్న నమ్మకమే. ' అని రవీంద్రన్ లేఖలో పేర్కొన్నారు. కాగా, బైజూస్ తీవ్ర ఆర్థిక కష్టాల వల్ల రుణ దాతలకు చెల్లించాల్సిన చెల్లింపుల్ని కూడా సరిగ్గా చెల్లించలేకపోయింది. గడువులోపు చెల్లించలేదని విదేశీ రుణదాతలు అమెరికా కోర్టులో ఆ కంపెనీపై వ్యాజ్యాలు వేశాయి.

తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో డిఇఒ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్న మిడ్డేమీల్స్ కార్మికులు

నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెంలో ఎంఇఒకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

రోడ్డెక్కిన మిడ్డేమీల్స్ కార్మికులు

- సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు
- ఉద్యోగ భద్రత, బకాయి బిల్లులు చెల్లించాలని డిమాండ్

ప్రజాశక్తి-యంత్రాంగం

సమస్యల పరిష్కారం కోసం మధ్యాహ్న భోజన పథకం కార్మికులు రోడ్డెక్కారు. బకాయి బిల్లులు చెల్లించాలని, మెనూ ఛార్జీలతోపాటు గౌరవ వేతనం రూ.పది వేలకు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం ధర్నాలు చేశారు. ఎపి మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళనల్లో కార్మికులు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. గత ఎన్నికలకు ముందు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు కార్మికులకు రూ.10 వేలు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనకాపల్లి నెహ్రూ చౌక్ జంక్షన్‌లో చేపట్టిన ధర్నాలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గూనూరు వరలక్ష్మి మాట్లాడుతూ మిడ్డే మీల్స్ పథకాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నీరుగార్చుతున్నాయని విమర్శించారు.

ప్రభుత్వాలు కార్మికులతో వెట్టిచాకిరీ చేయించుకుంటున్నాయే తప్ప కనీస వేతనాలు ఇవ్వడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కర్నూలు కలెక్టరేట్ ఎదుట ధర్నాలో యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీవాణి మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అల్లూరి జిల్లా చింతూరు ఐటిడిఎ ఎపిఒకు కార్మికులు వినతి పత్రం అందజేశారు. విశాఖలోని జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ధర్నా చేశారు. ఏలూరు, పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి, కాకినాడ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ, శ్రీకాకుళం, విజయనగరం, నెల్లూరు, కృష్ణా, ఎన్‌టిఆర్, అన్నమయ్య, అనంతపురం జిల్లాల్లో డిఇఒ కార్యాలయం వద్ద, తిరుపతి, ప్రకాశం, బాపట్ల, పార్వతీపురం మన్యం జిల్లాల్లో కలెక్టరేట్ల వద్ద ఆందోళనలు చేశారు. అనంతరం అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. నంద్యాలలో నిరసన తెలిపారు. గుంటూరు కలెక్టర్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్‌లో వినతిపత్రం ఇచ్చారు. పెండింగ్ బకాయిలు చెల్లించి తమను ఆదుకోవాలని కోరారు.

కష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు

ఎమ్మెల్సీలు కెఎస్.లక్ష్మణరావు, ఐ.వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి



సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు

కష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు సాధించొచ్చని ఎమ్మెల్సీలు కెఎస్.లక్ష్మణరావు, ఇళ్ల వెంకటేశ్వరరావు అన్నారు. కాకినాడలోని అంబేద్కర్ భవన్‌లో గ్రూప్స్, డివైఇఒ పోటీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు యుటిఎఫ్, జెవివి, ఎస్‌ఎఫ్‌ఐ, డివైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా 'భారత సమాజం-ఆంధ్రుల చరిత్ర-ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ' అనే అంశంపై కెఎస్.లక్ష్మణరావు మాట్లాడారు. పలు విషయాలపై అభ్యర్థులకు అవగాహన కల్పించారు. ఇష్టపడి చదవాలని, ప్రణాళికాబద్ధంగా చదువుకుంటే విజయాలు వాటంతట అవే వస్తాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో ఒక్క డిఎస్‌సి నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదన్నారు. ప్రస్తుతం ఇచ్చిన నోటిఫికేషన్‌లో ఆరు వేల టీచర్ పోస్టులు మాత్రమే భర్తీ చేయడం దారుణమన్నారు. డిఎస్‌సి, గ్రూప్స్ నోటిఫికేషన్‌లో పోస్టులు పెంచాలని శాసన మండలి సమావేశాల్లో ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని తెలిపారు. పలు అంశాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి మెటీరియల్ రూపొందించామని, వీటిని అభ్యర్థులకు ఉచితంగా అందిస్తున్నామని వివరించారు. అనంతరం లక్ష్మణరావు రూపొందించిన 'భారత సమాజం' అనే స్టడీ మెటీరియల్‌ను ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. ఆంధ్రుల చరిత్ర, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ అనే స్టడీ మెటీరియల్‌ను యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి టి.అన్నారాము, పూర్వపు రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐవి మాట్లాడుతూ ఉభయ గోదావరి జిల్లాల్లో గ్రూప్స్, డిఎస్‌సి, సచివాలయం ఉద్యోగార్థులకు పిడిఎఫ్ ఎమ్మెల్సీల ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ అందిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అభ్యర్థులకు సూచించారు. అనంతరం అభ్యర్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు.

2.36 లక్షల ఇళ్ల నిర్మాణాలకు ప్రతిపాదనలు

- గృహ నిర్మాణ సంస్థ ఎమ్‌డి వెంకటరమణారెడ్డి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో కొత్తగా మరో 2.36 లక్షల ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు కోరుతూ కేంద్రానికి ప్రతిపాదనలు పంపినట్లు రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఎమ్‌డి కె వెంకట రమణారెడ్డి తెలిపారు. విజయవాడలోని గృహ నిర్మాణ సంస్థ కార్యాలయంలో నూతన ఎమ్‌డిగా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం సీనియర్ అధికారులతో గృహ నిర్మాణాల పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. డిసెంబరు నుంచి ఇప్పటి వరకు 2.25 లక్షల ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని, మిగిలిన వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. జగనన్న లే అవుట్లలో రహదారులు, మంచినీరు, మురుగునీటి కాల్వల నిర్మాణం, విద్యుత్తు వంటి మౌలిక సదుపాయాలను వెంటనే పూర్తి చేయాలని, నిర్మాణాల్లో నాణ్యతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం శివప్రసాద్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చంద్రశేఖర్, ఇంజినీర్ ప్రసాద్, ఎస్‌ఇలు సి జయరామాచారి, ఎస్ నాగభూషణం, జనరల్ మేనేజరు ఎన్ అన్నపూర్ణ, శ్రీరాములు పాల్గొన్నారు.

ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని తక్షణం రద్దు చేయాలి

- ప్రజా సంఘాల సదస్సు డిమాండ్

ప్రజాశక్తి - భీమవరం (పశ్చిమగోదావరి జిల్లా)

మాట్లాడుతున్న ఐలు గౌరవాధ్యక్షులు రాజగోపాల్

కార్పొరేట్లకు అనుకూలంగా తీసుకొచ్చిన భూయాజమాన్య హక్కు చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని జిల్లా స్థాయి ప్రజా సంఘాల సదస్సు డిమాండ్ చేసింది. ఈ చట్టం అమలులోకి వస్తే ఆస్తులపై హక్కు కోల్పోవడమే కాకుండా ఆస్తి అంతా మరొకరి చేతుల్లోకి వెళ్తుందని, దీన్ని అంతా వ్యతిరేకించాలని పిలుపునిచ్చింది. ఇది ప్రజలు, న్యాయవాదుల సమస్య మాత్రమే కాదని, అందరి సమస్యగా భావించాలని కోరింది. భూయాజమాన్య హక్కు చట్టాన్ని రద్దు చేసే వరకు ఐక్యంగా పోరాటం సాగించాలని నిర్ణయించింది. భూయాజమాన్య హక్కు చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలోని ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో ఆలిండియా లాయర్స్ యూనియన్ (ఐలు) ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ప్రజాసంఘాల సదస్సు సోమవారం జరిగింది. ఐలు జిల్లా కార్యదర్శి కామన మునిస్వామి అధ్యక్షతన జరిగిన సదస్సులో సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే దిగుపాటి రాజగోపాల్ మాట్లాడుతూ.. ఈ చట్టం పూర్తిగా సామాన్య ప్రజలకు విరుద్ధమైందన్నారు. ప్రజలు తమ ఆస్తి హక్కును కాపాడుకోవడానికి పలు చట్టాలు అమలులో ఉన్నాయన్నారు. ఏవైనా వివాదాలు ఏర్పడినప్పుడు ఉన్న చట్టాల ద్వారా తమ ఆస్తులను రక్షించుకోగలుగుతున్నారని తెలిపారు. వాటన్నింటినీ కాదని కొత్తగా తీసుకొచ్చిన చట్టం వల్ల భూవివాదాల్లో రాజకీయ జోక్యం పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. భీమవరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు మొగళ్ల వెంకట రమణారావు మాట్లాడుతూ భూవివాదాలను పరిష్కరించే బాధ్యతను న్యాయస్థానాల నుండి తప్పించి రెవెన్యూ అధికారులకు అప్పగించడం అర్థరహితమన్నారు. ఎపి కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి మామిడిశెట్టి రామాంజనేయులు, ఎపి రైతు సంఘం జిల్లా సీనియర్ నాయకులు చింతకాయల బాబూరావు, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కంశెట్టి సత్యనారాయణ, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జుత్తిగ నరసింహమూర్తి మాట్లాడుతూ ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించలేని ఈ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సదస్సులో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బురిడి వాసుదేవరావు, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కారుమంచి క్రాంతిబాబు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.ధనుష్, న్యాయవాదులు, ఐలు నాయకులు పాల్గొన్నారు.

తహాశీల్దార్ హత్య కేసులో నిందితుడు అరెస్ట్

- కన్వియన్స్ డీడ్ జాప్యమే ఘటనకు కారణం
- విశాఖ పోలీసు కమిషనర్ రవిశంకర్

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

నిందితుడు మురారి సుబ్రహ్మణ్యం గంగారావు

తహాశీల్దార్ రమణయ్య హత్య కేసులో నిందితుడిని అరెస్ట్ చేశామని విశాఖ నగర పోలీస్ కమిషనర్ ఎ.రవిశంకర్ తెలిపారు. సిటీ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఆయన సోమవారం సాయంత్రం మీడియా సమావేశంలో మాట్లాడారు. శుక్రవారం రాత్రి కొమ్మాది సమీపంలో తహాశీల్దార్ హత్యకు గురయ్యారని, ఆ కేసులో నిందితుడైన మురారి సుబ్రహ్మణ్యం గంగారావును సోమవారం ఉదయం తమిళనాడులో అరెస్టు చేశామని, విశాఖకు తీసుకొచ్చి విచారిస్తున్నామని తెలిపారు. నిందితుడు పారిపోయిన విధానాన్ని వివరిస్తూ హత్య జరిగిన రోజు రాత్రి విశాఖలోనే ఉండి శనివారం మధ్యాహ్నం 3:30 గంటలకు ఎయిర్ ఇండియాకు చెందిన విమానంలో విశాఖ నుండి బయలుదేరి బెంగళూరు చేరుకున్నారన్నారు. అక్కడి నుండి అదే విమానంలో చెన్నై వెళ్లాల్సి ఉండగా పోలీసులు అరెస్టు చేస్తారనే భయంతో బెంగళూరులో దిగిపోయాడని చెప్పారు. అక్కడ నుంచి బస్సులో తమిళనాడులోని చెంగల్పట్టు వరకూ వెళ్లాడని తెలిపారు. అక్కడ లోకల్ ట్రైన్‌లో చెన్నై వెళ్తుండగా సాంకేతికతతో విశాఖ నుంచి వెళ్లిన ప్రత్యేక బృందం అక్కడి పోలీసుల సహకారంతో అరెస్టు చేసిందని వివరించారు. సబ్ రిజిస్ట్రర్ కార్యాలయంలో కన్వియన్స్ డీడ్‌కు సంబంధించిన రిజిస్ట్రేషన్ విషయంలో కొన్ని నెలలుగా తహాశీల్దార్ రమణయ్య జాప్యం చేస్తున్నారని, దీనిపై విసుగు చెందిన నిందితుడు ఆయనను వెంబడించి హతమార్చాడని సిపి తెలిపారు. నిందితునిపై గతంలో హైదరాబాద్, విజయవాడల్లో రెండు చీటింగ్ కేసులు ఉన్నాయన్నారు. విజయవాడకు చెందిన ఆయన విశాఖలోని ఒక రియల్ ఎస్టేట్ కంపెనీలో మేనేజర్‌గా పని చేస్తున్నాడని తెలిపారు. హత్యకు సంబంధించి పూర్తి వివరాలు విచారణ అనంతరం వెల్లడిస్తామని, డిసిపి-1 మణికంఠ చందోల్ ఆధ్వర్యంలో విచారణ కొనసాగుతోందని చెప్పారు.

'తూర్పు'పైనే దృష్టి

- టిడిపి, జనసేన మధ్య తేలని సీట్ల సర్దుబాటు
- ఆశావహుల్లో ఉత్కంఠ

ప్రజాశక్తి- కాకినాడ ప్రతినిధి

రాష్ట్రంలోనే అత్యధిక అసెంబ్లీ స్థానాలు ఉండడంతో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాపైనే అన్ని పార్టీలూ దృష్టి పెట్టాయి. ఈ జిల్లాలో అధిక స్థానాలు సాధించిన పార్టీయే రాష్ట్రంలో అధికారం చేజిక్కించుకుంటుందనే సెంటిమెంట్ కూడా పార్టీల్లో ఎక్కువగా ఉంది. దీంతో, 'తూర్పు'లో ఎక్కువ స్థానాలు సాధించేందుకు పార్టీలు కసరత్తులు ప్రారంభించాయి. అధికార పార్టీ కసరత్తులు ఇప్పటికే పూర్తి కావొస్తున్నాయి. ఇప్పుడు టిడిపి-జనసేన పార్టీ కూటమి కూడా దృష్టి సారించింది. ఇందులో భాగంగా టిడిపి అధినేత చంద్రబాబు, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ రెండు రోజులుగా చర్చలు జరుపుతున్నారు. రాష్ట్రంలో ఎక్కువ స్థానాలను జనసేన పార్టీ ఇక్కడి నుంచే ఆశిస్తోంది. 2019 ఎన్నికల్లో అత్యధికంగా 14 శాతం ఓట్లు ఆ పార్టీకి ఈ జిల్లాలో వచ్చాయి. ఈసారి కూడా ఆ పార్టీ 'తూర్పు'పైనే ఆశలు పెట్టుకుంది. గతంలో జనసేన పార్టీకి దక్కిన ఏకైక స్థానం రాజోలు సైతం ఈ జిల్లా కావడంతో, ఈసారి దానికి తోడు మరిన్ని సీట్లు కైవసం చేసుకోవాలని చూస్తోంది. దానికనుగుణంగా పార్టీ అధినేత పవన్ కల్యాణ్ దాదాపు అర డజనకుపైగా సీట్లను ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుంచి కేటాయించాలని టిడిపి ముందు ప్రతిపాదించినట్టు ప్రచారం సాగుతోంది.

జనసేన ఆశిస్తున్న స్థానాలు ఇవేనా?

జనసేన పార్టీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుంచి ఆశిస్తున్న సీట్లలో ప్రధానంగా రాజోలు, రాజానగరం ఇప్పటికే అధికారికంగా ప్రకటించారు. వీటికి తోడు కాకినాడ రూరల్, పిఠాపురం, రాజమహేంద్రవరం రూరల్, ముమ్మిడివరం వంటి సీట్లు ఈ జాబితాలో ఉన్నట్టు సమాచారం. కొత్తపేట, రామచంద్రాపురం వంటి స్థానాల్లోనూ జనసేన పార్టీ ఆశావహులు చురుగ్గా కదులుతున్నారు. అమలాపురం, కాకినాడ ఎంపీ సీట్లను కూడా జనసేన పార్టీ లక్ష్యంగా పెట్టుకున్నట్లు సమాచారం. ఈ సీట్లలో జనసేన పార్టీకి వేటిని కేటాయిస్తారనే దానిపై ఇప్పటివరకూ స్పష్టతకు రాలేదు. టికెట్లు ఇంకా కేటాయించకపోయినా పిఠాపురం, రాజోలు, రాజానగరం నియోజకవర్గాల్లో జనసేన పార్టీ నాయకులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు.

టిడిపి సహకరిస్తుందా?

జనసేన అడుగుతున్న స్థానాల్లో టిడిపికే బలమైన అభ్యర్థులు ఉన్నారు. రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం సిట్టింగ్ ఎమ్మెల్యే, సీనియర్ నేత గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఈ స్థానాన్ని వదిలే ప్రసక్తి లేదని చెబుతున్నారు. తాను రాజమండ్రి రూరల్‌ను ఖాళీ చేయాలంటే రాజమండ్రి సిటీ ఇవ్వాలనే ప్రతిపాదనను తెరపైకి తెచ్చారు. దీంతో, రాజమహేంద్రవరం రూరల్ సీటు కేటాయింపు టిడిపికి కత్తిమీద సాములా మారింది. పిఠాపురం మాజీ ఎంఎల్ఎ ఎస్‌విఎస్ఎన్.వర్మ చురుగ్గా ఎన్నికల ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఇప్పటికే సమావేశాలు నిర్వహించి స్థానికతను ఆయన తెరపైకి తెచ్చారు. స్థానికేతరుడు అని జనసేన పార్టీ అభ్యర్థిపై వ్యతిరేకత పెంచే ప్రయత్నం కూడా ఆయన ప్రారంభించారు. ఇక్కడ సీటు జనసేన పార్టీకి కేటాయిస్తే గతంలో మాదిరిగా వర్మ రెబల్‌గా బరిలో దిగే అవకాశమూ లేకపోలేదు. 2019లో జనసేన పార్టీ అభ్యర్థిగా ప్రకటించిన తొలి స్థానం ముమ్మిడివరం. ఈసారి కూడా జనసేన అభ్యర్థిగా అక్కడ నుంచి పితాని బాలకృష్ణ బరిలో ఉండే అవకాశం ఉంది. అయితే, ఇక్కడ టిడిపి నుంచి మాజీ ఎంఎల్ఎ దాట్ల బుచ్చిబాబు పోటీకి రెడీగా ఉన్నారు. జిల్లాలో క్షత్రియులకు కచ్చితంగా సీట్లు కేటాయించాల్సి వస్తే పిఠాపురం, ముమ్మిడివరం మాత్రమే టిడిపికి ఆప్షన్లుగా ఉన్నాయి. రాజోలులో ప్రస్తుతానికి జనసేన పార్టీకి లైన్ క్లియర్‌గా ఉన్నప్పటికీ టిడిపి మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు అనుయాయుల సహకారంపై అనుమానాలు ఉన్నాయి. సూర్యారావు ఇప్పటికే తన వ్యతిరేకతను వ్యక్తం చేశారు. రాజానగరంలో ఇప్పటికే ఆ సీటును జనసేన పార్టీకి కేటాయించడంతో టిడిపి శ్రేణులు 'రా... కదలిరా' సభలో చంద్రబాబు ముందే వ్యతిరేకత వ్యక్తం చేశాయి. చంద్రబాబు వాహనాన్ని కూడా అడ్డుకునే ప్రయత్నం చేశాయి. దీంతో, ఇక్కడ టిడిపి శ్రేణులు ఏ మేరకు సహకరిస్తారనేది ప్రశ్నార్థకంగా ఉంది. కాకినాడ రూరల్‌లో జనసేన పార్టీ నాయకుడు పంతం నానాజీకి టిడిపి నాయకులు సహకారం అందించడం లేదు. పొత్తులో ఆ సీటు జనసేన పార్టీకి కేటాయిస్తే టిడిపి సహకారం అనుమానమే.

22 నుంచి విశాఖలో ఐద్వా జాతీయ కార్యవర్గ సమావేశాలు

- సంఘం జాతీయ కోశాధికారి ఎస్.పుణ్యవతి

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

ఐద్వా జాతీయ కార్యవర్గ సమావేశాలు ఈ నెల 22 నుంచి 25వ తేదీ వరకు విశాఖలో జరుగుతాయని, 22న భారీ ప్రదర్శన, బహిరంగ సభ ఉంటాయని సంఘం జాతీయ కోశాధికారి ఎస్.పుణ్యవతి తెలిపారు. విశాఖలోని జగదాంబ దరి ఎన్‌పిఆర్ భవనంలో ఆమె సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. మహిళా ఉద్యమ కేంద్రంగా ఉన్న విశాఖలో ఈ సమావేశాలు జరగడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ సమావేశాలకు సంఘం జాతీయ అధ్యక్ష, కార్యదర్శులు పికె.శ్రీమతి, మరియం ధావలే, నాయకులు సుభాషిణి అలీ, మాలిని భట్టాచార్య, కెకె.శైలజ, కీర్తి సింగ్, జగమతీ, సంఘువాన్, మంజిత్, అర్చనా ప్రసాద్ తదితరులు హాజరు కానున్నట్టు తెలిపారు. ఐద్వా ఏర్పడినప్పటి నుంచీ చేసిన పోరాటాలు, సాధించిన విజయాలను గుర్తు చేశారు. ఆస్తి హక్కు చట్టం, అత్యాచార నిరోధక చట్టం, వరకట్న నిషేధం చట్టం, లైంగిక వేధింపుల నిరోధక చట్టం, గృహ హింస నిరోధక చట్టం, నిర్భయ చట్టం వంటివి ఉద్యమాల ద్వారానే సాధ్యమయ్యాయని తెలిపారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్త్రీల హక్కులను, స్వేచ్ఛను కాలరాస్తోందని విమర్శించారు. కులం, మతం, కట్టుబాట్లతో అణచివేయడానికి ప్రయత్నిస్తోందని తెలిపారు. మహిళలపై జరిగే హింసలో ప్రపంచంలోనే భారత్ ప్రథమ స్థానంలో ఉండటం ఆందోళన కలిగిస్తోందన్నారు. రాష్ట్రంలోనూ మహిళలపై హింస, వేధింపులు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలను పక్కనబెట్టి రాముడి పేరుతో ప్రజలను భక్తి మత్తులో బిజెపి పాలకులు ముంచే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్నా, స్త్రీ, పురుష మధ్య అసమానతలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విశాఖలో జరిగే సమావేశాలను జయప్రదం చేయాలని మహిళాలోకానికి పిలుపునిచ్చారు. సమావేశంలో ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు బి.ప్రభావతి, విశాఖ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.పద్మ, వై.సత్యవతి పాల్గొన్నారు.

విశాఖలో నిరసన దీక్షలో కూర్చున్న పెన్షనర్లు

హయ్యర్ పెన్షన్ మంజూరు చేయాలి

- ఎపిఆర్‌పిఎ ఆధ్వర్యంలో పెన్షనర్ల నిరసన దీక్ష

ప్రజాశక్తి - యంత్రాంగం

ఇపిఎస్ పెన్షనర్లందరికీ హయ్యర్ పెన్షన్ మంజూరు చేయాలని, కనీస పెన్షన్‌గా రూ.తొమ్మిది వేలు అందజేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని డిమాండ్ చేస్తూ పెన్షనర్లు రాష్ట్రవ్యాప్తంగా నిరసన దీక్షలకు దిగారు. ప్రావిడెండ్ ఫండ్ కార్యాలయాల ఎదుట, కలెక్టరేట్ల ఎదుట దీక్షలు ప్రారంభించారు. ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన (ఎపిఆర్‌పిఎ) సోమవారం ఈ కార్యక్రమం చేపట్టారు. తమ సమస్యలు పరిష్కరించాలని, డిఎ అందజేయాలని నినదించారు. ప్రతి నెల ఒకటో తేదీన పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎనిమిదో తేదీ వరకూ దీక్షలు కొనసాగుతాయని నాయకులు తెలిపారు.

విశాఖ మర్రిపాలెంలోని రీజనల్ పిఎఫ్ ఆఫీస్ వద్ద నిరసన దీక్ష చేపట్టారు. షిప్‌యార్డు పెన్షనర్లు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వారినుద్దేశించి అసోసియేషన్ విశాఖ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.హుస్సేన్ మాట్లాడుతూ.. కనీస పెన్షన్ రూ. తొమ్మిది వేలతో పాటు డిఎ అనుసంధానం చేయాలని, భార్యాభర్తలకు వైద్య సదుపాయం కల్పించాలని, హయ్యర్ పెన్షన్ ఆప్షన్ అందరికీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. రైల్వే రాయితీని పునరుద్ధరించాలని కోరారు.

ఒంగోలు కలెక్టరేట్ వద్ద రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎపిఆర్‌పిఎ జిల్లా గౌరవాధ్యక్షులు ఏవి పుల్లారావు మాట్లాడుతూ.. పెన్షనర్లకు పిఆర్‌సి బకాయిలను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఆల్ పెన్షనర్స్ , రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ప్రకాశం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి. శేషయ్య, సిహెచ్ రాంబాబు మాట్లాడుతూ.. పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఈనెల ఎనిమిది వరకు కొనసాగుతాయని తెలియజేశారు. నెల్లూరు ప్రావిడెంట్ ఫండ్ కార్యాలయం ఎదుట నిరాహార దీక్ష కార్యక్రమం చేపట్టారు. ఎపిఆర్‌పిఎ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.చంద్రమౌళి ఆధ్వర్యంలో చేపట్టిన నిరాహార దీక్ష కార్యక్రమానికి హాజరైన పెన్షనర్లందరూ మెడలో ఎర్రరిబ్బన్లు ధరించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలియజేశారు. శ్రీకాకుళం కలెక్టరేట్ సమీపాన జ్యోతిరావుపూలే పార్కు వద్ద రిలే నిరాహార దీక్ష చేపట్టారు.

ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న రామన్న

దగా డిఎస్‌సి కాదు..మెగా డిఎస్‌సి కావాలి

- డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో డిఎస్‌సి అభ్యర్థుల ధర్నా
- పోలీసులకు, నాయకులకు మధ్య వాగ్వాదం

ప్రజాశక్తి-కనిగిరి (ప్రకాశం జిల్లా)

దగా డిఎస్‌సి వద్దని మెగా డిఎస్‌సి కావాలని డిమాండ్ చేస్తూ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో డిఎస్‌సి అభ్యర్థులు ప్రకాశం జిల్లా కనిగిరి ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ధర్నాను అనుమతి లేదని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు, డివైఎఫ్ఐ నాయకులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. విషయం తెలుసుకుని ధర్నా వద్దకు వచ్చిన ఆర్‌డిఒ జాన్‌ఇర్విన్‌కు డిఎస్‌సి అభ్యర్థులు, నాయకులు వినతిపత్రం అందజేశారు. అంతకుముందు కనిగిరిలోని సుందరయ్య భవనం నుంచి ర్యాలీ నిర్వహించారు. పామూరు బస్టాండు సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న, యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు మీగడ వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రప్రభుత్వం గత నాలుగేళ్లుగా అదిగో డిఎస్‌సి.. ఇదిగో డిఎస్‌సి అంటూ నిరుద్యోగులను నిరంతరం మోసం చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 117 జిఒతో పదివేల ఉపాధ్యాయ పోస్టులను రద్దు చేసిందని గుర్తు చేశారు. రాష్ట్రంలో 1.88 లక్షల మంది ఉపాధ్యాయులు ఉండాల్సిన చోట 1.69 లక్షల మంది ఉమాత్రమే ఉన్నారని, దాదాపు 18,520 ఖాళీలు ఉన్నాయని తెలిపారు. ఇవే కాక ఈ నెల చివరి నాటికి మరో ఐదు వేలమంది ఉపాధ్యాయులు రిటైర్ అవుతారని చెప్పారు. కేంద్రం చెబుతున్న లెక్కల ప్రకారం 40,000 ఖాళీలు ఉన్నాయన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం మెగా డిఎస్‌సి ప్రకటించాలని లేకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కెఫ్‌బాబు, అధ్యక్షులు కె వి పిచ్చయ్య, సిఐటియు జిల్లా కార్యదర్శి పిసి కేశవరావు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకుల మృతి

ప్రజాశక్తి-గుడివాడ (కృష్ణా జిల్లా)

రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు మృతి చెందిన సంఘటన కృష్ణా జిల్లా గుడివాడలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుడివాడ బస్టాండ్ సమీపంలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ముగ్గురు యువకులను ఆర్‌టిసి బస్సు వెనుక నుంచి ఢీకొట్టింది. దీంతో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న సోహెల్ (24), సాయి (23), హర్ష (23) అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతి చెందిన యువకులు ముబారక్ సెంటర్ సమీపంలోని కాకర్ల వీధికి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. అనంతరం మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గుడివాడ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సంపాదకీయం

పథకాల ఏకరువు

ఉభయ సభలనుద్దేశించి సోమవారం రాష్ట్ర గవర్నర్ జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ చేసిన ప్రసంగం యావత్తూ ప్రభుత్వ పథకాలను ఏకరువు పెట్టడానికే సరిపోయింది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు గవర్నర్ ప్రసంగంతో ప్రారంభించడం ఆనవాయితీ. గవర్నర్ ప్రసంగం ప్రభుత్వ పనితీరుకు దిశ, దశ. ఇప్పటి వరకు ఏం చేశాం, భవిష్యత్‌లో ఏం చేస్తాం అనే విషయాన్ని ప్రభుత్వం గవర్నర్ చేత చెప్పిస్తుంది. వైసిపి సర్కారు వచ్చి ఐదేళ్లవుతున్న తరుణాన, త్వరలో ఎన్నికలున్నందున ఇప్పుడు ప్రవేశపెట్టేది ఓటాన్ అకౌంట్ బడ్జెట్. అందువల్ల రాబోయే కాలానికి నిర్దేశాలేవీ ఆశించలేం. ఈ టర్మ్‌లో ఇదే ఆఖరి బడ్జెట్ కనుక గడచిన కాలంలో చేసిన కార్యక్రమాలు చెప్పుకోవడమే. కానీ గవర్నర్ నోట సర్కారు చెప్పించిన ప్రసంగ పాఠంలో ఏకోశాన సమీక్ష లేదు. చేసిందేమిటి చేయనిదేమిటి వైఫల్యాలేమిటి వంటివి మచ్చుకూ దొరకవు. 'నవరత్నాల'నే ఏకరువు పెట్టారు. సమాజంలో నిర్లక్ష్యానికి గురైన బడుగు బలహీన ప్రజలను ఉద్ధరించామని భూజాలు చరుచుకున్నారు.

సాధారణంగా ప్రభుత్వ ప్రాధామ్యాలుగా ప్రాథమిక రంగమైన వ్యవసాయ, అనుబంధ రంగాలను గవర్నర్ ప్రసంగంలో తొలుత ప్రస్తావిస్తారు. కానీ ఈ ప్రభుత్వం విద్యారంగాన్ని ఎంచుకుంది. ఆంగ్ల మాధ్యమం, బైజూస్, టోఫెల్ వంటి వాటిని కీర్తించి విద్య కార్పొరేటీకరణకు బాటలు వేశామని నేరుగానే చెప్పింది. అవినీతి, అక్రమాలపై సమాధానం లేదు. ఇటీవలే కేంద్రం విడుదల చేసిన ఒక సర్వేలో ప్రాథమిక, సెకండరీ స్థాయిలో డ్రాపవుట్లలో ఎ.పి. పరిస్థితి అథమంగా ఉందని పేర్కొంది. దాదాపు 50 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని పార్లమెంట్ సాక్షిగా వెల్లడి కాగా మెగా డిఎస్‌సి అన్న సర్కార్ మాట తప్పింది. ఎన్నికలకు ముందు ఆరు వేల పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చింది. ఈ వాస్తవాలను కావాలనే ప్రభుత్వం దాచిపెట్టింది. రైతే వెన్నెముకగా పేర్కొనగా, వారు అధోగతి అనుభవిస్తున్నారు. ఆర్‌బికెలు, భరోసానే అన్నదాతలను ఆదుకున్నట్లు ప్రభుత్వం అసత్యాలు వల్లించింది. వైద్యరంగాన్నే తీసుకుంటే ఆరోగ్యశ్రీ నిధులు విడుదల చేయనందున నెట్‌వర్క్ ఆస్పత్రులు తరచు చికిత్సలను తిరస్కరిస్తున్నాయి. ప్రభుత్వ ఆస్పత్రుల దుర్భర స్థితికి కరోనా సమయంలో ఆక్సిజన్ అందక రోగులు మరణించిన దృశ్యాలు సజీవ సాక్ష్యాలుగా నిలుస్తాయి. సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణలో ఘోర వైఫల్యాలకు అన్నమయ్య, పులిచింతల, గుండ్లకమ్మ, పోలవరం డయాఫ్రంవాల్ డ్యామేజిలు మచ్చుతునకలు. ఎ.పి.కి జీవనాడిగా చెప్పే పోలవరం నిర్వాసితుల పునరావాస పరిహారం నేటికీ 22 శాతమేనని గవర్నర్ నిజం పలికారు. ఈ నిర్లక్ష్యానికి కారణమెవరో, బాధ్యతెవరిదో తెలపలేదు. మహిళా సాధికారత, సామాజిక న్యాయం వంటి పెద్ద పెద్ద మాటలు వాడినా, స్త్రీ, శిశుసంక్షేమానికి పాటుపడుతున్న అంగన్‌వాడీలు, పారిశుధ్య కార్మికుల పట్ల సర్కారు అవలంబించిన కాఠిన్యం ప్రభుత్వ నైజాన్ని బయట పెట్టింది.

ప్రత్యేక హోదా, విభజన హామీల ఊసు గవర్నర్ చివరి ప్రసంగంలోనూ టార్చిలైట్ వేసి చూసినా కనిపించదు. వీటి ఎజెండాతోనే 2019 ఎన్నికల్లో వైసిపి నెగ్గింది. రాజధాని లేని రాష్ట్రంగా ఎ.పి. 'ఖ్యాతి'కెక్కింది. కొత్త పరిశ్రమలు రాకపోగా ప్రాణార్పణలతో సాధించుకున్న విశాఖ స్టీల్ ఉనికి ప్రశ్నార్థకమైంది. చెప్పుకుంటూ పోతే విభజన చట్టంలో పొందుపర్చిన ఏదీ రాలేదు. వీటిపై ఆఖరి సమావేశాల్లోనైనా ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన ప్రధాన ప్రతిపక్ష పార్టీ టిడిపి వాకౌట్ చేసి బిజెపి ద్రోహాన్ని కప్పెట్టే ప్రయత్నం చేయడం దారుణం. రాష్ట్రంలో నిరుద్యోగానికి, పేదరికానికి, సర్వ భ్రష్టత్వానికీ కారణం బిజెపి, ఆ పార్టీ అనుంగు పార్టీలే. వైసిపి ప్రభుత్వం గొప్పగా వెల్లడించింది. డిబిటి, నాన్ డిబిటి ద్వారా ప్రజలకు 4.23 లక్షల కోట్ల నగదు బదిలీ, విజయవాడలో అతి పెద్ద అంబేద్కర్ విగ్రహ స్థాపన. మానవాభివృద్ధి సూచీ గ్రాఫ్‌లు నేల చూపులు చూస్తున్నా, అప్పులు మితిమీరినా, ఇసుక, లిక్కర్, భూదోపిడీ అక్రమాలపై ఆరోపణలు వెల్లువెత్తినా, అభివృద్ధి లేకపోయినా, గుంతల రోడ్లు సాక్షాత్కరిస్తున్నా రెండంకెల వృద్ధి అనడం ఈ ప్రభుత్వానికే చెల్లింది. అయినాసరే, తమకు ప్రజల నుంచి సహకారం, గట్టి మద్దతు ఆశించడం అత్యాశకు పరాకాష్ట.

మహనీయుల మాట



సమయానికి కొలమానం
సంవత్సరాలు గడిచిపోవడం కాదు.
కానీ ఆ కాలంలో మనం
ఏం చేశాం, ఎలా వున్నాం,
ఏం సాధించాం అన్నది ముఖ్యం.

- జవహర్‌లాల్ నెహ్రూ,
భారతదేశ తొలి ప్రధాని.

Jawaharlal Nehru

జిడిపి లెక్కలు దాచిపెడుతున్నది ఏమిటి ?

ప్రజా ప్రత్యామ్నాయం



దేశంలో రెండు తరగతుల ప్రజల మధ్య అంతరాలు ఇంత కొట్టవచ్చినట్టుగా తీవ్రంగా పెరుగుతూన్న నేపథ్యంలో జిడిపి అనే ఒకే ఒక కొలబద్ద, సర్వరోగ నివారిణి మందు లాగా, దేశ పురోగతికి ప్రాతిపదికగా పరిగణించడం అంటే వాస్తవాన్ని కప్పిపుచ్చడానికి ఉపయోగించే సాధనంగా జిడిపిని ఉపయోగించడమే ఔతుంది. ఈ జిడిపి లెక్కలు కప్పిపుచ్చుతున్నది కేవలం పెరుగుతున్న ఆర్థిక అసమానతలను మాత్రమే కాదు. నయా ఉదారవాద విధానాల పెత్తనంలో సమాజంలో పెరుగుతున్న అంతరాల రూపంలో సామ్రాజ్యవాదం ఆధిపత్యాన్ని మనపై చెలాయిస్తున్న తీరును కూడా కప్పిపుచ్చుతోంది. ఒక్క ముక్కలో చెప్పాలంటే సామ్రాజ్యవాద దోపిడీని కప్పిపుచ్చే సాధనంగా జిడిపి లెక్కలు ఉన్నాయి.

ప్రభాత్ పట్నాయక్

స్థూల దేశీయోత్పత్తి (గ్రాస్ డొమెస్టిక్ ప్రొడక్ట్) లేదా జిడిపి అనే భావనతో, దానిని లెక్కించే పద్ధతితో చాలా సమస్యలు ముడిపడి వున్నాయి. సేవా రంగాన్ని కూడా లెక్కలోకి తీసుకోవడం అనే పద్ధతిని ఆడమ్ స్మిత్ ఉండి వుంటే మాత్రం తప్పకుండా వ్యతిరేకించేవాడు. సేవారంగంలో పని చేసేవారు అదనంగా ఉత్పత్తి చేసే సరుకులు ఏమీ ఉండవు అన్న భావన ప్రాతిపదికన అతని వ్యతిరేకత ఉంటుంది. గతంలో సోషలిస్టు దేశాలుగా ఉన్నప్పుడు సోవియట్ యూనియన్‌లో, తక్కిన తూర్పు యూరప్ దేశాలలో జిడిపి అని కాకుండా, స్థూల పాదార్థిక ఉత్పత్తి (గ్రాస్ మెటీరియల్ ప్రొడక్ట్)ని లెక్కించేవారు. అందులో సేవారంగం లెక్కలోకి వచ్చేది కాదు.

ఒకవేళ సేవా రంగాన్ని కూడా కలిపి జిడిపి ని లెక్కించాలనుకున్నా, ఆ సేవా రంగం ద్వారా జరిగే పని విలువని (ఔట్‌పుట్) లెక్కించడం ఎలా అన్నది కూడా ఒక సమస్యే. ఏది "సేవ చేయడం" కింద వస్తుంది అన్నది ప్రశ్న. సేవలు అందించడానికి (రవాణా లేదా టెలిఫోన్ సేవ), సొమ్మును ఒకరి ఖాతా నుండి మరొకరి ఖాతాకు బదిలీ చేయడానికి మధ్య తేడాను చూడాలా ? వద్దా ? అన్నది సమస్య. ఒక సంగీత కచేరీని ఆస్వాదించిన వారు తద్వారా కొంత సంతృప్తిని పొందుతారు. దానికి ప్రతిఫలం చెల్లించడం అర్థం చేసుకోవచ్చు. ఆ ప్రతిఫలాన్ని చెల్లించే లావాదేవీని నిర్వహించడాన్ని కూడా లెక్కలోకి తీసుకోగలమా? ఇటువంటి అవగాహన తో ముడిపడిన సమస్యలతోబాటు చిన్న స్థాయి ఉత్పత్తి రంగంలో నమ్మకమైన, క్రమబద్ధమైన గణాంకాలు సకాలంలో లభించే పరిస్థితి లేదు. దానివలన కూడా జిడిపి లెక్కలు వేయడం సమస్య ఔతుంది. మన దేశంలో చాలా మంది ఆర్థికవేత్తలు మన జిడిపి వృద్ధి రేటు లెక్కలు వాస్తవ వృద్ధి కన్నా చాలా ఎక్కువ చూపిస్తున్నాయని భావిస్తున్నారు.

జిడిపి వృద్ధి బాగుంటే దేశం సుభిక్షంగా ఉన్నట్టే అని అనుకోలేం. ఎందుకంటే పెరిగిన సంపదను పంపిణీ చేయడంలో అసమానతలు చోటు చేసుకోవచ్చు. సామ్రాజ్యవాదం వ్యవహరించే తీరు కారణంగా ఒకానొక మూడవ ప్రపంచ దేశంలో నిట్ట నిలువుగా అంతరాలు ఏర్పడతాయి. దాని వలన ఆ దేశపు ఆర్థిక పురోగతిని కొలవడానికి జిడిపి ఏ మాత్రమూ ఉపయోగపడదు. వాస్తవానికి జిడిపి దేశంలో ఏర్పడిన అంతరాలను దాచిపెట్టడానికి తోడ్పడుతుంది.

ప్రస్తుత కాలంలో మూడవ ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థ మీద సామ్రాజ్యవాదం రెండు విభిన్న రకాల ప్రభావాలను కలిగిస్తుంది. ఎక్కువ మూడవ ప్రపంచ దేశాలు ఉష్ణ మండల ప్రాంతాలలో ఉన్నాయి. అక్కడ మాత్రమే పండే వివిధ రకాల పంటలు (ఖనిజాలు ఎటుతిరిగీ కావాలి) పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన దేశాలకు అవసరం. పెట్టుబడిదారీ విధానానికి పుట్టిల్లు అయిన శీతల దేశాలు మంచుతో స్తంభించిపోయివున్న రుతువులలో సైతం ఉష్ణ మండల ప్రదేశాలలో భూమి మీద చాలా పంటలు పండుతాయి. ఆ విధంగా గోధుమ, మొక్కజొన్న మినహా తక్కిన అన్ని రకాల వ్యవసాయ ఉత్పత్తులూ ఈ పారిశ్రామిక, సంపన్న దేశాలకు కావాలి. ఐతే ఉష్ణ మండలాలలో వ్యవసాయానికి పనికొచ్చే భూమి విస్తీర్ణం పరిమితంగా ఉంటుంది. అటువంటప్పుడు ఇతర దేశాలకు ఎగుమతులు కూడా చేయడానికి తగినంత పంటలు పండించాలంటే ఆ భూమి దిగుబడి సామర్థ్యాన్ని పెంచాలి. సాగునీటి సదుపాయం కల్పించాలి. నీటి ప్రాజెక్టులను నిర్మించాలంటే అందుకు ప్రభుత్వాలే పూనుకోవాలి. కాని నయా ఉదారవాద విధానాలు ప్రభుత్వం ఈ విధంగా ప్రాజెక్టుల నిర్మాణాల ద్వారా జోక్యం చేసుకోడానికి అనుమతించదు. ఆ కారణంగా ఆ ఉష్ణ మండల దేశాలలో భూమి మీద దిగుబడిని పెంపొందించే కార్యక్రమాలు అవసరమైన స్థాయిలో ముందుకు సాగడం లేదు. ఈ పరిస్థితిలో సంపన్న పెట్టుబడిదారీ దేశాల అవసరాలు తీరడానికి ఆ మూడవ ప్రపంచ దేశాల నుండి వ్యవసాయ ఉత్పత్తులను ఎగుమతి చేయడం ఎలా ? ఇందుకోసం దేశీయంగా ఆహార, వ్యవసాయ ఉత్పత్తుల వినియోగాన్ని తగ్గించడమే మార్గంగా నయా ఉదారవాదం ఎంచుకుంది. అందుకోసం అది మూడవ ప్రపంచ దేశాలలోని అధిక సంఖ్యాకుల ఆదాయాలను కుదించే విధంగా షరతులను విధిస్తుంది. ఆదాయాలు తగ్గిపోవడంతో మూడవ ప్రపంచ దేశాల ప్రజల ఆహార వినియోగం, వ్యవసాయ ఉత్పత్తుల వినియోగం తగ్గిపోతుంది.

ఆ పరిస్థితుల్లో మూడవ ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలో అంతవరకూ ఉండే నియంత్రణలన్నింటినీ సడలించి నిత్యావసర వ్యవసాయోత్పత్తుల ఎగుమతులు ఏ ఆంక్షలూ లేకుండా జరిగేలా చేయడం నయా ఉదారవాద వ్యవస్థ నిర్వహించే ముఖ్యమైన పనుట్లో ఒకటి. ఆ ఎగుమతులు సాఫీగా జరిగిపోతూ వుండడానికి వీలుగా మూడవ ప్రపంచ దేశాలలో ఆ ఉత్పత్తులకు ఉండే డిమాండ్‌ను కుదించివేయడంతోబాటు ఏ యే పంటలు పండించాలన్న విషయాన్ని ఆ యా రైతుల ఇష్టాలతోగాని, దేశపు అవసరాలతోగాని నిమిత్తం లేకుండా కేవలం "మార్కెట్" అవసరాలే నిర్ణయిస్తాయి. ఇక్కడ మార్కెట్ అంటే సంపన్న పెట్టుబడిదారీ దేశాల కొనుగోలుశక్తి అని గ్రహించాలి. ఆ సంపన్న పశ్చిమ దేశాలకు అనుకూలంగా ఉండేలా మూడవ ప్రపంచ దేశాల ప్రభుత్వాలు అంతవరకూ తమ దేశ రైతులకు అందిస్తున్న మద్దతు ధరలను ఉపసంహరించుకునేలా నయా ఉదారవాదం వత్తిడి చేస్తుంది. దానితోబాటు ప్రజా పంపిణీ కోసం ఆహార ధాన్యాలను నిలవ చేయడాన్ని వ్యతిరేకిస్తుంది. ఎగుమతి సుంకాలను పూర్తిగా రద్దు చేసేలా, అంతర్జాతీయ ధరలకు సమానంగా ధరలు ఉండేలా, ఎగుమతి చేసే ఉత్పత్తుల పరిమాణం మీద ఎటువంటి ఆంక్షలూ లేకుండా ఉండేలా చూస్తుంది. సరిగ్గా ఈ పని చేయడానికే ప్రపంచ వాణిజ్య సంస్థ ఉంది. ఇదే సమయంలో సంపన్న దేశాలలోని రైతులకు మాత్రం చాలా హెచ్చు స్థాయిలో నగదు బదిలీలు చేపడతారు. ముఖ్యంగా ఆహారధాన్యాలను, పత్తిని పండించే రైతుల విషయంలో ఇది ఎక్కువగా జరుగుతుంది. ఈ తరహా సబ్సిడీలు తమ రైతులకు అందించడం వలన అంతర్జాతీయ ధరల మీద ప్రభావం ఏమీ పడదని సంపన్న దేశాలు వాదిస్తాయి.

ఈ మొత్తం క్రమంలో మూడవ ప్రపంచ దేశాలలో దేశీయ డిమాండ్ తగ్గిపోవడంతోబాటు సంపన్న పారిశ్రామిక దేశాలకు కావలసినంత సరఫరా జరుగుతుంది. మూడవ ప్రపంచ దేశాలలో తలసరి ఆహార లభ్యత తగ్గిపోవడంతో బాటు ఆ దేశాలలో ఏ యే పంటలను పండించాలో దానిని కూడా ఆ సంపన్న పారిశ్రామిక దేశాలే నిర్ణయిస్తాయి. ప్రస్తుతం మన దేశంలో మనకి కనిపిస్తున్నది ఇదే.

ఇక సామ్రాజ్యవాదం మూడవ ప్రపంచ దేశాలపై కలిగిస్తున్న రెండో ప్రభావాన్ని చూద్దాం. మూడవ ప్రపంచ దేశాలు వలసలుగా ఉన్న కాలంలో వాటిలో భారీగా స్థానిక పరిశ్రమలు, వృత్తులు దెబ్బతిన్నాయి. దాని ఫలితంగా పెద్ద స్థాయిలో నిరుద్యోగం పెరిగింది. దాని వలన నిజ వేతనాల స్థాయి కనీస స్థాయికే పరిమితం అయిపోయింది. ఇదే కాలంలో సంపన్న పారిశ్రామిక దేశాలలో వేతనాలు శ్రామిక ఉత్పాదకతలో వచ్చే పెరుగుదలకు అనుగుణంగా పెరుగుతూ వచ్చాయి. అందుచేత సంపన్న దేశాలకు, మూడవ ప్రపంచ దేశాలకు మధ్య కార్మికుల వేతనాల స్థాయిలో అంతరాలు పెరిగిపోయాయి. అందుకే నయా ఉదారవాద విధానాలు వచ్చాక బహుళజాతి సంస్థలు తమ ఫ్యాక్టరీలను సంపన్న దేశాలనుండి మూడవ ప్రపంచ దేశాలకు తరలించడానికి సుముఖంగా ఉన్నాయి. ఈ ఫ్యాక్టరీలు ఉత్పత్తి చేసేది ఆ మూడవ ప్రపంచ దేశాల అవసరాల కోసం మాత్రం కాదు. ప్రపంచ మార్కెట్‌కు ఎగుమతి చేయడం కోసం. ఐతే ఈ విధంగా ఫ్యాక్టరీలను తరలించినందువలన ఆ మూడవ ప్రపంచ దేశాలలో ఉన్న నిరుద్యోగులందరికీ ఉపాధి లభించదు. పైగా లభించే ఉద్యోగాలలో ఎక్కువ భాగం నైపుణ్యం పెద్దగా అవసరం లేని ఉద్యోగాలే. అందుచేత ఫ్యాక్టరీలు తరలివచ్చినా, ఇక్కడ కార్మికుల వేతనాల స్థాయి మాత్రం పెరగదు. దీనికి తోడు ముందు చెప్పుకున్నట్టు ఆదాయాల కుదింపు ఉండనే వుంది. ఈ విధంగా ఫ్యాక్టరీలను తరలించినందువలన ఆ మూడవ ప్రపంచ దేశాలలో పట్టణీకరణ పెరుగుతుంది, ఉన్నత మధ్య తరగతి ఆదాయాలు పెరుగుతాయి. అంతే.

సామ్రాజ్యవాదం మూడవ ప్రపంచ దేశాలపై కలిగించే ఈ రెండు రకాల ప్రభావం వలన మూడవ ప్రపంచ దేశాలలో రెండు రకాల వ్యవస్థలు ఏర్పడతాయి. రెండింటి నడుమ అంతరాలు పెరిగిపోతాయి. వలస పాలన కొనసాగుతున్నప్పుడే ఈ విధమైన అంతరాలు ఏర్పడ్డాయి. వలస విముక్తి పోరాటాలు ఆ అంతరాలను తొలగించాలనే లక్ష్యంతో నడిచాయి. ఆ దిశగానే స్వాతంత్ర్యం సాధించాక ఏర్పడిన ప్రభుత్వాలు ఆర్థిక అసమానతలను తగ్గించే దిశగా జోక్యం కొంతవరకైనా కల్పించుకున్నాయి. ఐతే నయా ఉదారవాదం అమలులోకి రావడంతో ప్రభుత్వ జోక్యం లేకుండా పోతోంది. దీని ఫలితంగా మళ్ళీ అంతరాలు పెరిగిపోతున్న సమాజాలుగా మూడవ ప్రపంచ దేశాలు మార్పు చెందుతున్నాయి.

ఐతే, మూడవ ప్రపంచ దేశాలలో కొత్తగా తరలివచ్చిన పరిశ్రమలలోని కార్మికులకు, ఎదుగూ బొదుగూ లేకుండా మందగించిపోయిన చిన్న రైతుల వ్యవసాయానికీ పోల్చి చూసుకుంటే వారి ఆదాయాల నడుమ అంతరాలు అంతగా పెరిగిపోలేదు. రెండు రంగాలలోని శ్రమజీవులూ నయా ఉదార విధానాల బాధితులే. రెండు రంగాలలోనూ పనులు లేనివారి సంఖ్య భారీగా పెరిగిపోతూ వారి వేతనాల స్థాయిని అంతకంతకూ తగ్గించివేస్తోంది. దీని వలన వారి కొనుగోలుశక్తి పడిపోతోంది. అందువలన సంపన్న పారిశ్రామిక దేశాలలోని డిమాండును తీర్చేలా వారికి ఇక్కడినుండి వ్యవసాయోత్పత్తులు ఎగుమతి ఔతున్నాయి. అదే సమయంలో ద్రవ్యోల్బణం కూడా అదుపులోనే ఉంది. కాని, స్థానిక బడా బూర్జువా వర్గాల, ఉన్నత మధ్యతరగతి వర్గాల ప్రజానీకానికి, మరోపక్క పాత, కొత్త పరిశ్రమలలోని కార్మికులకు మధ్య అంతరాలు బాగా పెరుగుతున్నాయి. భౌగోళికంగా కూడా పట్టణాలకు, గ్రామాలకు నడుమ అంతరాలు కూడా పెరుగుతున్నాయి.

ఈ విధంగా పెరుగుతున్న అంతరాలు అధికారికంగా భారత ప్రభుత్వం విడుదల చేసే గణాంకాలలో సైతం కనిపిస్తున్నాయి. కనీస పౌష్టికాహారం పొందలేకపోతున్నవారు పట్టణ ప్రాంతాలలో 1993-94లో 57 శాతం ఉంటే 2017-18 నాటికి 60 శాతం ఉన్నారు. అదే గ్రామీణ ప్రాంతాలలోనైతే ఇదే కాలంలో వారు 58 శాతం నుండి 80 శాతానికి పెరిగారు. నయా ఉదారవాద విధానాలను సిగ్గూ ఎగ్గూ లేకుండా దూకుడుగా అమలు చేస్తున్న ఎన్‌డియే ప్రభుత్వ హయాంలో ఈ అంతరాలు మరింత వేగంగా పెరుగుతున్నాయి.

దేశంలో రెండు తరగతుల ప్రజల మధ్య అంతరాలు ఇంత కొట్టవచ్చినట్టుగా తీవ్రంగా పెరుగుతూన్న నేపథ్యంలో జిడిపి అనే ఒకే ఒక కొలబద్ద, సర్వరోగ నివారిణి మందు లాగా, దేశ పురోగతికి ప్రాతిపదికగా పరిగణించడం అంటే వాస్తవాన్ని కప్పిపుచ్చడానికి ఉపయోగించే సాధనంగా జిడిపిని ఉపయోగించడమే ఔతుంది. ఈ జిడిపి లెక్కలు కప్పిపుచ్చుతున్నది కేవలం పెరుగుతున్న ఆర్థిక అసమానతలను మాత్రమే కాదు. నయా ఉదారవాద విధానాల పెత్తనంలో సమాజంలో పెరుగుతున్న అంతరాల రూపంలో సామ్రాజ్యవాదం ఆధిపత్యాన్ని మనపై చెలాయిస్తున్న తీరును కూడా కప్పిపుచ్చుతోంది. ఒక్క ముక్కలో చెప్పాలంటే సామ్రాజ్యవాద దోపిడీని కప్పిపుచ్చే సాధనంగా జిడిపి లెక్కలు ఉన్నాయి. అంతే కాదు. ఈ జిడిపి లెక్కలు అన్నీ ప్రాథమికంగా భారీ పరిశ్రమల నుండి లభించే గణాంకాల ఆధారంగానే రూపొందుతాయి. భారీ పరిశ్రమల లో అభివృద్ధి ఉంటే దాదాపుగా అదే స్థాయిలో చిన్న, మధ్య తరహా పరిశ్రమలలోనూ ఉంటుందన్న లెక్కతో జిడిపిని అంచనా వేస్తారు. కాని, వాస్తవానికి చిన్న, మధ్య తరహా పరిశ్రమలు వృద్ధి చెందడంలేదు సరికదా కునారిల్లుతున్నాయి. ఆ విధంగా జిడిపి లెక్కలు వాస్తవానికి దూరంగా ఉంటున్నాయి.

(స్వేచ్ఛానుసరణ)

వ్యాఖ్య

మూలస్తంభాలు - వాస్తవాలు

కె.శాంతారావు

దేశవ్యాప్తంగా 81 కోట్లమంది అన్నార్తులకు మరో ఐదేళ్ల పాటు ఉచితంగా తిండిగింజల పంపిణీని మోడీ ప్రభుత్వం ఎందుకు ప్రకటించినట్లు? అని ఆర్థిక నిపుణులు ప్రశ్నిస్తున్నారు. బహుముఖ పేదరిక సూచీలో మన దేశం పొరుగునున్న బంగ్లాదేశ్, శ్రీలంక కన్నా దిగువనే ఉంటున్నదని వారు ఆందోళన పడుతున్నారు. దేశంలో దాదాపు 23 కోట్ల మంది కటిక పేదరికంలో జీవిస్తున్నారని, వారిలో 15 కోట్ల మందికి పైగా ప్రజానీకానికి నూరు రోజుల పని (ఉపాధి హామీ పథకం) మాత్రమే దిక్కు అని తెలిపారు.

పేదలు, రైతులు, మహిళలు, యువత-ఈ నాలుగు మూలస్తంభాలపైనే మన భారతదేశం విరాజిల్లుతున్నదని కేంద్రంలోని మోడీ ప్రభుత్వ మాటలుగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పార్లమెంటు వేదికగా ఉటంకించారు. తద్వారా సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తున్నట్టు ఆమె చెప్పుకొచ్చారు. పార్లమెంటు నూతన భవనంలో ఉభయ సభలనుద్దేశించి 75 నిముషాల పాటు సాగిన రాష్ట్రపతి ప్రసంగానికి పాలకపక్షం పలుమార్లు పదే పదే హర్షధ్వానాలు ప్రకటించడంలో వింతేమీ ఉండదు. అయోధ్య రామాలయంలో బాలరామ విగ్రహ ప్రాణ ప్రతిష్టాపన గురించి ప్రస్తావించినప్పుడయితే బల్లలు చరిచి మరీ కేరింతలు కొట్టడం బహిరంగసభను తలపించింది. అయితే భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక గురించి కాకుండా కేవలం గత పదేళ్ల ప్రభుత్వ పనికే రాష్ట్రపతి పరిమితి కావడం గమనర్హం.

న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాలు మూలస్తంభాలుగా మనం భారత రాజ్యాంగాన్ని బాబా సాహెబ్ అంబేద్కర్ సారథ్యంలో రూపొందించుకున్నాము. మన దేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా నిర్మించుకున్నాము. 75 ఏళ్ల అమృతోత్సవ వేడుకల వేళ, ఈ మూలస్తంభాల ప్రస్తావన ఎలా మారుతున్నదీ (అదీ పార్లమెంటు వేదికగా) మనం గమనించవచ్చు. కాగా, ఈ తొమ్మిదేళ్ల వ్యవధిలో పాతిక కోట్ల మంది పేదలు (మొదటి స్తంభం) దారిద్ర్యరేఖ ఊబి నుండి బయటపడినట్టు నీతి ఆయోగ్ చర్చా పత్రం చెబుతున్నది. 2013-14లో 29.7 శాతంగా నమోదైన పేదరికం 2022-23 నాటికి 11.28 శాతానికి తగ్గినట్టు అది పేర్కొంది. 2030 నాటికల్లా ఆకలి బాధకు తాళలేని, తావులేని సుందర ప్రపంచాన్ని సృష్టించాలనే ఐ.రా.స సుస్థిర అభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగానే భారత్ వడివడిగా అడుగులు వేస్తున్నట్టు వివరించింది.

మరైతే దేశవ్యాప్తంగా 81 కోట్లమంది అన్నార్తులకు మరో ఐదేళ్ల పాటు ఉచితంగా తిండిగింజల పంపిణీని మోడీ ప్రభుత్వం ఎందుకు ప్రకటించినట్టు? అని ఆర్థిక నిపుణులు ప్రశ్నిస్తున్నారు. బహుముఖ పేదరిక సూచీలో మన దేశం పొరుగునున్న బంగ్లాదేశ్, శ్రీలంక కన్నా దిగువనే ఉంటున్నదని వారు ఆందోళన పడుతున్నారు. దేశంలో దాదాపు 23 కోట్ల మంది కటిక పేదరికంలో జీవిస్తున్నారని, వారిలో 15 కోట్ల మందికి పైగా ప్రజానీకానికి నూరు రోజుల పని (ఉపాధి హామీ పథకం) మాత్రమే దిక్కు అని తెలిపారు. వ్యవసాయ కూలీలు, రోడ్డు మీద రోజువారీ అడ్డా కూలీలు, పేవ్‌మెంట్ వెండర్స్ (చిన్న చిన్న విక్రయదారులు), పని మనుషులు, ఒంటరి మహిళలు, నిరాధార వృద్ధులు, పండ్లు, కూరగాయలు అమ్ముకునే వాళ్లు, చేతివృత్తుల వాళ్లు, సఫాయి కార్మికులు, గనులు, సున్నపు రాయి, కంకర, గ్రానైట్ వంటి ప్రమాదకర రాళ్ల పనివాళ్లు, నిర్మాణ కార్మికులు, మృతకళేబరాల చర్మాలను శుభ్రపరిచేవారు, చెత్తా చెదారం ఏరుకునేవారు, సముద్రం-నదులు జలాల మధ్య పనిచేసుకునే మత్స్యకారులు, అటవీ ఉత్పత్తులు సేకరించుకునే గిరిజనులు-ఇలా ఎంతో మంది పేదలు నిత్య జీవితంలో మనకు తారసపడుతూనే ఉంటారు. విషయం ఏమంటే మన దేశంలో సంపన్నులు ఏడు శాతం మంది మాత్రమే ఉంటే మిగిలిన 93 శాతం మంది మధ్యతరగతి, పేదవారన్న వాస్తవాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించాలని ఆర్థిక నిపుణులు వక్కాణిస్తున్నారు.

ఇక రైతులు (రెండవ స్తంభం) విషయానికొస్తే మనం ఒకటి కచ్చితంగా చెప్పుకోవాలి. ఈసారి గణతంత్ర వేడుకలకు ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్ అతిథిగా హాజరయ్యారు. ప్రపంచ వ్యూహాత్మక రాజకీయాల్లో అనుసరించే ఆయుధ సైనిక పాటవాల్లో భాగంగా ఈ పర్యటనను భావించాలని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ నేపథ్యంలో భారత్-ఫ్రాన్స్ ఉభయ దేశాల మధ్య జరుగుతున్న ఒప్పందాలు ఆత్మనిర్భర్ భారత్‌కే కాకుండా మేక్ ఇన్ ఇండియాకు కూడా ఉపకరిస్తుందని గోడీ మీడియా ప్రగల్భాలు పలుకుతున్నది. ఎందుకంటే రాఫెల్ యుద్ధ విమానాల తయారీ, ఇంజన్ల విడిభాగాల నిర్వహణ-మరమ్మతు వంటి అంశాలు కూడా ఇందులో కీలకం మరి. అయితే మన దేశంలో మాదిరి ఫ్రాన్స్ రైతులు కూడా తమ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై పోరాడుతున్నారు. ఇదో సారూప్యత. ఎంత దాచిపెట్టినా ఈ వార్తలు బయటకు పొక్కుతూనే ఉన్నాయి. ఇటీవల ఇద్దరు మహిళా ఉద్యమకారులు తమ నిరసనగా పారిస్ మ్యూజియంలోని మోనాలిసా పెయింటింగ్‌పై సూప్ విరజిమ్మారు. సుస్థిరమైన ప్రజారోగ్యానికి కావాల్సింది ఆహార భద్రతా? కళాఖండాలా? ఏది ముఖ్యం? అని ప్రశ్నించారు. 'మన దేశ (ఫ్రాన్స్) వ్యవసాయ రంగం పెను సంక్షోభంలో చిక్కుకున్నది. రైతులు చనిపోతూనే ఉన్నారు. ప్రభుత్వం తక్షణం స్పందించాలి' అని వారు ఆ సందర్భంగా డిమాండ్ చేశారు. ఇంధన ధరలు మోయలేని విధంగా పెరిగాయంటూ రైతులు ట్రాక్టర్లతో పారిస్ నగరాన్ని దిగ్బంధించారు. ఇది రాజధాని ఢిల్లీలో ఏడాదిన్నర పాటు సాగిన మన కిసాన్ ఉద్యమాన్ని గుర్తుకు తెస్తున్నది. 700 మందికి పైగా రైతులు ఆ ఉద్యమంలో బలైపోయిన విషయం తెలిసిందే. నల్లచట్టాల రద్దు విషయంలో అప్పుడు ఇచ్చిన హామీలను ఇప్పటికీ

నెరవేర్చనపుడు ఇక మోడీ ప్రభుత్వాన్ని నమ్మేదెలా? భారత రైతుల ఆక్రోశం ఇది.

మరి మహిళలు (మూడవ స్తంభం) విషయానికి వస్తే బిల్కిస్ బానో ఉదంతం ఒక్కటి చాలు. 2002 గుజరాత్ నరమేధం ఘటనలో అరాచక ఉన్మాద మూకలు గర్భవతి బిల్కిస్ బానోపై సామూహిక అత్యాచారం చేశాయి. మూడేళ్ల కుమార్తెతో పాటు ఆమె కుటుంబ సభ్యులు మొత్తం ఏడుగురిని ఆ మూకలు అమానుషంగా హత్య చేశాయి. ఈ దుర్మార్గంపై బిల్కిస్‌బానో ఒంటరిగా సుదీర్ఘ కాలం పాటు న్యాయ పోరాటం చేసింది. ఎట్టకేలకు ముంబై హైకోర్టు ఈ కేసులో 11 మందిని దోషులుగా నిర్ధారించి యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. 2008 జనవరిలో ఈ తీర్పు వచ్చింది. కానీ ప్రధాని మోడీ 2022 ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవ వేళ ఎర్రకోటపై నుండి భారత నారీశక్తికి దేశమంతా గర్వించాలని ఉద్ఘాటించిన కొద్దిసేపటికే గుజరాత్ ప్రభుత్వం, మిగతా శిక్షాకాలం రద్దు చేసి ఆ నేరస్తులను రెమిషన్‌పై విడుదల చేసింది. విడుదలైన వారిలో ఏ ఒక్కరూ పశ్చాత్తాపం వ్యక్తం చేయలేదు సరికదా, వారిలో కొందరిని వారి అనుచరులు మేళతాళాలతో ఊరేగించారు. దాంతో బిల్కిస్ బానో తిరిగి పోరాటం చేయాల్సి వచ్చింది. సర్వోన్నత న్యాయస్థానం గత నెల 8వ తేదీన విస్పష్టమైన తీర్పు ఇస్తూ...ఆ పదకొండుమంది నేరస్తులు వెంటనే లొంగిపోయి జైలుకు వెళ్లాలని ఆదేశించింది. ప్రస్తుతం కొందరు పరారీలో ఉన్నట్టు తెలుస్తున్నది. 'నేను మళ్లీ ఊపిరి పీల్చుకుంటున్నాను' అని ఈ సందర్భంగా బిల్కిస్ బానో పలికిన మాటలు నారీ, ధర్మ పక్షపాతుల గుండెల్లో నిత్యం ప్రతిధ్వనిస్తూనే ఉంటాయి.

చివరగా (నాల్గవ స్తంభం) యువత. ప్రపంచంలో అతి పెద్ద జనాభా కలిగిన (141 కోట్లు) భారతదేశంలో ముప్పై ఏళ్లలోపు ఉన్న యువ-బాలలు 60 శాతం మంది. అందులో సగం 16-30 ఏళ్లు కలిగిగన యువత ఉన్నారనుకుంటే, వారి సంఖ్య 42 కోట్లు. అందుకే మన దేశాన్ని యంగ్ ఇండియా (యువ భారత్)గా పిలుస్తున్నారు. నిజమే-కానీ యువతను దేశ నిర్మాణ పథంవైపు నడిపించే ప్రణాళికలేవీ పాలకుల దగ్గర లేవు. నేడు కార్పొరేట్ ప్రపంచీకరణ పడగనీడన ఎల్లెడలా ఉపాధి రహిత అభివృద్ధే వ్యాపిస్తున్నది. అది పర్యావరణాన్ని, సహజ వనరులను, మానవ వనరులను విధ్వంసం చేసే దిశగానే సాగుతున్నది. ఈ నేపథ్యంలో యువతను నిర్వీర్యం గావించేందుకే పెద్ద ఎత్తున కుట్రలు సాగుతున్నాయనడం సత్య దూరం కాదు. యంగ్ ఇండియాను డ్రగ్ ఇండియాలా మార్చేలా గ్రామాలకు సైతం మత్తు-మాదకద్రవ్యాలు విచ్చలవిడిగా ప్రవహిస్తున్నాయి. మరో పక్క సెల్‌ఫోన్లలో ఆవరించిన బూతు చిత్రాలు యువతను విషతుల్యం చేస్తున్నాయి. వారు హింసా ఉన్మాద చర్యలకు పాల్పడేందుకు తోడ్పడుతున్నాయి. నిరుద్యోగం సరేసరి. మన దేశ నిరుద్యోగ రేటు 2023 జులై నాటికి 7.95 శాతానికి చేరుకున్నది. నిరుద్యోగ యువ మేధ అనివార్యంగా వెర్రితలలు వేస్తుందని మానసిక నిపుణుల అభిప్రాయం.

ఇవన్నీ కళ్ల ముందు జరుగుతున్న కఠోర వాస్తవాలు. పిల్లి కళ్లు మూసుకుని పాలు తాగినట్టు పాలకులు భావిస్తే ఏం చేప్పలేం. మరి ఏ శాస్త్రీయ చర్యలతో ఈ మూలస్తంభాలను ఉద్ధరిస్తారో పాలకులే చెప్పాలి.

/ వ్యాసకర్త సెల్ : 9959745723 /

సిసోడియాకు కస్టడీ పెరోల్

న్యూఢిల్లీ : ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో ఇడి అరెస్టు చేసిన ఆప్‌కు చెందిన మాజీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియా వారానికి ఒకసారి అనారోగ్యంతో ఉన్న తన భార్యను, వైద్యులను కలవడానికి ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు సోమవారం అనుమతించింది. సిసోడియా పిటిషన్‌పై రౌస్ అవెన్యూ కోర్టులోని ప్రత్యేక న్యాయమూర్తి ఎంకె నాగ్‌పాల్ ఫిబ్రవరి 2న ఇడి (ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్)కి నోటీసు జారీ చేశారు. ఈమేరకు కస్టడీ పెరోల్‌పై అనారోగ్యంతో ఉన్న తన భార్యను వారానికొకసారి కలిసేందుకు రౌస్ అవెన్యూ కోర్టు సోమవారం అనుమతించింది. లిక్కర్ స్కామ్ కేసులో సిసోడియా రూ.622 కోట్ల మేర అక్రమ నేరాలకు పాల్పడ్డారని ఆరోపిస్తూ, గత ఏడాది మార్చి 9వ తేదీన ఇడి అరెస్టు చేసింది.

ప్రముఖ మలయాళ కవి ఎన్.కె. దేశం కన్నుమూత

కొచ్చి : ప్రముఖ మలయాళ కవి, అనువాదకుడు ఎన్‌కె దేశం ఆదివారం రాత్రి తుదిశ్వాస విడిచారు. ఆయన వయసు 87 ఏళ్లు. కొడుంగల్లూర్‌లో ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. ఆయన స్వస్థలం అలువ అయినా తన కుమార్తె నివాసం ఉన్న కొడుంగల్లూర్‌లో ఉంటున్నారు. సోమవారం అంత్యక్రియలను కొత్తకులంగరలో మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించారు. ఎన్‌కె దేశం 1936 అక్టోబర్ 31న జన్మించారు. ఎల్ఐసిలో ఉద్యోగం చేశారు. 10కి పైగా కవితా సంకలనాలను రచించారు. మొదటి కవితా సంపుటి 'అంతిమలారి' 1973లో ప్రచురితమైంది. 'కన్యాహృదయం', 'అప్పొప్పంతడి' వంటివి ఆయన రచనల్లో మరికొన్ని. 2009లో కేరళ సాహిత్య అకాడమీ అవార్డు అందుకున్నారు. రవీంద్రనాథ్ ఠాగూర్ 'గీతాంజలి' అనువాదానికి గానూ 2016లో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు అందుకున్నారు.

OFFICE OF THE RECOVERY OFFICER - I
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
31-31-21, Sai Baba Street, Narayan Bhawan, Daba Gardens, Visakhapatnam -530020

DEMAND NOTICE
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME-TAX ACT, 1961)
RC / 303 / 2023 03-10-2023
Union Bank of India (e-AB), Gudivada Branch, Krishna District
Versus
Mrs. Kodali Sree Vidya
To
(CD-1) Mrs. Kodali Sree Vidya, W/o. Sri Nageswara Rao, D.No. 10-154-D4, Rajendranagar, Gudivada, Krishna District
1. This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, **Debts Recovery Tribunal Visakhapatnam in OA / 37 /2021** an amount of **Rs. 1,26,07,592/-** (Rupees One Crore Twenty Six Lakhs Seven Thousand Five Hundred Ninety Two only) along with the pendentellite and future interest **@ 11.75% p.a.** compounded with quarterly rests from 19.01.2021 till realization / date of payment and the costs become due against you (Jointly and severally / fully / limited)
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned **on 15/02/2024 at 10.30 a.m.** for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay :
a) Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings.
b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount due.
(Given under my hand and the seal of the Tribunal, on this day 3rd October 2023)
(Avasarala Anil)
Recovery Officer
Debts Recovery Tribunal, Visakhapatnam

CanFinHomes Ltd
(Sponsor: CANARA BANK)
HOME LOANS • DEPOSITS
Translating Dreams into Reality
కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్
బ్రాంచి చిరునామా : 40-5-19/17, 1వ అంతస్తు, సిద్ధార్థ కాలేజి బస్టాప్ దగ్గర, మొగల్‌రాజపురం, విజయవాడ - 520010. సెల్ : 7625079119
Email: vijaywada@canfinhomes.com. CIN:L8511OKA1987LC008699

స్థిరాస్తి అమ్మకం కొరకు ప్రకటన
అనుబంధం IV-A రూల్ 8 (6) కి సంబంధించిన నిబంధనలను చూడండి (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని రూల్ 8 (6) సదుపాయము క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు నోటీసు
ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీత (లు) మరియు హామీదారు (లు) ఈ దిగువ తెలిపిన స్థిరాస్తులు తనఖా / ఛార్జ్డ్, సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి ఉంచబడినవి. సదరు ఆస్తులు అధీకృత అధికారి, **కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్, విజయవాడ** బ్రాంచి వారిచే భౌతికంగా స్వాధీనత చేసుకోబడి **తేది. 13-03-2024న "ఎక్కడ ఉన్నది అక్కడే", "అక్కడ ఏమున్నదో అదే"** మరియు **"క్కడ ఏది ఉన్నా సరే"** అనే ప్రాతిపదికపై అమ్మకం జరుపబడును. కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వారిచే **శ్రీ వక్కలగడ్డ పిచ్చేశ్వరరావు (అప్లికెంట్),** 74-23-12/ఎ, అశోక్ నగర్, పటమట, విజయవాడ , ఎపి - 520007. **శ్రీమతి నాగ మణి వక్కలగడ్డ** (కో-అప్లికెంట్), 74-23-12/ఎ, అశోక్ నగర్, పటమట, విజయవాడ , ఎపి - 520007. తేది 05-02-2024 నాటికి చెల్లించవలసిన **బకాయి మొత్తము రూ. 28,91,191/- (అక్షరాలా ఇరవై ఎనిమిది లక్షల తొంభై ఒక్క వేయి నూట తొంభై ఒక్క రూపాయి మాత్రమే)** వసూలు కొరకు, తదుపరి వడ్డీ మరియు ఇతర అన్ని ఛార్జీలతోసహా, **రిజర్వు ధర : రూ. 22,35,000/- (అక్షరాలా ఇరవై రెండు లక్షల ముప్పై ఐదు వేలు మాత్రమే)** మరియు **ధరావత్తు సొమ్ము రూ. 2,23,500/- (అక్షరాలా రెండు లక్షల ఇరవై మూడు వేల ఐదు వందల రూపాయలు మాత్రమే)**

స్థిరాస్తి వివరములు :
షెడ్యూల్ : కృష్ణా జిల్లా, విజయవాడ రూరల్ మండలం, పెనమలూరు మండలం, యనమలకుదురు గ్రామం & పంచాయితీ, ఆర్.ఎస్.నెం. 87/2 వద్ద మొత్తం 387.2 చ॥గ॥ల విస్తీర్ణంలో స్థలం నందు నిర్మించిన శ్రీ లక్ష్మీ రెసిడెన్సీ నందు అవిభక్త వాటా 30.00 చ॥గ॥ల విస్తీర్ణంతో పాటు ప్లింత్ ఏరియా 750 చ॥అ॥లు, కామన్ ఏరియా 100 చ॥అ॥లు కార్ పార్కింగ్ ఏరియా 100 చ॥అ॥లతో గ్రౌండ్ ఫ్లోర్ నందు ఫ్లాట్ నెం. జి.ఎఫ్-2కి హద్దులు : **ఫ్లాట్‌కి హద్దులు : తూర్పు :** మాచిన కృష్ణమూర్తి గారి ఆస్తి, **పడమర :** కామన్ కారిడార్, **దక్షిణం :** ఈ ఫ్లాట్‌కి మరియు ఫ్లాట్ నెం. జి.ఎఫ్-1కి మధ్య జాయింట్ గోడ, **ఉత్తరం :** కన్నెగంటి హనుమంతరావు గారి ఆస్తి. **స్థలమునకు హద్దులు : తూర్పు :** మాచిన కృష్ణమూర్తి గారి ఆస్తి, **పడమర :** 30 అ॥ వెడల్పు పంచాయితీ బజారు, **దక్షిణం :** శ్రీ సాయి రెసిడెన్సీ, **ఉత్తరం :** కన్నెగంటి హనుమంతరావు గారి ఆస్తి. **Encumbrance Nil**
Property Co-Ordinates : 16.476883, 80.674866
అమ్మకం పూర్తి నియమములు మరియు నిబంధనలు కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వారి అధికారిక వెబ్‌సైట్ : **(www.canfinhomes.com)** నందు ఇవ్వబడినవి. దయచేసి ఈ క్రింది లింక్‌ను దర్శించండి **http://www.canfinhomes.com/searchauction.aspx.**
తేది : 05-02-2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

यूनियन बैंक ऑफ इंडिया
भारत सरकार का उपक्रम
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
భారత ప్రభుత్వ రంగ సంస్థ
నందిగామ బ్రాంచి (03941): నందిగామ, ఎన్‌టిఆర్ జిల్లా, ఎపి.

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)
SCHEDULE 6 (RULE 8(1)) of Security Interest (Enforcement) Rules 2002)
సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ & ఇంటరెస్ట్ చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం.54) **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,** నందిగామ బ్రాంచి యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13 (12)కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారము లతో **ఋణగ్రహీతలు : శ్రీ రాయల భానుమూర్తి,** తండ్రి : కోటేశ్వరరావు మరియు శ్రీమతి రాయల దాక్షాయణి, భర్త : కోటేశ్వరరావు, 1-110, చందాపురం, నందిగామ - 521185 & 8-159/జె3/8, అచ్యుత రెసిడెన్సీ, కాకతీయ స్కూల్ రోడ్డు, రామలింగేశ్వరపేట, నందిగామ - 521185 వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 3,61,171.35/- (అక్షరాలా మూడు లక్షల అరవై ఒక్క వేయి నూట డెభ్భై ఒక్క రూపాయి ముప్పై ఐదు పైసలు మాత్రమే)** + వడ్డీ, ఇతర ఖర్చులు, నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేది. 09-08-2023**న **డిమాండ్ నోటీసు** జారీ చేయబడింది.
ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము **తేది. 05-02-2024** న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.
ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవిలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నందిగామ బ్రాంచి వారికి చెల్లించవలసిన బకాయి **రూ. 3,61,171.35/- (అక్షరాలా మూడు లక్షల అరవై ఒక్క వేయి నూట డెభ్భై ఒక్క రూపాయి ముప్పై ఐదు పైసలు మాత్రమే)** + వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జికి లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.
తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుభందమైన సబ్ సెక్షన్ (8) ప్రకారం కలిగియుందురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు
శ్రీమతి రాయల దాక్షాయణి గారి పేరిట ఎన్‌టిఆర్ జిల్లా, నందిగామ టౌన్ మరియు మండలం, హనుమంతపాలెం రోడ్డు, దగ్గరి డి.నెం. 39-459, ఆర్.ఎస్.నెం. 420/4 వద్ద ప్లాట్ నెం. 24కి చెందిన 217.80 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఓపెన్ ప్లాట్. **హద్దులు : తూర్పు :** 50 లింకులు - ప్లాట్ నెం. 35, **దక్షిణం :** 90 లింకులు - ప్లాట్ నెం. 25, **పడమర :** 50 లింకులు - 30 లింకులు వెడల్పు బజారు, **ఉత్తరం :** 90 లింకులు - ప్లాట్ నెం. 25, పటాన్ చందాఖాన్
తేది : 05-02-2024 సం/- అధీకృత అధికారి,
స్థలం : నందిగామ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అంతా ఒట్టిదే!

- నినాదంగానే 'సబ్‌కా సాథ్.. సబ్‌కా వికాస్'
- దేశంలో ప్రబలుతున్న విద్వేష రాజకీయం
- భయం గుప్పిట్లో మైనారిటీలు

న్యూఢిల్లీ : సార్వత్రిక ఎన్నికలకు సమయం సమీపిస్తోంది. దేశ చరిత్రలో ఇది ఎంతో కీలకమైన ఎన్నికలు. భారతదేశం ప్రజాస్వామ్య వ్యవస్థగా కొనసాగాలా లేక హిందూ రాష్ట్రంగా ఆవిర్భవించాలా అనేది తేల్చే జీవన్మరణ పోరాటం. ప్రధాని నరేంద్ర మోడీ అందిపుచ్చుకున్న 'సబ్‌కా సాథ్... సబ్‌కా వికాస్' నినాదం ఆచరణలో కార్యరూపం దాల్చడం లేదు. దేశంలోని మైనారిటీలు భయం గుప్పిట్లో కాలం గడుపుతూ జీవనాన్ని సాగిస్తున్నారు. తన ప్రభుత్వం మైనారిటీలను రెచ్చగొట్టేందుకు ఏ మతాన్ని అనుమతించబోదని మోడీ 2015లో ప్రకటించారు. హిందూ ముస్లింలు కలసికట్టుగా కృషి చేసి దేశం నుంచి పేదరికాన్ని పారద్రోలాలని కూడా ఆయన హితవు పలికారు. కొద్ది నెలల క్రితం బీజేపీ కార్యకర్తలను ఉద్దేశించి మోడీ ప్రసంగిస్తూ సమాజంలోని ప్రతి వర్గానికి చేరువ కావాలని సూచించారు. కానీ ప్రస్తుతం దేశంలో జరుగుతున్నది ఏమిటి?

2022లో కాశ్మీర్ ఫైల్స్ చిత్రాన్ని ప్రధాని బహిరంగంగానే సమర్థించారు. 1990లో లోయ నుండి తరలిపోయిన ఓ కాశ్మీర్ పండిట్ కథ ఇది. ఈ చిత్రంలో ముస్లింల్ని విషం చిమ్మారు. ముస్లింలందరినీ ఉగ్రవాదులుగా చిత్రీకరించారు. హిందువుల్ని ప్రశంసలు కురిపించారు. మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా ఉన్నప్పటికీ ఈ చిత్రాన్ని మోడీ కొనియాడారు. అంతేకాదు...దానికి ఓ ప్రచారకుడిగా కూడా వ్యవహరించారు. గత తొమ్మిది సంవత్సరాలుగా దేశంలో హిందూ జాతీయతావాదం ప్రబలిపోతోంది. దీనికి అనేక రూపాలు...దాడి చేసి కొట్టడం, ఘర్ వాపసీ, రోమియో వ్యతిరేక బృందాలు, గో సంరక్షణ, బుల్డోజర్ భయం, మసీదులపై దాడులు...ఇవన్నీ హిందూ జాతీయతావాదం, మతోన్మాదం ప్రబలుతున్నాయనడానికి ఉదాహరణలే.

కోవిడ్ మహమ్మారికి ప్రజలు పెద్ద ఎత్తున బలై ప్రాణాలు కోల్పోతుంటే ఈ ప్రభుత్వం కార్పొరేట్ మీడియా సాయంతో తబ్లీకీ జమాత్‌పై ముప్పేట దాడి చేసింది. కోవిడ్‌కు ఈ సంస్థ ఒక్కటే కారణమంటూ ప్రధాని నిందలు మోపారు. ఈ సంస్థకు చెందిన అనేక మందిని జైళ్లలోనూ, డిటెన్షన్ కేంద్రాల్లోనూ పెట్టారు. వీరిపై మోపిన ఆరోపణలన్నింటినీ ఆ తర్వాత న్యాయస్థానాలు కొట్టివేశాయి.

శంభూలాల్ రేగర్ అనే మానవ మృగం అఫ్రజుల్ ఖాన్‌ను ఉరి తీసి చంపిన ఉదంతాన్ని మైనారిటీలు ఎన్నటికీ మరువలేరు. ఆయన నేరమల్లా ముస్లిం కావడమే. ఈ దారుణాన్ని రేగర్ బంధువైన 14 సంవత్సరాల బాలుడు చిత్రీకరించి ప్రపంచానికి చూపాడు. అటవికంగా ప్రవర్తించిన రేగర్‌ను శిక్షించాల్సింది పోయి శ్రీరామ నవమి ఉత్సవాల సందర్భంగా సత్కరించారు. హిందువుల గౌరవాన్ని కాపాడాడంటూ కొనియాడారు.

భక్కర్వాల్ గిరిజనులను భయభ్రాంతుల్ని చేసేందుకు కథువాలో ఎనిమిది సంవత్సరాల చిన్నారిపై లైంగిక దాడి చేసి ఆటవికంగా హతమార్చిన ఉదంతం ఇప్పటికీ కళ్ల ముందు కదలాడుతూనే ఉంది. ఇక్కడ సిగ్గు పడాల్సిన విషయమేమంటే కథువా బార్ అసోసియేషన్‌తో పాటు సమాజంలోని కొన్ని వర్గాలు హంతకులకు బాసటగా నిలవడం. ఇక్కడ మరో ఘటన గురించి కూడా చెప్పుకోవాల్సిన అవసరం ఉంది. మాంసాన్ని రవాణా చేస్తున్నాడన్న అనుమానంతో అలీముద్దీన్ అన్సారీ అనే వ్యక్తిని ఎనిమిది మంది పొట్టనపెట్టుకున్నారు. వీరిని దోషులుగా న్యాయస్థానం నిర్ధారించింది కూడా. అయితే వీరేదో ఘనకార్యం సాధించారన్నట్లు కేంద్ర మంత్రి జయంత్ సిన్హా సన్మానించారు.

గుజరాత్‌లో ఓ వేడుకకు అంతరాయం కలిగించారన్న ఆరోపణపై 10 మంది ముస్లిం యువకులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారిని న్యాయస్థానం ముందు హాజరు పరచాల్సిన పోలీసులు విద్యుత్ స్తంభానికి కట్టేసి, జనం ఎదుటే కొరడాలతో కొట్టారు. ఇక బిల్కిస్ బానో ఉదంతాన్ని ఎలా మరువగలం? ఇప్పుడు ఇలాంటి ఘటనలన్నీ సర్వసాధారణమై పోయాయి.

అవి ఇంకెంత మాత్రం మనల్ని ఆశ్చర్యానికి గురి చేయబోవు. ముస్లింల పట్ల వివక్ష చూపే పౌరసత్వ సవరణ చట్టాన్ని త్వరలోనే అమలు చేయబోతున్నారు. ఇదే కాదు...మత మార్పిడుల నిరోధక చట్టం, గో వధ నిరోధక చట్టం, ఆర్టికల్ 370 రద్దు, ఉమ్మడి పౌరస్మృతి వంటివన్నీ మెజారిటీ వర్గాన్ని సంతృప్తి పరచేందుకు ఉద్దేశించినవే.

నైతికంగా పతనమైన, గౌరవాన్ని కోల్పోయిన ఈ ప్రభుత్వం తాజాగా రామ మందిరాన్ని నిర్మించి గొప్పలు చెప్పుకుంటోంది. శ్రీరాముడు ఏం బోధించాడన్న విషయాన్ని మాత్రం మరచిపోతోంది. న్యాయం, సమానత్వం, అహింస ఆధారంగానే రామరాజ్యం సాగింది. కానీ నేడు మోడీ రాజ్యం ఎలా వుంది? వీరు రామ మందిరాన్ని నిర్మించింది ఆయన చూపిన మార్గంలో పయనించడానికి కాదు... ప్రజలను మరింతగా విభజించడానికి. తన దృష్టిలో అందరూ సమానులేనని చెప్పుకునే మోడీ ముస్లింలు, క్రైస్తవుల విశ్వాసాలను అవమానిస్తూ మెజారిటీ ప్రజల ప్రయోజనాల కోసం వారి ప్రార్థనా స్థలాలను కూల్చేయడం ఎంత వరకూ సమర్థనీయం? తాజాగా జ్ఞానవాపి మసీదులో పూజలు మొదలయ్యాయి. మనం అంతు లేని నిశీధిలోకి జారిపోతున్నాం.

సిఎంను కలవాలంటే గగనమే

- మైలవరం నుంచే పోటీ
- ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్

ప్రజాశక్తి - మైలవరం (ఎన్‌టిఆర్ జిల్లా)

ఎమ్మెల్యేగా సిఎం జగన్‌ను కలవాలంటే పెద్ద గగనమే అని, ఈ ఐదేళ్ల కాలంలో ముఖ్యమంత్రిని నేరుగా నాలుగుసార్లు మాత్రమే కలిసే అవకాశం ఇచ్చారని ఎన్‌టిఆర్ జిల్లా మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ అన్నారు. నందిగామ నియోజకవర్గం ఐతవరం గ్రామంలోని తన నివాసంలో ఆయన సోమవారం మీడియాతో మాట్లాడారు. పార్థసారధి వంటి సీనియర్లకు మంత్రి పదవి ఇవ్వలేదని, అర్హత లేని వ్యక్తులకు మంత్రి ఇచ్చి జిల్లాను వారి చేతుల్లో పెట్టారని విమర్శించారు. వైఎస్ పాలనకు, జగన్ పాలనకు కనీసం పోలికే లేదన్నారు. సోషల్ మీడియాలో తనపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, దేవినేని ఉమా తనపై చేసిన విమర్శలకు కాలమే సమాధానం చెబుతుందన్నారు. తాను క్రమశిక్షణ కలిగిన నాయకుడుగా వైసిపి కోసం పనిచేశానని, కొంతమంది నేతలు దేవినేని ఉమతో చేతులు కలిపి తనను ఇబ్బందులు గురిచేశారని అధిష్టానం దృష్టికి తీసుకెళ్లినా చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తూరు తాడేపల్లిలో 1.25 లక్షల లారీల మట్టి తరలిపోయిందని, దీనిపై నిజాలు నీగ్గు తేల్చాలని, విటిపిఎస్‌లో జరిగిన బూడిద రవాణాపై కూడా విచారణ జరపాలని డిమాండ్ చేశారు. టిడిపి, బిజెపి, జనసేనలు చేరాలని ఆహ్వానం వచ్చిందని, ఏ పార్టీలోకి వెళ్ళేది త్వరలో తెలియజేస్తానని చెప్పారు. కచ్చితంగా మైలవరం నుంచి పోటీ చేస్తానని తెలిపారు.

లక్నో జిల్లా జైల్లో 63 మందికి హెచ్‌ఐవి

లక్నో : దేశంలో మరోసారి హెచ్‌ఐవి కేసులు వెలుగుచూశాయి. లక్నో జిల్లా జైలులో 63 మంది ఖైదీలకు హెచ్‌ఐవి సోకిందని తాజాగా జైలు అధికారులు వెల్లడించారు. గతేడాది డిసెంబరులో ఆరోగ్య పరీక్షలు నిర్వహించగా, అప్పుడు 36 మందికి హెచ్‌ఐవి పాజిటివ్ అని తేలింది. ప్రస్తుతం జైలులో హెచ్‌ఐవి సోకిన వారి సంఖ్య 63కి చేరిందని జైలు అధికారులు తెలిపారు. సెప్టెంబర్ నుంచి హెచ్‌ఐవి టెస్టింగ్ కిట్స్ లేకపోవడం వల్లే.. పరీక్ష నిర్వహణ ఆలస్యమైందని, ఎట్టకేలకు డిసెంబర్‌లో పరీక్షలు నిర్వహించినట్లు జైలు అధికారులు తెలిపారు. హెచ్‌ఐవి సోకిన ఖైదీలలో ఎక్కువమంది మాదక ద్రవ్య వ్యసనం కలిగిన వారేనని జైలు అధికారులు పేర్కొన్నారు. జైలులోకి రాకముందు వారు వాడిన సిరంజిల వల్ల కూడా ఆ ఖైదీలకు హెచ్‌ఐవి సోకి ఉంటుందని, జైలులోకి వచ్చిన తర్వాత ఏ ఖైదీకి హెచ్‌ఐవి సోకలేదని జైలు అధికారులు చెబుతున్నారు. హెచ్‌ఐవి సోకిన ఖైదీలందరికీ లక్నోలోని ఆసుపత్రిలో చికిత్సనందిస్తున్నామని, వారి ఆరోగ్యాన్ని నిశితంగా పరిశీలిస్తున్నామని జైలు అధికారులు తెలిపారు. గత ఐదేళ్లలో హెచ్‌ఐవి ఇన్ఫెక్షన్ కారణంగా మరణాలు సంభవించలేదని జైలు యంత్రాంగం తెలిపింది.

భారీగా పెరిగిన తలసరి ఆదాయం!

- 2,42,479 కోట్లుగా పేర్కొన్న ప్రభుత్వం
- చర్చనీయాంశంగా మారిన గణాంకాలు

ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రాష్ట్రంలో తలసరి ఆదాయం భారీగా రికార్డయింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి ఏకంగా 2,42,479 కోట్లుగా ప్రభుత్వం తేల్చింది. దీనికి సంబంధించిన నివేదికను ప్రభుత్వం సిద్ధం చేసింది. గతేడాది కన్నా 2023-24 ఆర్థిక సంవత్సరంలో 10.28 శాతం వృద్ధి నెలకొన్నట్లు ఈ నివేదికలో పేర్కొన్నారు. ఇంతలా పెరగడానికి కారణాలను మాత్రం విశ్లేషించలేదు. అయితే ఇంత భారీగా తలసరి ఎలా పెరుగుతోందో అర్థం కావడం లేదని పలువురు అధికారులు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఈ విషయం చర్చనీయాంశంగా మారింది. 2016-17 ఆర్థిక సంవత్సరానికి కేవలం 1,0,676 రూపాయల తలసరి ఆదాయం ఉండగా, 2019-20 నాటికి 1,60,341 రూపాయలకు చేరింది. 2021-22లో స్వల్పంగా మాత్రమే తలసరి ఆదాయం పెరిగినట్లు చూపించగా, ఆ తరువాత సంవత్సరాల నుంచి ఒక్కసారిగా భారీగా పెరుగుదల చూపించడం విశేషం.

అక్కడి నుంచి వరుసగా 17.45 శాతం, 11.49 శాతం, 10.28 శాతంగా తలసరి పెరిగినట్లు అధికారులు పేర్కొనడం విశేషం. ప్రభుత్వం అందిస్తున్న పలు సంక్షేమ పథకాల ద్వారానే ప్రజల తలసరి ఆదాయం పెరిగిందని చెబుతున్న ప్రణాళిక శాఖ అధికారులు, అదే సమయంలో భారీగా పెరుగుతున్న ఖర్చులను విస్మరించి తలసరిని గణిస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి.

2016-17 నుంచి తలసరి ఆదాయంలో పెరుగుదల వివరాలు

ఏడాది	తలసరి (రూ.)	వృద్ధి (%)
2016-17	1,20,676	11.74
2017-18	1,38,299	14.60
2018-19	1,54,031	11.38
2019-20	1,60,341	4.10
2020-21	1,67,915	4.72
2021-22	1,97,214	17.45
2022-23	2,19,881	11.49
2023-24	2,42,479	10.28

పాక్ పోలీస్ స్టేషన్‌పై తీవ్రవాద దాడి : 10మంది పోలీసులు మృతి

ఇస్లామాబాద్ : పాకిస్తాన్‌లో డేరా ఇస్మాయిల్‌ఖాన్ ప్రాంతంలోని చోడ్వాన్ పోలీస్ స్టేషన్‌పై తీవ్రవాదులు సోమవారం దాడిచేశారు. ఈ కాల్పుల్లో 10మంది పోలీసులు ప్రాణాలు కోల్పోగా, ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. తెల్లవారు జామున 3గంటలకు ఈ దాడి జరిగిందని పోలీసులు తెలిపారు. పోలీసు భవనంలోకి ప్రవేశించిన తీవ్రవాదులు విచక్షణా రహితంగా కాల్పులు జరిపారని చెప్పారు. ఖైబర్ పక్తుంఖ్వా, బలూచిస్థాన్‌లో గత కొద్ది రోజులుగా తీవ్రవాదుల దాడులు జరుగుతున్నాయి. ఫిబ్రవరి 8వ తేదీన పాకిస్థాన్‌లో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు మూడు రోజుల ముందు ఈ దాడి జరిగింది.

చిలీలో చల్లారని కార్చిచ్చు !

- మూడు రోజుల్లో 112మంది మృతి
- 200మంది గల్లంతు?
- రెండు రోజులు జాతీయ సంతాప దినాలు

శాంటియాగో (చిలీ) : చిలీలో కార్చిచ్చు ఇంకా చల్లారలేదు. గత మూడు రోజులుగా అడవులను దహించివేస్తున్న ఈ కార్చిచ్చు ధాటికి ఇప్పటివరకు 112మంది మృతి చెందారు. వేలాది మంది గాయపడ్డారు. వందలాది ఇళ్ళు దగ్ధమయ్యాయి. దాదాపు 1,600 మంది నిరాశ్రయులయ్యారు. 1931లో స్థాపించిన ప్రఖ్యాత బొటానికల్ గార్డెన్ కాలి బూడిదైంది. మంటల తీవ్రత అధికంగా ఉన్న వియా డెల్ మార్ పట్టణంలో పరిస్థితులు ఘోరంగా మారాయి. కార్చిచ్చు కారణంగా చిలీ అంతా అతలాకుతలమైంది. అధ్యక్షుడు గాబ్రియెల్ బోరిక్ రెండు రోజుల జాతీయ సంతాప దినాలను ప్రకటించారు. పెద్ద ఎత్తున చెలరేగుతున్న మంటలు, దట్టమైన పొగ కారణంగా చాలా మంది ఇళ్లల్లోనే చిక్కుకుపోయారు. వియా డెల్ మార్ పట్టణంలో దాదాపు 200మంది ఆచూకీ తెలియడం లేదని అధికారులు వెల్లడించారు. మతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధ్యక్షుడు తెలిపారు. దగ్ధమైన ఇళ్ళల్లో సహాయక సిబ్బంది ఇంకా గాలింపు చర్యలు చేపడుతున్నారని చెప్పారు. గాయాలతో ఆస్పత్రుల్లో చేరినవారిలో చాలా మంది పరిస్థితి విషమంగా వుందన్నారు.

కార్చిచ్చుపై అనుమానం

వియా డెల్ మార్ పట్టణం ఉన్న వల్పరైజో రీజియన్ గవర్నర్ రోడ్రిగో కార్చిచ్చులపై అనుమానం వ్యక్తం చేశారు. ఇది కావాలనే ఎవరో చేసిన పనిగా ఉందని అన్నారు. ఒకేసారి నాలుగు ప్రాంతాల్లో మంటలు చెలరేగడం అనేక అనుమానాలకు తావిస్తోందని చెప్పారు. దీనిపై పూర్తి దర్యాప్తు జరిపి నిజాలను వెలికితీస్తామన్నారు.

మార్చి 10లోపు స్వదేశానికి భారత సైన్యం తొలి గ్రూపు

- మాల్దీవుల అధ్యక్షుడు ముయిజ్జు

మాలే : భారత సైన్యానికి చెందిన తొలి గ్రూపును మార్చి 10 లోపు స్వదేశానికి పంపుతామని మాల్దీవుల అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు తెలిపారు. భారత సైన్యానికి చెందిన మిగిలిన అన్ని గ్రూపులను మే 10లోగా తమ దేశం నుంచి వెనక్కి పంపిస్తామని చెప్పారు. పార్లమెంటులో అధ్యక్షుడి హోదాలో సోమవారం తొలిసారి ప్రసంగించారు. 'మాల్దీవుల్లో ఎక్కువ శాతం మంది ప్రజలు మా పరిపాలనకు మద్దతు పలికారు. వారంతా కూడా ఈ దేశం నుంచి విదేశీ సైనిక ఉనికిని తొలగిస్తామని, కోల్పోయిన సముద్ర భాగాన్ని తిరిగి పొందుతామని విశ్వాసం ఉన్నారు' అని తెలిపారు. మాల్దీవుల సార్వభౌమాధికారానికి భంగం కలిగించే ఏ ఒప్పందాలను కూడా తమ ప్రభుత్వం అనుమతించదని అన్నారు. 'ఇతర దేశాలతో దౌత్యపరమైన చర్చలు కొనసాగుతున్నాయి. మాల్దీవుల్లో ఉన్న భారత దళాలను తొలగించాలని ఆ దేశాన్ని కోరాం. ఈ విషయంపై చర్చలు ఇంకా జరుగుతున్నాయి' అని ముయిజ్జు పార్లమెంటుకు తెలిపారు.

పోక్సో దోషికి 20ఏళ్ల జైలు శిక్ష రద్దు చేసిన సుప్రీం!

న్యూఢిల్లీ : తమిళనాడుకు చెందిన పోక్సో దోషికి విధించిన 20ఏళ్ల జైలు శిక్షను సుప్రీం కోర్టు రద్దు చేసింది. మేనరికంలోని 14ఏళ్ల బాలికపై లైంగిక దాడికి పాల్పడిన ఆ వ్యక్తి తర్వాత బాధితురాలినే పెళ్లి చేసుకున్నాడు, వారికి పిల్లలు కూడా పుట్టారు. 'సంపూర్ణ న్యాయం' చేసేందుకు రాజ్యాంగంలోని 142వ అధికరణ కింద సుప్రీం కోర్టుకు దఖలు చేయబడిన అసాధారణ అధికారాలను ఉపయోగించుకుని ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ నేతృత్వంలోని ప్రత్యేక త్రిసభ్య ధర్మాసనం ఈ ఆదేశాలు జారీ చేసింది. దోషి శంకర్ సుప్రీం కోర్టులో దాఖలు చేసిన క్యూరేటివ్ పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఈ ఉత్తర్వులు వెలువడ్డాయి. 'తనకు జైలు శిక్ష విధిస్తే, బాధితురాలితో తన వివాహ జీవితం నాశనమవుతుందని, తన భార్యాపిల్లలు దిక్కులేని వారవుతారని' శంకర్ తన పిటిషన్‌లో పేర్కొన్నాడు. 2018లో జరిగిన ఈ అత్యాచార నేరంలో పోక్సో చట్టం కింద 20ఏళ్ల పాటు కఠిన జైలు శిక్ష విధించారు. 2021లో మద్రాసు హైకోర్టుకు శిక్షను ధ్రువీకరించింది. ఆ తర్వాత దోషి చేసుకున్న విజ్ఞప్తిని, తీర్పును సమీక్షించాల్సిందిగా పెట్టుకున్న పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఇక చిట్టచివరిగా, అరుదైన పరిష్కారంగా భావించే క్యూరేటివ్ పిటిషన్ దాఖలు చేశాడు. బాధితురాలిని వివాహం చేసుకుని కూడా చాలా కాలమైందని, ఇద్దరు పిల్లలు కూడా వున్నారని శంకర్ పేర్కొన్నాడు. ఈ కేసులోని 'వింతైనా వాస్తవాలను పరిశీలించిన బెంచ్ మిగిలిన శిక్షను రద్దు చేయడంతో పాటూ రూ.2లక్షల జరిమానా కూడా రద్దు చేసింది.

OFFICE OF THE RECOVERY OFFICER - I
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
31-31-21, Sai Baba Street, Narayan Bhawan, Daba Gardens, Visakhapatnam -530020

DEMAND NOTICE
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME-TAX ACT, 1961)
RC / 343 / 2023 19-01-2024
Union Bank of India (e-Andhra Bank), Gudivada Branch, Krishna District
Versus
Mrs. Yalamanchili Vandana
To
(CD-1) Mrs. Yalamanchili Vandana, W/o. Mr. Yalamanchili Shanmukha Prasad, D.No. 6-116-1, Mudinepalli, RS Gudivada, Krishna District - 521301
1. This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Hon'ble Presiding Officer, **Debts Recovery Tribunal Visakhapatnam in OA / 324 /2020** an amount of **Rs. 1,12,13,634.80 PS** (Rupees One Crore Twelve Lakhs Thirteen Thousand Six Hundred Thirty Four and Eighty Paisa only) along with the pendentellite and future interest **@ 10.20% p.a.** compounded with quarterly rests from 11.03.2020 till realization / date of payment and the costs become due against you (Jointly and severally / fully / limited)
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned **on 14/03/2024 at 10.30 a.m.** for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay :
a) Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings.
b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount.
6. Attention is invited to Rule 16 of the second schedule to the Income Tax Act, 1961 which is reproduced below :
16 (1) Where a notice has been served on a defaulter under Rule 2, the defaulter or his representative in interest shall not be competent to mortgage, charge, lease or otherwise deal with any property belonging to him except with the permission of the Recovery Officer, nor shall any Civil Court issue any process against such property in execution of a decree for the payment of money.
16 (2) Where an attachment has been made under this Schedule, any private transfer or delivery of the property attached or of any interest therein and any payment to the defaulter of any debt, divided or other moneys contrary to such attachment shall be void as against all claims enforceable under the attachment.
(Given under my hand and the seal of the Tribunal, on this day 19th January 2024)
(Avasarala Anil)
Recovery Officer
Debts Recovery Tribunal, Visakhapatnam

OFFICE OF THE RECOVERY OFFICER - I
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
31-31-21, Sai Baba Street, Narayan Bhawan, Daba Gardens, Visakhapatnam -530020

DEMAND NOTICE
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME-TAX ACT, 1961)
RC / 309 / 2023 19-01-2024
Union Bank of India (e-Andhra Bank), Kodali Branch, Gantasala Mandal, Krishna District
Versus
Mrs. Penugonda Sri Lakshmi
To
(CD-1) Mrs. Penugonda Sri Lakshmi, Prop. of M/s. Satya Textiles, W/o. Sri P Babu Rajendra Prasad, D.No. 7-63, Santhi Complex, Pedapudi Post, Kuchipudi Village, Movva Mandal, Krishna District - 521136
1. This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Hon'ble Presiding Officer, **Debts Recovery Tribunal Visakhapatnam in OA / 492 /2021** an amount of **Rs. 22,09,272-** (Rupees Twenty Two Lakhs Nine Thousand Two Hundred Seventy Two only) along with the pendentellite and future interest **@ 12% p.a.** compounded with monthly rests from 08.07.2021 till realization / date of payment and the costs become due against you (Jointly and severally / fully / limited)
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned **on 14/03/2024 at 10.30 a.m.** for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay :
a) Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings.
b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount.
6. Attention is invited to Rule 16 of the second schedule to the Income Tax Act, 1961 which is reproduced below :
16 (1) Where a notice has been served on a defaulter under Rule 2, the defaulter or his representative in interest shall not be competent to mortgage, charge, lease or otherwise deal with any property belonging to him except with the permission of the Recovery Officer, nor shall any Civil Court issue any process against such property in execution of a decree for the payment of money.
16 (2) Where an attachment has been made under this Schedule, any private transfer or delivery of the property attached or of any interest therein and any payment to the defaulter of any debt, divided or other moneys contrary to such attachment shall be void as against all claims enforceable under the attachment.
(Given under my hand and the seal of the Tribunal, on this day 19th January 2024)
(Avasarala Anil)
Recovery Officer
Debts Recovery Tribunal, Visakhapatnam

'పతంజలి'పై చర్యలు తీసుకోండి

- తప్పుదారి పట్టించే ప్రకటనలపై పిఎంఓ ఆదేశాలు

న్యూఢిల్లీ : బాబా రాందేవ్‌కు చెందిన పతంజలి ఆయుర్వేద్ విషయంలో ప్రధాన మంత్రి కార్యాలయం (పిఎంఓ) కీలక ఆదేశాలు జారీ చేసింది. ఆయుష్ ఉత్పత్తుల విషయంలో తప్పుదారి పట్టించే ప్రకటనలు చేస్తూ తరచూ చట్టాన్ని ఉల్లంఘిస్తున్నదంటూ పతంజలిపై అందిన ఫిర్యాదు విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని ఆయుష్ మంత్రిత్వ శాఖను ఆదేశించింది. పీఎంఓ నుంచి అందించిన ఆదేశాలపై ఆయుష్ మంత్రిత్వ శాఖ స్పందించింది. 'పతంజలి' విషయంలో సరైన చర్యలు తీసుకోవాలంటూ ఉత్తరాఖండ్ ఆయుష్ విభాగాన్ని ఆదేశించింది. ఈ మేరకు ఉత్తరాఖండ్ ఆయుర్వేదిక్ అండ్ యునాని సర్వీసెస్ డైరెక్టర్‌కు లేఖను రాసింది. డ్రగ్స్ అండ్ మ్యాజిక్ రెమిడీస్ (అబ్జెక్షనెబుల్ అడ్వర్టయిజ్‌మెంట్స్) యాక్ట్, 1954ను పతంజలి తరచూ ఉల్లంఘిస్తున్నదంటూ ఆర్టీఐ కార్యకర్త డాక్టర్ కె.వి బాబు గతనెల 15న పీఎంఓకు ఫిర్యాదు చేశారు. దీని తర్వాత పీఎంఓ పతంజలి విషయంలో ఆయుష్‌కు పై ఆదేశాలు జారీ చేయటం గమనార్హం. డయాబెటిస్, ఒబేసిటి, థైరాయిడ్, గుండె వ్యాధులకు తమ మందుల విషయంలో తప్పుదారిపట్టించే ప్రకటనలను పతంజలి గతంలో చేసింది.

వైసిపి అవనిగడ్డ అభ్యర్థి మార్పు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కృష్ణా జిల్లా అవనిగడ్డ అసెంబ్లీకి వైసిపి అభ్యర్థిని మార్చింది. ఐదో జాబితాలో అవనిగడ్డ ఇన్‌ఛార్జిగా సింహాద్రి చంద్రశేఖర్‌రావును ప్రకటించారు. వయసు రీత్యా ఆ బాధ్యతల్ని తన కుమారుడు రామ్‌చరణ్‌కు అప్పగించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చంద్రశేఖర్‌రావు కోరడంతో సిఎం అంగీకరించినట్లు తెలిసిం ది. అవనిగడ్డ నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా తనను నియమించారని, వయసు రీత్యా తన కుమారుడైన సింహాద్రి రామ్‌చరణ్‌కు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్ప గించాలని కోరడంతో సిఎం జగన్ అంగీకరించారని సోమవారం తాడేపల్లి లోని క్యాంపు కార్యాలయంలో మీడియాకు వివరించారు. అవనిగడ్డ ప్రజలకు మూడు తరాలుగా తండ్రి సింహాద్రి సత్యనారాయణ సేవలు అందించారని అన్నారు. ఆ వార సత్వాన్ని తన కుమారుడు రామ్‌చరణ్ నిలబెట్టుకుంటారని, నియోజకవర్గ ప్రజలకు సేవలందించేందుకు తమ కుటుంబాన్ని ప్రజలు మరోసారి ఆశీర్వదించాలని కోరారు.

'చిలుకూరి'కి తెలుగు భాషా సేవా రత్న పురస్కారం

ప్రజాశక్తి- కడియం (తూర్పుగోదావరి జిల్లా)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అధికార భాష సంఘం ఆధ్వర్యంలో కడియానికి చెందిన రచయిత చిలుకూరి శ్రీనివాసరావు సోమవారం తెలుగు భాషా సేవా రత్న పురస్కారం అందుకున్నారు. అధికార భాషా సంఘం, నాగార్జున విశ్వవిద్యాలయం, ప్రవాసాంధ్ర తెలుగు సంఘం సంయుక్త ఆధ్వర్యంలో పత్రికా రంగంలో విశేష సేవలు అందిస్తున్న పలువురు ప్రముఖులకి తెలుగు భాష సేవ రత్న పురస్కారాలను అందించారు. గుంటూరు నాగార్జున విశ్వవిద్యాలయం ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో వీటిని ప్రదానం చేశారు. వివిధ దినపత్రికల్లో శ్రీనివాసరావు రాస్తున్న వ్యాసాలకుగాను ఈ అవార్డును అందుకున్నారు. అధికార భాషా సంఘం అధ్యక్షులు పి.విజయబాబు, ప్రెస్ అకాడమీ పూర్వపు అధ్యక్షులు కొమ్మినేని శ్రీనివాసరావు, పద్మశ్రీ కొలకలూరి ఇనాక్, సినీ దర్శకులు తమ్మారెడ్డి భరద్వాజ్, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ విసి డాక్టర్ రాజశేఖర్ చేతుల మీదుగా చిలుకూరి పురస్కారాన్ని అందుకున్నారు.

సంక్షేమం, ప్రగతికి పెద్ద పీట

2024-25 సంవత్సరానికి రూ.1,84,327 కోట్లతో కేరళ బడ్జెట్

తిరువనంతపురం : సంక్షేమం, ప్రగతికి పెద్ద పీట వేస్తూ కేరళలో సోమవారం బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఆర్థిక మంత్రి కెఎన్ బాలగోపాల్ ప్రవేశ పెట్టిన ఈ బడ్జెట్‌లో రూ.1,38,655 కోట్ల ఆదాయం, రూ.1,84,327 కోట్ల వ్యయం అవుతుందని అంచనా వేశారు. అంటే రాష్ట్ర జిడిపిలో 2.12 శాతం అంటే రూ.27,846 కోట్ల రెవెన్యూ లోటు ఉంది. ఆర్థిక లోటు రూ.44,529 కోట్లుగా అంచనా వేయబడింది, ఇది జిడిపిలో 3.4 శాతంగా ఉంది. కాగా, ఎస్‌సి, ఎస్‌టిల సమగ్ర అభివద్ధి కోసం వివిధ ప్రాజెక్టులకు నిధులు కేటాయించామని రాష్ట్ర బడ్జెట్‌ను సమర్పిస్తూ ఆర్థిక మంత్రి కెఎన్ బాలగోపాల్ తెలిపారు. షెడ్యూల్డ్ కులాల అభివద్ధికి రూ.2976 కోట్లు, షెడ్యూల్డ్ తెగల అభివద్ధికి రూ.859 కోట్లు కేటాయించారు. అంబేద్కర్ గ్రామీణాభివద్ధికి రూ.50 కోట్లు, మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలకు రూ.50 కోట్లు కేటాయించారు. పాలక్కాడ్ మెడికల్ కాలేజీకి రూ. 50 కోట్లు, పోస్ట్ మెట్రిక్ విద్యార్థులకు పంపిణీ చేయడానికి రూ.150 కోట్లు కేటాయించారు. ఉద్యోగ ఆధారిత నైపుణ్యాభివద్ధి కార్యక్రమాలకు రూ.55 కోట్లు, తరగతి గదుల నిర్మాణానికి రూ.226 కోట్లు కేటాయించారు. షెడ్యూల్డ్ కులాలకు చెందిన భూమిలేని కుటుంబాలకు ఇళ్లు నిర్మించేందుకు స్థలం కొనుగోలుకు రూ.170 కోట్లు కేటాయించారు. ఈ పథకం ద్వారా భూమిలేని 5000 షెడ్యూల్డ్ కులాల కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని మంత్రి తెలిపారు. షెడ్యూల్డ్ తెగల విద్యార్థులను ప్రోత్సహించడానికి మరియు వారికి సహాయపడే పథకాలకు గత ఏడాది కేటాయించిన రూ. 8.75 కోట్ల నుంచి రూ.9.25 కోట్లకు పెంచారు. షెడ్యూల్డ్ తెగలో విద్యను ప్రోత్సహించేందుకు వివిధ పథకాల కోసం రూ.3210 కోట్లు కేటాయించారు. పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల కోసం రాష్ట్ర వాటాగా రూ.12 కోట్లు కేటాయించారు.

ప్రవాస కేరళీయుల సంక్షేమానికి ప్రాధాన్యత

బడ్జెట్‌లో ప్రవాస కేరళీయుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వడం విశేషం. ప్రవాసీయుల సుస్థిర జీవనోపాధి పునరావాస పథకం (ఎన్‌డిపిఆర్‌ఇఎం)కు రూ.25 కోట్లు, పునరావాసం, పునరుద్ధరణ సమన్వయ పథకానికి రూ.44 కోట్లు, ఓదార్పు పథకానికి రూ.33 కోట్లు, రూ.12 కోట్లు కేటాయించారు. ప్రపంచ ఆర్థిక మాంద్యం, గల్ఫ్ దేశాలలో జాతీయీకరణ ఫలితంగా కేరళకు తిరిగి వచ్చిన వారి పునరావాసంలో భాగంగా ప్రభుత్వం సుస్థిర జీవనోపాధి పథకంను అమలు చేస్తోంది. తాజాగా ప్రవాసీయుల పునరావాసం, పునరావాస సమన్వయ పథకానికి మరో రూ.44 కోట్లు కేటాయించారు. ఈ 'సాంత్వాన' పథకం ప్రవాసీయులకు ఎంతో ఊరటనిస్తుంది. కనీసం రెండేళ్లపాటు విదేశాల్లో పనిచేసి తిరిగి వచ్చిన మలయాళీలకు రూ.50,000 వరకు వైద్య సహాయం, రూ.లక్ష వరకు మరణానంతర ఆర్థిక సహాయం, రూ.15,000 వరకు వివాహ ఆర్థిక సహాయం అందజేస్తారు. 'కేరళ ది నాన్ రెసిడెంట్ కేరళీయుల సంక్షేమ బోర్డు' ద్వారా కూడా వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు. అలాగే, వికలాంగులకు సహాయక పరికరాలను కొనుగోలు చేయడానికి రూ.10,000 వన్-టైమ్ గ్రాంట్‌గా కూడా ఇవ్వబడుతుంది. ఇందుకోసం బడ్జెట్‌లో రూ.33 కోట్లు కేటాయించారు. కేరళ రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా మంచి సంక్షేమ, అభివృద్ధి బడ్జెట్‌ను ప్రవేశపెట్టి ఆర్థిక మంత్రి తమను ఆదుకోవడం పట్ల ప్రవాసీయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కేరళ రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్న ఆర్థిక మంత్రి కెఎన్ బాలగోపాల్

నవ కేరళకు గట్టి అడుగు : విజయన్

సంక్షోభాలు, కష్టాలను అధిగమించి నవ కేరళను రూపొందించేందుకు సోమవారం బడ్జెట్ గట్టి అడుగు అని ముఖ్యమంత్రి పినరయి విజయన్ తెలిపారు. శరవేగంగా ఆధునీకరిస్తున్న కేరళ ముందుకు సాగేందుకు ఈ బడ్జెట్ సమగ్ర కార్యక్రమాన్ని సమర్పిస్తున్నట్లు తెలిపారు. 'కేంద్ర ప్రభుత్వ విద్వేషపూరిత ధోరణి వల్ల రాష్ట్రం కష్టాల్లో ఉన్నా ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఎలాంటి లోటు రాకుండా బడ్జెట్ లో జాగ్రత్తలు తీసుకున్నారు. కొత్త యుగం యొక్క సవాళ్లను అధిగమించడానికి రాష్ట్రం యొక్క పూర్తి సామర్థ్యాన్ని ఉపయోగించుకోవడానికి, విభిన్నమైన, వేగవంతమైన పద్ధతులను అనుసరించడానికి బడ్జెట్ ప్రయత్నిస్తుంది. రాష్ట్రానికి దక్కాల్సిన వాటిని సాధించేందుకు సంఘటిత కార్యాచరణకు కూడా బడ్జెట్ ప్రాధాన్యతనిస్తోంది' అని విజయన్ తెలిపారు.

కేంద్రం ప్రపంచీకరణ విధానాలకు కేరళ బడ్జెట్ ప్రత్యామ్నాయం : సిపిఎం రాష్ట్ర కార్యదర్శి గోవిందన్

కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ప్రతిపాదిస్తున్న ప్రపంచీకరణ విధానాలకు కేరళ రాష్ట్ర బడ్జెట్ ప్రత్యామ్నాయమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి ఎంవి గోవిందన్ పేర్కొన్నారు. 'కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ అన్ని రంగాల నుండి వైదొలిగి ఆర్థిక, కార్పొరేట్ శక్తులకు అవకాశాలు కల్పించే విధానాన్ని ప్రతిపాదించింది. దానికి భిన్నంగా, కేరళ రాష్ట్ర బడ్జెట్ విధానం ప్రభుత్వ జోక్యాన్ని నిర్ధారించడం, కొత్త అవకాశాలను చూడడం. మౌలిక సదుపాయాల కల్పన, విజ్ఞాన సమాజ కల్పనకు ప్రాధాన్యత ఇచ్చింది' అని అన్నారు.

పంట పొలాలపై ఏనుగుల దాడులు

- భయాందోళనలో గ్రామస్తులు
- శాశ్వత పరిష్కారం కోసం ఎదురుచూపు..

ప్రజాశక్తి- సోమల: చిత్తూరు జిల్లా సోమల మండలంలోని పలు పంచాయతీలలో ఏనుగులు నిత్యం సంచరిస్తూ స్వైర విహారం చేస్తూ పంట పొలాలపై దాడులు చేస్తున్నాయి. రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నాయి. ఇది నిత్యకృత్యం అయిపోయింది. పెద్దఉప్పరపల్లి, పేటూరు, అన్నెమ్మగారిపల్లి, ఆవులపల్లి పంచాయతీలలో ఎక్కువగా అటవీ ప్రాంతాలు ఉన్న కారణంగా గ్రామాలకు సమీపంలోనే ఏనుగులు స్థావరం ఏర్పరచుకొని అప్పుడప్పుడు పంట పొలాలపై దాడులు చేస్తూ రైతులకు తీవ్రనష్టాన్ని కలిగిస్తున్నాయి. ఈ ప్రాంత రైతులు, అటవీ శాఖ సిబ్బంది సంయుక్తంగా ఏనుగుల భారీ నుండి శాశ్వత పరిష్కారం కోసం ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా ఫలితం లేకపోయింది. ఇటీవల ఏనుగుల మంద నుండి విడిపోయిన రెండు ఏనుగులు జనవరి 31న ఇరికిపెంట, చెన్నపట్నం చెరువు సమీపంలోని రైతుకు చెందిన అరటి పంటను ధ్వంసం చేయగా రైతులు, అటవీశాఖ సిబ్బంది కలసి వాటిని తరిమేందుకు ప్రయత్నించారు. అయితే అవి తమ్మినాయునిపల్లి పంచాయతీలోని పేగలవారిపల్లి అటవీప్రాంతానికి చేరుకున్నాయి. అక్కడి రైతులు, అటవీ సిబ్బంది వాటిని తరిమెందుకు ప్రయత్నించగా అవి నిమ్మనపల్లె మండలంలోకి వెళ్లిపోయాయి. ఆ తర్వాత మండలంలో ఎక్కడా ఏనుగుల సంచారం లేకపోయినా అన్నమయ్య జిల్లా వాల్మీకిపురం, కలికిరి మండలాల్లోని అటవీ సరిహద్దు గ్రామాలలో పంట పొలాలలో తిరుగాడుతూ అక్కడి రైతులను, గ్రామస్తులను భయాందోళనకు గురిచేస్తూ వచ్చాయి. కలికిరి మండలం మేకలవారిపల్లి, చారవాండ్లపల్లి ప్రాంతాలలో శనివారం రాత్రి సంచరించడంతో రైతులు, అటవీ అధికారులతో కలిసి జంట ఏనుగులను తరిమికొట్టగా అవి మళ్లీ సోమల మండలంలోకి ప్రవేశించాయి. కాగా ఆదివారం రాత్రి నెల్లిమంద, సోమల పంచాయతీలో పలు పంట పొలాలపై సంచరిస్తూ వరి, అరటి పంటలకు నష్టం కలిగించినట్లు రైతులు చెబుతున్నారు. నెల్లిమంద కమ్మపల్లికి చెందిన బాషా సాహెబ్‌కు చెందిన 15 గుంటల వరిపైరును ధ్వంసం చేసినట్టు విఆర్‌ఓ సుబ్రహ్మణ్యం తెలిపారు. అక్కడనుండి బయలుదేరిన ఏనుగులు సోమల పంచాయతీ ముంద్రివారిపల్లెకు చెందిన రైతు కృష్ణయ్య వరి పైరుపై నడుచుకుంటూ వెళ్లడంతో నష్టం జరిగినట్టు రైతు కుమారుడు మల్లికార్జున తెలిపారు. సోమల-పుంగనూరు ప్రధాన రహదారికి సమీపంలో ఆదివారం రాత్రి జంట ఏనుగులు సంచరించడం ఆ తర్వాత ఎటు వెళ్ళాయో తెలీని పరిస్థితి. ప్రధాన రహదారులను రాత్రివేళల్లో ఏనుగులు దాటుతూ స్వేచ్ఛగా విహరిస్తూ ఉంటే రాత్రి వేళల్లో రహదారులపై ప్రయాణించే వాహనదారులు ఏం జరుగుతుందోనని భయాందోళన చెందుతున్నారు. తిరుమల పాదయాత్ర వెళ్లే భక్తులు రాత్రివేళల్లో పుంగనూరు, చౌడేపల్లి, సోమల మార్గంలో నడిచి వెళుతూ ఉంటారు. రాత్రి వేళల్లో అడవి పందులు, ఇతర జంతువుల నుండి పంటలను కాపాడుకునేందుకు రైతులు శబ్దాలు చేస్తూ ఉంటారు. ఈ సమయాలలో ఏనుగులు ప్రాణనష్టాన్ని కలిగిస్తాయేమోనని రైతులు అంటున్నారు.

విజయవాడ రైల్వే డివిజన్ సమస్యలను పరిష్కరించండి : రైల్వే బోర్డు ఛైర్మన్‌కు విజ్ఞప్తి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

విజయవాడ డివిజన్‌లోని రైల్వే సమస్యలను త్వరిత గతిన పరిష్కరించాలని కోరుతూ ఢిల్లీలో రైల్వే బోర్డు ఛైర్మన్ జయవర్మసిన్హాతో వైసిపి ఎంపిలు కేశినేని నాని, అయోధ్యరామిరెడ్డి, రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు సోమవారం భేటీ అయ్యారు. విజయవాడ గుణదల రైల్వే ఓవర్ బ్రిడ్జిని (ఎల్‌సి నెంబరు') వంద శాతం రైల్వే నిధులతో ప్రధానమంత్రి గతిశక్తి ప్రాజెక్టు కింద పూర్తి చేయాలని కోరారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం రూ.12 కోట్ల నిధులతో ఆర్‌ఓబికి అవసరమైన భూసేకరణ పూర్తి చేసిందని తెలిపారు. మధురానగర్ పప్పుల మిల్లు, రాజరాజేశ్వరి పేట, వాంబే కాలనీల్లో గతి శక్తి ప్రాజెక్టు కింద చేపట్టాల్సిన రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్‌ఓబి) నిర్మాణాలకు సంబంధించి రైల్వే శాఖ కోరిన అన్ని అన్ని క్లియరెన్స్ సర్టిఫికెట్లు ఇప్పటికే అందజేసినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో అనుమతులు త్వరితగతిన మంజూరు చేయాలని ప్రజాప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. అజిత్ సింగ్ నగర్ ప్రాంతంలో నానాటికి పెరిగిపోతున్న ట్రాఫిక్ దృష్ట్యా మరో బాక్స్‌కల్వర్ట్ మార్గానికి అనుమతివ్వాలని కోరారు. రామకృష్ణాపురం-దేవీ నగర్ రైల్వే అండర్ పాస్ వద్ద రహదారి నిర్మాణానికి అనుమతినివ్వాలని, జగ్గయ్యపేట రైల్వే స్టేషన్లలో నూతన ఫుట్ ఓవర్ బ్రిడ్జినిర్మాణం, ప్లాట్ పామ్స్ నిర్మించాలని కోరారు. రైల్వే బోర్డు ఛైర్మన్‌ను కలిసిన వారిలో ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను, సామినేని శ్యామ్ ప్రసాద్ ఉన్నారు.

ఆధార్-పాన్ లింక్ పెనాల్టీతో రూ. 600 కోట్ల వసూలు

న్యూఢిల్లీ : ఆధార్-పాన్ లింక్ చేయడంలో జాప్యంపై విధించిన పెనాల్టీతో ప్రజల వద్ద నుంచి రూ.601.97 కోట్లను కేంద్ర ప్రభుత్వం వసూలు చేసింది. ఈ విషయాన్ని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి సోమవారం లోక్‌సభలో లిఖిత పూర్వక సమాధానం ద్వారా వెల్లడించారు. కేవలం 2023 జులై 1 నుంచి 2024 జనవరి 31 వరకూ మధ్యకాలంలో ఈ భారీ మొత్తాన్ని వసూలు చేసినట్లు తెలిపారు. మినహాయింపు ఇచ్చిన కేటగిరీలు మినహా 2024 జనవరి 29 నాటికి ఇంకా ఆధార్‌తో లింక్ చేయని పాన్‌ల సంఖ్య 11.48 కోట్లుగా ఉందని మంత్రి వెల్లడించారు. ఆధార్‌తో పాన్‌ను లింక్ చేయడానికి చివరి జూన్ 30, 2023 తరువాత కూడా లింక్ చేయని వ్యక్తులపై విధిస్తున్న పెనాల్టీ రూ.1000 ద్వారా ప్రభుత్వం సంపాదించిన మొత్తం వివరాల గురించి అడిగిన ప్రశ్నకు మంత్రి ఈ సమాధానం ఇచ్చారు. ఆధార్‌తో లింక్ చేయని పాన్ కార్డులు జులై 1, 2023 నుంచి చెల్లుబాటు కావని ఆదాయపన్ను శాఖ గతంలోనే ప్రకటించింది. రూ. 1000 పెనాల్టీ రుసుము చెల్లించడం ద్వారా ఇలాంటి కార్డులను మళ్లీ క్రియాశీలం చేయవచ్చునని పేర్కొంది.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ) ఆంధ్రా Andhra కార్పొరేషన్ Corporation
బెంజ్ సర్కిల్ శాఖ, విజయవాడ-520010. ఫోన్: 93267 16091

డిమాండ్ నోటీస్

13(2) ఆఫ్‌సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంటరెస్ట్ యాక్ట్ 54 ఆఫ్ 2002

1 ఋణగ్రహీత మరియు హామీదారు పేరు మరియు చిరునామా: 1) శ్రీ పట్టి పాపారావు, తండ్రి: పి మహంకాలరావు, ఫ్లాట్ నెం: 202, బి-బ్లాక్, కళ్యాణ్ కుటీర్ అపార్ట్‌మెంట్స్, భవానీ నగర్, ఉప్పల్, మల్లాపూర్, ఆర్.ఆర్ జిల్లా, తెలంగాణ-500076. 2) శ్రీమతి పట్టి అలేఖ్య, భర్త: పత్తి పాపారావు, ఫ్లాట్ నెం: 35, సాగర్ సొసైటీ, రోడ్ నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500034. 3) శ్రీ పట్టి పాపారావు, తండ్రి: పి.మహంకాళరావు, 4) శ్రీమతి పట్టి అలేఖ్య, భర్త: పత్తి పాపారావు, టి.ఎఫ్-2, సాయి నరసింహ నిలయం, సి-బ్లాక్, శ్రీ రామలింగేశ్వర కాలనీ, తాడిగడప డొంక రోడ్డు, యనమలకుదురు, పెనమలూరు మండలం, కృష్ణాజిల్లా-520007. 5) శ్రీ పట్టి పాపారావు, తండ్రి: పి.మహంకాలరావు, కేరాఫ్ చెనిక్ ఇన్ఫర్మేషన్ నెట్‌వర్క్ టెక్నాలజీస్ ప్రై.లిమిటెడ్, 303, సిరి సంపద హైటెక్, ఫేజ్-1, కావేరీ హిల్స్, హైదరాబాద్-500033. 6) శ్రీ పట్టి పాపారావు, తండ్రి: పి.మహంకాలరావు, 302, వెస్ట్ బ్లాక్, ట్విన్ టవర్స్, సింహపురి కాలనీ, హైదరాబాద్, తెలంగాణ-500043. 7) శ్రీ పట్టి పాపారావు, తండ్రి: పి మహంకాలరావు, 20-342/7-1, సి.యస్.ఆర్ నగర్, చిలకలపూడి, మచిలీపట్నం-521001.

ఋణ స్వభావం - హౌసింగ్ లోన్, మంజూరు చేసిన మొత్తం రూ. 24 లక్షలు, తేది. 30-01-2024 నాటికి బకాయి మొత్తము రూ. 28,18,930.68 పై. డిమాండ్ నోటీసు తేది. 30-01-2024.

స్థిరాస్తి వివరములు: షెడ్యూల్-ఏ: కృష్ణాజిల్లా, పడమట యస్.ఆర్.ఓ, పెనమలూరు మండలం, యనమలకుదురు గ్రామపంచాయతీ, యనమలకుదురు, ఆర్.యస్.నెం. 89/2, 478 చ.గ.ల స్థలం ఈ దిగువ హద్దులలో తూర్పు: కొత్తపల్లి గాంధీ గారి అస్తి, దక్షిణం: వెలగపూడి నాగేశ్వరరావు గారి అస్తి, పడమర: 33 అడుగుల రోడ్డు, ఉత్తరం: గడ్డం నరసింహారెడ్డి గారి అస్తి & ఇతరుల భూమి. పైన పేర్కొన్న నాలుగు సరిహద్దుల మధ్య మొత్తం 478 చ.గ.లు లేదా 399.65 చ.మీ.లలో 25 చ.గ.లు లేదా 20.903 చ.మీ.ల అవిభాజ్య ఉమ్మడి వాటా అన్ని సౌలభ్యం హక్కులతో కలిపి. షెడ్యూల్-బి: పైన పేర్కొన్న షెడ్యూల్-ఏ లో "సాయి నరసింహ నిలయం" పేరుతో మరియు శైలిలో నిర్మించిన ఆర్.సి.సి రూఫ్‌డ్ అపార్ట్‌మెంట్, సి-బ్లాక్, 3వ అంతస్తులో డి.నెం.12-26/7తో గల ఫ్లాట్ నెం.టి.ఎఫ్-2 శ్రీ పట్టి పాపారావు గారికి చెందిన ఈ దిగువ హద్దులలో ఫ్లాట్ హద్దులు: తూర్పు: కామన్ కారిడార్, దక్షిణం: ఈ ఫ్లాట్ & ఫ్లాట్ నెం.టి.ఎఫ్-1 మధ్య ఉమ్మడి గోడ, పడమర: ఓపెన్ టూ స్కై, ఉత్తరం: ఓపెన్ టూ స్కై. నాలుగు సరిహద్దుల మధ్య 1070 చ.అ.ల, బాల్కనీ, సాధారణ ప్రాంతం 100 చ.అ.లు, పార్కింగ్ ఏరియా 80 చ.అ.లు దాని అన్ని సౌలభ్యం హక్కులతో సహా.

అమ్మ / అయ్యా.
విషయం: మీరు బెంజ్‌సర్కిల్ శాఖ నుండి అనుభవించిన ఋణ సౌకర్యములను ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ 13 (2) నోటిసు ప్రకారము - నిరర్థక ఆస్తిగా వర్గీకరించడమైనది.
ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా బెంజ్‌సర్కిల్ శాఖ వారి నుండి పొందిన ఋణమును బకాయి / వడ్డీ / ఇన్‌స్టాల్‌మెంట్ తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ది. 29-01-2024 తేదిన నిరర్థక అస్తిగా వర్గీకరించబడింది. అనేక మార్లు విన్నపములు చేసినప్పటికీ, మీరు బకాయి చెల్లించుటలో [illegible]
సెక్షన్ 13(13) ప్రకారము ఈ నోటిసు అందిన నుండి మీరు పైన చెప్పబడిన ఆస్తిని సాధారణ వ్యాపార కార్యకలాపాలు తప్ప బ్యాంకు వారి అనుమతి లేకుండా విక్రయించరాదు, మరియు లావాదేవిలు జరుపరాదు, సదరు సెక్షన్ నిబంధనల అతిక్రమణ జరిగితే తీవ్ర పరిణామాలకు దారి తీస్తుందని గమనించగలరు.
SARFAESI చట్టంలో సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారము ఋణగ్రహీత తనఖా అస్తిని గడువు లోపల విడిపించుకొనుటకు దృష్టిసారించవలసి ఉన్నది.

తేది : 30-01-2024 ప్రదేశం : విజయవాడ
సం/- అధీకృత అధికారి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

MANAPPURAM HOME FINANCE LTD.
మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
గతంలో మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN : U65923K12010PICO39179
రిజిస్టర్డు ఆఫీసు: 4/470ఏ (ఓల్డ్), డబ్ల్యు/638/ఏ (న్యూ), మణప్పురం హౌస్ వలపాడ్ త్రిషూర్, కేరళ-680567
కార్పొరేట్ ఆఫీసు: మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్, 3వ అంతస్తు, యూనిట్ నెం.301 నుండి 315, ఎ వింగ్, 'కనకియ వాల్ స్ట్రీట్', అందేరి-కూర్లా రోడ్, అందేరి ఈస్ట్, ముంబయి-400093, మహారాష్ట్ర. ఫోన్ నెం.022-66211000, వెబ్‌సైట్: www.ma[illegible]

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("MAHOFIN") యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారుడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ *[యాక్ట] 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి నోటీసులో తెలిపిన విధంగా రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా నోటీసులో పేర్కొన్న మొత్తం తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ డిమాండ్ నోటీసు జారీ చేయబడింది. రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం చెందినారు, సదరు రూల్స్ యొక్క 9తో చదువబడే సదరు *[చట్టం] యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను సంక్రమించిన అధికారాలను వినియోగించి క్రింద వివరించబడిన ఆస్తిని దిగువసంతకందారుడు లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారని ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. సదరు ఆస్తితో ఏవిధమైన లావాదేవీలు నిర్వహించరాదని, దిగువ సంబంధిత ఆస్తులతో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు మొత్తం మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క చార్జ్‌కు లోబడి మాత్రమే జరుగవలెనని ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

క్ర. సం	రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత పేరు/ లాన్/ బ్రాంచ్	సృష్టించబడిన వడ్డీకి సంబంధించి సెక్యూర్డ్ అస్సెట్ యొక్క వివరణ	పంపబడిన డిమాండ్ నోటీసు తేది & బాకీపడిన మొత్తం	స్వాధీనతా తేది
1	బొంగులూరి సుధారాణి బొంగులూరి అనిల్‌బాబు /MA90MHLONS000005011051/ విజయవాడ	ఇ.నెం.1-121, అసిస్ట్ నెం.121, ఆర్.ఎస్.నెం.01, బర్లపూడి గ్రామ పంచాయతీ, మొవ్వ మండలం, పి.ఓ. కూచిపూడి సెంటర్, జిల్లా-కృష్ణా, ఆంధ్రప్రదేశ్, పిన్: 521136	18-11-2023 & Rs. 6,61,267/-	31-01-2024

తేది: 6 ఫిబ్రవరి, 2024 ప్రదేశం: ఆంధ్రప్రదేశ్
సం/- అధీకృత అధికారి మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

homefirst We'll take you home
Home First Finance Company India Limited,
CIN: L65990MH2010PLC240703,
Website: homefirstindia.com
Phone No.: 180030008425 Email ID: loanfirst@homefirstindia.com

ప్రైవేట్ ఒప్పందం ద్వారా విక్రయ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (రూల్ 8(6) క్రింద నోటీసు) క్రింద సెక్యూర్డ్ అసెట్స్ యొక్క విక్రయం.
[illegible]

1.	[illegible] సుజాత అంకోలు	[illegible] 521185. ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్ మరియు ప్రజాశక్తి (ఆంగ్లము+తెలుగు)	20,09,491	17-01-2024	[illegible]	02-02-2024	24,76,012	9346543553

SARFAESI చట్టం, 2002 క్రింద చట్టబద్ధమైన 15 రోజుల విక్రయ నోటీసు
రుణగ్రహీత/హామీదారులు డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని ఇ-వేలం తేదీకి ముందు నవీనమైన వడ్డీ మరియు అనుబంధ ఖర్చులతో పాటు చెల్లించాలని దీని ద్వారా తెలియజేయబడతారు, లేని పక్షంలో ఆస్తి వేలం వేయబడుతుంది/విక్రయం చేయబడుతుంది మరియు బకాయిలు ఏదైనా ఉంటే, వడ్డీ మరియు ఖర్చుతో తిరిగి పొందవచ్చు.

తేది: 06.02.2024 ప్రదేశం: విజయవాడ
అధీకృత అధికారి ద్వారా సంతకం, హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా | ఆర్‌బిఓ-2, మంగళగిరి, గుంటూరు జిల్లా

బంగారు ఆభరణముల వేలం ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా ఈ క్రింది పేర్కొనబడిన ఖాతాదారులు, దిగువ తెలిపిన బ్రాంచ్‌లలో బంగారు నగలు తాకట్టు పెట్టి, తీసుకున్న ఋణములు చెల్లించాల్సిందిగా బ్యాంకు వారు పలుమార్లు కోరిననూ, నోటీసులు పంపిననూ, వారు తమ బాకీలు చెల్లించలేదు. ఋణము చెల్లించవలసిన కాలము గడిచినందున సదరు బంగారు నగలను మా బ్యాంకు సంబంధిత బ్రాంచ్ ఆవరణలో **తేది.13-02-2024, మంగళవారం, మధ్యాహ్నం 3 గం.లకు** బహిరంగ వేలము వేసి వారి పేరున ఉన్న బకాయిలు జమకట్టుకొనబడును. ఈ ఖాతాదారులలో ఎవరికైననూ బ్యాంక్ వారి నోటీసులు అందని యెడల లేదా నోటీసులు తిరస్కరించిన వారికి పత్రికాముఖంగా చివరగా తెలియజేయడమైనది. వేలము వేసినా బకాయిలు రద్దుకాని యెడల వారిపై చట్టరీత్యా తగుచర్యలు తీసుకొని మిగిలిన బకాయిలు వసూలు చేయబడును మరియు వేలము తదితర ఖర్చులు వారి ఖాతాలకు వ్రాయబడును. ఈ దిగువ ఖాతాదారులలో ఎవరైనా మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది.

క్ర. సం.	బ్రాంచ్ పేరు	లోన్ ఖాతా నెంబరు	ఖాతాదారుని పేరు & చిరునామా	స్థూల బరువు గ్రా.లలో
1	పెదకాకాని	39779596870	షేక్ ఘన్నూబి, భర్త : రెహమాన్, డి.నెం.8-5-1986, ముస్లింపాలెం, జెండా చెట్టు దగ్గర, పెదకాకాని పోస్టు & మండలం, గుంటూరు-522 509.	53.60
2	ఎసిబి ఉప్పలపాడు	39792042268	మన్నే వెంకట సుబ్బమ్మ, భర్త : సత్యనారాయణ (లేటు), డోర్.నెం.7-3, ఉప్పలపాడు పోస్టు, పెదకాకాని మండలం, గుంటూరు జిల్లా-522 509.	20.00
3	తాడికొండ టౌన్	39651966112	కుమారి కొయ్యలమూడి, భర్త : సుధాకర్, ఇంటి నెం.20-70, లైబ్రరి సెంటర్, పరిమిరోడ్ దగ్గర, తాడికొండ, గుంటూరు-522 236.	27.80
4	ఎసిబి ధరణికోట	39708670768	జెట్టి అంజమ్మ, భర్త : చక్రపాణి, డి.నెం.9-47, ముత్యాలమ్మ గుడి దగ్గర, అమరావతి మండలం, గుంటూరు జిల్లా-522 020.	27.70

తేది : 05-02-2024, ప్రదేశం : గుంటూరు
సం/-అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ IDFC FIRST Bank
(గతంలో ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌గా పేర్కొనబడింది) సిఐఎన్ నం.: L65110TN2014PLC097792
నమోదిత కార్యాలయం: కెఆర్‌ఎం టవర్స్, 7వ అంతస్తు, హర్రింగ్టన్ రోడ్, చెట్‌పట్, చెన్నై-600031. టెలీ: +91 44 4564 4000 ఫ్యాక్స్: +91 44 4564 4022.

అనుబంధం-IV-A [రూల్ 8 (6) మరియు 9(1) కు నిబంధన చూచుట] స్థిరాస్తుల విక్రయం కొరకు అమ్మకం నోటీసు

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) మరియు 9(1)కు నిబంధనతో చదువుతూ, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సేట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం విక్రయ నోటీసు.
ఇందుమూలంగా సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు నోటీసు ఇవ్వడమేమనగా కాలం (ii) ప్రకారం సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా పెట్టబడిన/చార్జ్ చేయబడిన దిగువ వివరించిన స్థిరాస్తిని కాలం (iii) ప్రకారం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్‌గా పేర్కొనబడిన దీని అధీకృత అధికారి ద్వారా స్వాధీనపరచుకొని, కాలం (i) ప్రకారం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌గా పేర్కొనబడింది) కి బకాయి ఉన్న రుణగ్రహీత(లు) మరియు సహ రుణగ్రహీత(లు) నుండి బకాయి మొత్తం తిరిగి రాబట్టుకునేందుకు "ఏది ఎక్కడ ఉందో" "ఆ పద్ధతి ప్రకారం" మరియు "ఏది ఏమైనా ఆ పద్ధతి ప్రకారంగా" 23 ఫిబ్రవరి, 2024న విక్రయించడం జరుగుతుంది.
అమ్మకం యొక్క వివరణాత్మక షరతులు మరియు నియమముల కొరకు, దయచేసి ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ అందించిన వెబ్‌సైట్ లింకును www.idfcfirstbank.com చూడగలరు.

క్ర. సం	(i) డిమాండ్ నోటీసు మొత్తం	(ii) రుణగ్రహీత(లు) మరియు సహ రుణగ్రహీత(లు)	(iii) ఆస్తి చిరునామా	(iv) రిజర్వు ధర మొత్తం	(v) ఇఎమ్‌డి మొత్తం	(vi) వేలం తేది మరియు మొత్తం	(vii) ఇఎమ్‌డి వేలం తేది మరియు సమయం	(viii) ఆస్తి తనిఖీ తేది	(ix) అధీకృత అధికారి పేరు మరియు మొబైల్ నంబరు
1	ఐఎన్‌ఆర్ 1,13,02,236/ - డిమాండ్ నోటీసు తేది : 06-జూన్-2022 ఐఎన్‌ఆర్ 47,38,578.18/ - డిమాండ్ నోటీసు తేది : 17-ఏప్రిల్-2023	మెసెర్స్. అమరావతి సూపర్ మార్కెట్, ముప్పళ్ల అనిల్ కుమార్, ముప్పళ్ల వేణుమాధవి, భావన స్వరూపరాణి మరియు భావన శ్రీనివాసరావు మెసెర్స్ అమరావతి ఫ్యాషన్ షాపింగ్ మాల్, ముప్పళ్ల అనిల్ కుమార్, ముప్పళ్ల వేణు మాధవి, భావన స్వరూపరాణి మరియు భావన శ్రీనివాసరావు	1. ఆంధ్రప్రదేశ్, గుంటూరు జిల్లా, దుగ్గిరాల సబ్ రిజిస్ట్రీ, హోఫ్ సేట గ్రామ పంచాయతీ, కొలకూరు గ్రామం యొక్క మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ రెసిడెన్షియల్ స్థలం డో.నం.323 పరిధిలో ఎసి. 0.05 సెంట్లు లేదా 2420 చ.గ.లు. మరియు హద్దులు : తూర్పు : ఉమ్మడి పాసేజ్ మొదలైనవి., పడమర : వల్లూరు శ్రీనివాసరావు స్థలం మొదలైనవి, ఉత్తరం : సోమరోతు వీరయ్య స్థలం మొదలైనవి మరియు దక్షిణం : ఇరిగేషన్ కెనాల్. 2. ఆంధ్రప్రదేశ్, గుంటూరు జిల్లా, దుగ్గిరాల సబ్ రిజిస్ట్రీ, హోఫ్ పేట గ్రామ పంచాయతీ, కొలకూరు గ్రామం యొక్క మొత్తం ముక్క మరియు పార్శిల్ రెసిడెన్షియల్ స్థలం డో.నం.323 పరిధిలో 115.5 చ.గ.లు. (96.57 చ.మీ.లు.) మరియు హద్దులు : తూర్పు : నల్లూరి భిక్షపతి స్థలం, పడమర : సోమరోతు వీరయ్య స్థలం, ఉత్తరం : గుంటూరు రోడ్డు మరియు దక్షిణం : భావన స్వరూపరాణి స్థలం.	INR 1,43,76,285/-	INR 14,37,628.5/-	23rd February 2024 11.00 AM to 1.00 PM	22nd February 2024 10.00 AM to 5.00 PM	16th February 2024 1:00 PM To 4:00 PM	పేరు : ఎన్.రాజేందర్, మొబైల్- 8093772119, పేరు : సుదీప్ సిన్హా, మొబైల్ - 9833455452

నిరాకరణ : పేర్కొన్న నోటీసు స్థిరాస్తిని విక్రయించడం కొరకు మాత్రమే జారీ చేయబడిందని మరియు ప్రస్తుత స్థిరాస్తి వద్ద చరాస్తులు ఏవైనా ఉంటే, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌కి విక్రయించే హక్కులు లేదని దయచేసి గమనించగలరు.
సం/- అధీకృత అధికారి ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌గా పేర్కొనబడింది)
తేది: 06.02.2024

HFS Hiranandani Financial Services
హీరానందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్
రిజిస్టర్డు ఆఫీసు: 514, దలామల్ టవర్స్, 211 ఫ్రీ ప్రెస్ జర్నల్ మార్గ్, నారిమన్ పాయింట్, ముంబయి-400 021, మహారాష్ట్ర.
కార్పొరేట్ ఆఫీసు: 9వ అంతస్తు, సిగ్మా టవర్స్, హీరానందని బిజినెస్ పార్క్, టెక్నాలజీ స్ట్రీట్, పొవాయి, ముంబయి-400 076, మహారాష్ట్ర.
ఇ-మెయిల్: wecare@hfs.in, వెబ్‌సైట్: www.hfs.in టెలి నం.: (022) 2576 3623, సిఐఎన్ నం.: U65999MH201 7PTC291 060

అనుబంధం-4, స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, క్రింది సంకతందారు హీరానందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ (ఇందు తదుపరి "హెచ్‌ఎఫ్‌ఎస్"గా పేర్కొనబడును) యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, అధీకృత అధికారి చేత డిమాండ్ నోటీసు(లు) జారీచేసి, సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా ఇందు దిగువ పేర్కొనబడిన రుణగ్రహీత(లు)/ హామీదారు(లు)ను కోరబడినది. రుణగ్రహీత మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీత(లు)/ హామీదారు(లు) మరియు సర్వ జనులను ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ ఎన్ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 రూల్ 8తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇందు దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనంచేసుకున్నారు. సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలపై రుణగ్రహీతలు శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది. ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది హెచ్‌ఎఫ్‌ఎస్ కు ఇందు దిగువ పేర్కొన్నట్లుగా మొత్తాలను దానిపై వడ్డీతోసహా చెల్లించుటకులోబడి ఉంటుంది.

క్ర. సం.	రుణ ఖాతా నం.& రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత పేరు/ చిరునామా	సెక్యూర్డ్ అసెట్స్/ తాకట్టు ఆస్తి వివరణ	డిమాండ్ నోటీసు & మొత్తాలు	స్వాధీనతా తేది
1	లోన్ ఎక్స్పోజర్ అండర్ కస్టమర్ ఐడి 8413, ఎల్ఏఎన్: 4375022101001899 & 4375022101010721, 1. వడ్లమూడి డైరీ ఫారం (రుణగ్రహీత), 2. శ్రీ వడ్లమూరి శివ ఆదినారాయణ (సహ-రుణగ్రహీత), 3. శ్రీమతి వడ్లమూరి సుజాతా (సహ-రుణగ్రహీత), చిరునామా: (క్ర.సం.1,2,3ల కొరకు అదేవిధంగా): డోర్ నం.524-3 మెయిన్ రోడ్, అమర కాలేజీ, సంటిక్రుజ్ ఫ్యాక్టరీ దగ్గర, సత్తులూరు, నాదెండల, గుంటూరు, ఆం.ప్ర.-522 549; మరియు: (క్ర.సం.1,2,3ల కొరకు అదేవిధంగా): డోర్ నం.3-49 మెయిన్ రోడ్, జొన్నలగడ్డ గ్రామం, నరసారావుపేట, మండలం: గుంటూరు, ఆం.ప్ర.-522 601; మరియు: (క్ర.సం.1,2,3ల కొరకు అదేవిధంగా): డోర్ నం.220/ఎ, జొన్నలగడ్డ గ్రామం& గ్రామ పంచాయతి, నర్సారావుపేట మండలం, గుంటూరు జిల్లా, బొడ్డురాయి దగ్గర, గుంటూరు-522 601, ఆం.ప్ర.;	గుంటూరు జిల్లా, నర్సారావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, నర్సారావుపేట సబ్-డిస్ట్రిక్ట్, నర్సారావుపేట మండలం, జొన్నలగడ్డ గ్రామపంచాయతి ఏరియా, జొన్నలగడ్డ గ్రామం రెసిడెన్షియల్ బిల్డింగ్ అందు ప్రస్తుత & భవిష్యత్ భవనాలు రెండూనూ వద్దగల ఆర్.సి.సి.రూఫ్ గ్రౌండ్ ఫ్లోర్ యొక్క 123చ.గ.ల విస్తీర్ణంతో కవరుచేయబడిన డోర్ నం. 20/ఎ యొక్క మొత్తం భాగం. సరిహద్దులు: తూర్పు: గుర్రం కోటేశ్వర రావు 40.5అ.ల చెందిన సైటు; దక్షిణం: వెండర్‌కు చెందిన ఇల్లు 27.0అ.లు, పడమర: వెండర్‌చే వదిలిన బజారు; ఉత్తరం: వెండర్‌చే వదిలిన 4అ.ల వెడల్పు బజారు, 28.0అ.లు.;	02.11.2023 & రూ. 20,01,425/- (రూపాయలు ఇరువై లక్షల ఒక వెయ్యి నాలుగు వందల ఇరువై ఐదు మాత్రమే)	03.02.2024

తేది: 06.02.2024, ప్రదేశం: గుంటూరు, ఆం.ప్ర.
సం/- అధీకృత అధికారి, హీరానందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్.

వైఎస్ అవినాష్ రెడ్డి బెయిల్ రద్దు పిటిషన్‌పై విచారణ వాయిదా

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో అవినాష్ రెడ్డి బెయిల్ రద్దు పిటిషన్‌పై విచారణ వాయిదా పడింది. ఏప్రిల్ మూడో వారంలో కేసు తుది వాదనలు వింటామని జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాతో కూడిన ధర్మాసనం పేర్కొంది. ఏప్రిల్ 22 నుంచి ప్రారంభమయ్యే వారంలో నాన్ మిస్లేనియస్ డే రోజు జాబితా చేయాలని రిజిస్ట్రీకి ధర్మాసనం ఆదేశించింది. కేసు డైరీ మొత్తాన్ని కోర్టు ముందుంచాలని ధర్మాసనం ఆదేశించింది. కేసు డైరీ 60 భాగాలుగా ఉందని ధర్మాసనానికి సిబిఐ తరపున న్యాయవాది తెలిపారు. డిజిటల్ రూపంలోకి మార్చి ఇ-కేసు డైరీ దాఖలు చేయాలని ధర్మాసనం ఆదేశించింది.

నీరున్న గొయ్యిలో పడి ఆరుగురు మృతి

కాన్పూర్ దెహాత్ (ఉత్తరప్రదేశ్) : ఉత్తరప్రదేశ్‌లో ఘోర ప్రమాదం జరిగింది. సోమవారం తెల్లవారుజామున ఉత్తరప్రదేశ్ రాష్ట్రం కాన్పూర్ దెహాత్ జిల్లా సికంద్రా పోలీస్ స్టేషన్ పరిధిలోని జగన్నాథ్ పూర్ గ్రామ సమీపంలో వర్షం కురుస్తుండగా, వేగంగా వెళుతున్న కారు అదుపుతప్పి నీరున్న గొయ్యిలో పడిపోయింది. ఈ ప్రమాదంలో ఆరుగురు మరణించారు. కారులో ఉన్న ఇద్దరు చిన్నారులు తీవ్రంగా గాయపడినట్లు స్థానిక పోలీసులు వెల్లడించారు. జెసిబి సహాయంతో కారును పోలీసులు బయటకు తీశారు. ఇక, ప్రమాదంలో గాయపడిన ఇద్దరు చిన్నారులను స్థానిక ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

ఎలాంటి సిఫార్సు అందలేదు

- రాజ్యసభలో ఫగ్గన్ సింగ్ కులస్తే

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

వైజాగ్ స్టీల్ ప్లాంటు ఇనుప ఖనిజం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి గనుల మంత్రిత్వశాఖకు ఎలాంటి సిఫార్సు అందలేదని కేంద్ర ఉక్కుశాఖ మంత్రి ఫగ్గన్ సింగ్ కులస్తే తెలిపారు. సోమవారం రాజ్యసభలో టిడిపి ఎంపి కనకమేడల రవీంద్ర కుమార్ అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. గనులు, ఖనిజాల (అభివృద్ధి, నియంత్రణ) చట్టంలోని సెక్షన్ 17ఎ (2ఎ) కింద ఇనుప ఖనిజం నిక్షేపాల రిజర్వేషన్ కోసం రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (ఆర్ఐఎన్ఎల్), ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి అభ్యర్థనలు చేసిందని మంత్రి తెలిపారు. అయితే, రాష్ట్ర ప్రభుత్వం నుండి గనుల మంత్రిత్వ శాఖకు ఎలాంటి సిఫార్సు అందలేదని అన్నారు.

ఇంటి వద్దకే సంక్షేమం

(మొదటి పేజీ తరువాయి)

రూ.1,977 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ జమచేశామని పేర్కొన్నారు. పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు నవరత్నాల ద్వారా తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఉపాధి, విద్య, ఉద్యోగం, పారిశ్రామికాభివృద్ధిలో పురోగతి సాధించామని వివరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా విద్యారంగానికి ప్రాధాన్యత ఇచ్చామని, ఈ రంగంలో ప్రవేశపెట్టిన పథకాల కోసం రూ.73,417 కోట్లు ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టిన అనేక పథకాల వల్ల విద్యలో గణనీయమైన వృద్ధిని సాధించామని పేర్కొన్నారు. పాఠశాలల్లో సదుపాయాలకు రూ.7,163 కోట్లతో ఆధునీకరణ కార్యక్రమాలు చేపట్టామని వివరించారు. హార్టీకల్చర్ సాగును పెంచుతున్నామని, పండ్ల ఉత్పత్తిలో మెరుగైన స్థానానికి చేరుకున్నామని వివరించారు. ఆయిల్‌పామ్, బొప్పాయి. నిమ్మ, కొబ్బరి, కోకో, టమోటా, మిర్చి ఉత్పాదనలో రాష్ట్రం దేశంలో మొదటి స్థానంలో ఉందని వివరించారు. మామిడి, కమల, జీడిపప్పులో రెండోస్థానంలో ఉందని వివరించారు. ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేసిన తరువాత అద్దె వ్యవస్థ ద్వారా 880 బస్సులను ప్రవేశపెట్టామని వివరించారు. పట్టణాల్లో 2000 ఎంఎల్‌డి నీటిని అందిస్తున్నామని వివరించారు. నగరాలను అభివృద్ధి చేయాలనే కేంద్ర ప్రభుత్వ రోడ్‌మ్యాప్‌లో భాగంగా విశాఖపట్నాన్ని గ్రోత్‌హబ్‌గా మార్చామని వివరించారు. విద్యుత్ రంగంలో పంపిణీ సంస్థలకు ఇప్పటి వరకు రూ.48,175 కోట్ల సబ్సిడీ ఇచ్చిందని తెలిపారు. రాష్ట్ర ప్రజలకు ప్రత్యక్ష, పరోక్ష నగదు బదిలీ పథకాల ద్వారా రూ.4,21,094 కోట్లను అందించామని పేర్కొన్నారు. 7000 మెగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తి కోసం సెకీతో ఒప్పందం చేసుకున్నట్లు తెలిపారు. మైనార్టీల కోసం కల్యాణమస్తు, షాదీతోఫా వంటి పథకాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ, ఆరోగ్య ఆసరా కింద రూ.1366 కోట్లు ఇస్తున్నామని వివరించారు. వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామని చెప్పారు. 53 లక్షల మంది రైతులు 33,300 కోట్లు నేరుగా లబ్ధిపొందారని వివరించారు. 56 నెలల్లో రూ.13.11 లక్షల కోట్ల పెట్టుబడుల ఏర్పాటుకు ఒప్పందాలు చేసుకున్నామని, 311 మెగా పరిశ్రమలు స్థాపించామని తెలిపారు.

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నారు. మేయర్ ఎన్నికల్లో ఓటు వేసిన ఆప్, కాంగ్రెస్‌లకు చెందిన ఎనిమిది మంది కౌన్సిలర్ల బ్యాలెట్ పత్రాలను ప్రిసైడింగ్ అధికారి తారుమారు చేసి వాటిని చెల్లవని ప్రకటించారు. తద్వారా కుల్దీప్‌పై బిజెపి అభ్యర్థి మనోజ్ సోంకర్ విజయం సాధించినట్లు ప్రకటించారు. ఈ ఎన్నికపై స్టే ఇవ్వాలని కుల్దీప్ ముందుగా హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు నిరాకరించడంతో సుప్రీంకోర్టులో పిటీషన్ వేశారు. దీనిని విచారించిన చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ జెబి పర్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. మేయర్ ఎన్నికకు సంబంధించిన రికార్డులు, బ్యాలెట్లు, వీడియోగ్రఫీలను పంజాబ్-హర్యానా హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ వద్ద భద్రపరచాలని చండీగఢ్ డిప్యూటీ కమిషనర్‌ను ధర్మాసనం ఆదేశించింది.

పన్నుల్లో వాటా పంపిణీలో

బిజెపియేతర రాష్ట్రాలపై వివక్ష

- లోక్‌సభలో కాంగ్రెస్ పక్షనేత అధిర్‌రంజన్ చౌదరి
- వివక్ష అబద్ధం : నిర్మలా సీతారామన్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

'పన్నుల వాటా, రాష్ట్రాల మధ్య పంపిణీ'పై కాంగ్రెస్ లోక్‌సభ పక్షనేత అధిర్ రంజన్ చౌదరి, కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ మధ్య మాటల యుద్ధం చోటుచేసుకుంది. సోమవారం లోక్‌సభలో చర్చ సందర్భంగా బిజెపేతర ప్రభుత్వాల పట్ల.. మరీ ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలకు బకాయిలు, కేటాయింపుల విషయంలో 'వివక్ష' చూపుతున్నారంటూ అధీర్ రంజన్ చౌదరి విమర్శించారు. అధిర్ మాటల్లో ఎంతమాత్రం వాస్తవం లేదని నిర్మలా సీతారామన్ అన్నారు. 'పన్నుల వాటా, రాష్ట్రాల మధ్య పంపిణీ ఫైనాన్స్ కమిషన్ సిఫార్సులకు అనుగుణంగానే ఉంటాయి. రాష్ట్రానికి ఒక రకంగా నిబంధనలు మార్చే హక్కు నాకు లేదు. కొన్ని రాష్ట్రాలు రాజకీయ రంగు పులుముతూ ఆయా రాష్ట్రాల పట్ల వివక్ష కనబరుస్తున్నామని

ఆరోపించడం సరికాదు' అని నిర్మలా సీతారామన్ వివరణ ఇచ్చారు.

అధిర్ రంజన్ జోక్యం చేసుకుంటూ.. బిజెపియేతర పార్టీలు పాలిస్తున్న రాష్ట్రాల్లో కేంద్రం నుంచి రావాల్సిన బకాయిలు పెద్ద మొత్తంలో పెండింగ్‌లో ఉన్నాయన్నారు. దీనికి కర్ణాటకే ఉదాహరణ అని చెప్పారు. అక్కడ బిజెపి అధికారంలో ఉన్నంత వరకు ఎప్పటికప్పుడు జిఎస్‌టి చెల్లింపులు చేసేవారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుంచి ఆ ప్రస్తావనే లేదని విమర్శించారు. 2024 మధ్యంతర బడ్జెట్లోనూ కేంద్రం వివక్ష చూపించిందని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. నిధులు విడుదల చేయకపోవడంతో 15వ ఆర్థిక సంఘం కింద ఆ రాష్ట్రానికి రూ.11 వేల కోట్లకు పైగా నష్టం వాటిల్లినట్లు సభకు వివరించారు. దీనిపై నిర్మలా సీతారామన్ స్పందిస్తూ, ఎస్‌జిఎస్‌టి 100 శాతం రాష్ట్రాలకు వెళుతుందని, ఇది ఆటోమేటిక్ నిబంధన అని చెప్పారు. ఐజిఎస్‌టి అనేది అంతర్‌రాష్ట్ర పేమెంట్లనీ, పీరియాడికల్‌గా సమీక్ష ఉంటుందని చెప్పారు. సిజిఎస్‌టి అనేది ఫైనాన్స్ కమిషన్ డివైడ్ చేస్తుందన్నారు. తనంత తాను ఇష్టానుసారంగా ఎలాంటి మార్పులు, చేర్పులు చేయడానికి కుదరదని, ఒక రాష్ట్రాన్ని ఇష్టపడటం, మరో రాష్ట్రానికి వ్యతిరేకంగా వ్యవహరించడం తమ పార్టీ రాజకీయాలకు కూడా విరుద్ధమని చెప్పారు. 'ఫైనాన్స్ కమిషన్ చెప్పకుండా నేను చేయడానికి ఏమీ లేదు. దయచేసి నేను ఏదో వివక్ష చూపుతున్నానని ఊహించుకోవద్దు. ఫైనాన్స్ కమిషన్‌తో మాట్లాడండి' అంటూ నిర్మలా సీతారామన్ తన చర్చను ముగించారు.

ఊకదంపుడు విమర్శలే

- ఇడి, సిబిఐతో రాజకీయ కక్ష సాధింపులపై నోరు మెదపని ప్రధాని

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై సమాధానం ఇవ్వాల్సిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, రాజకీయ ప్రసంగమే చేశారు. ఈ ఐదేళ్లలో తానేం చేశానో చెప్పడం కంటే, ప్రతిపక్షాలపై విమర్శలకే అధిక ప్రాధాన్యత ఇచ్చారు. ఊకదంపుడు విమర్శలతో ప్రసంగమంతా సాగింది. ఇడి, సిబిఐతో రాజకీయ కక్ష సాధింపులపై నోరు మెదపని ప్రధాని మోడీ, ప్రతిపక్షాలపై నోరు పారేసుకున్నారు. జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీపైనా చౌకబారు విమర్శలతో రెచ్చిపోయారు.

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై నరేంద్ర మోడీ సోమవారం సమాధానం ఇచ్చారు.

దేశంలో నాలుగు వ్యవస్థలు పటిష్టంగా ఉన్నప్పుడే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందని ప్రధాని అన్నారు. తమ ప్రభుత్వంపై పదే పదే ఆరోపణలు చేయడమే ప్రతిపక్షాలు పనిగా పెట్టుకున్నాయని, ఎన్నికల్లో ఓటమి కోసమే ప్రతిపక్షాలు తీవ్రంగా కష్టపడుతున్నాయని అన్నారు. ప్రతిపక్షాల దుస్థితికి కాంగ్రెస్సే కారణమని అన్నారు. మైనారిటీలంటూ ఎంతకాలం విభజన రాజకీయాలు చేస్తారని ప్రశ్నించారు. తోటి ప్రతిపక్షాలను కాంగ్రెస్ ఎదగనీయలేదని, కాంగ్రెస్ తీరు దేశానికి, ప్రజాస్వామ్యానికి నష్టమని అన్నారు. ప్రాంతీయ జనాభా ఆధారంగా మైనారిటీ నిర్వచనం మారవచ్చని నొక్కి చెప్పిన ఆయన.. మత్స్యకారులు, జంతువుల కాపరులు, రైతులు, మహిళలు మైనారిటీలు కారా? అని ప్రశ్నించారు. విభజించు పాలించు పక్కనపెట్టేసి.. అందరినీ కలుపుకుపోయే పాలనపై దృష్టి పెట్టాలని ప్రతిపక్షాలను కోరారు. విభజనల గురించి ఎంతకాలం ఆలోచిస్తారు? సమాజాన్ని విడదీస్తూ ఇంకెంతకాలం ఉంటారు? అని ప్రశ్నించారు. ఒకే ప్రొడక్టును పదే పదే లాంచ్ చేసి చివరికి తన దుకాణానికి తాళం వేసే దుస్థితికి కాంగ్రెస్ పార్టీ చేరుకుందని అన్నారు.

వంద రోజుల్లో మూడోసారి ఎన్‌డియే అధికారంలోకి రాబోతోందని ధీమా వ్యక్తం చేశారు. అబ్ కీ బార్ మోడీ సర్కార్ అని ఖర్గే కూడా అంటున్నారని నవ్వుతూ చెప్పారు. బిజెపికి 370కు పైగా సీట్లు వస్తాయని, ఎన్‌డియేకు 400కు పైనే సీట్లు వస్తాయన్నారు. ప్రతిపక్షాలు ఈసారి కూడా ప్రతిపక్షంలోనే ఉంటాయని అన్నారు. ప్రతిపక్షంలో ఉండటం కాంగ్రెస్ నేతలకు అలవాటైందని విమర్శించారు. కుటుంబ రాజకీయాలకు కాంగ్రెస్ పరాకాష్ట అని అన్నారు. దేశానికి బలమైన ప్రతిపక్షం అవసరమన్నారు. మహిళలు, యువత, పేదలు, రైతుల అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యమని అన్నారు. ఆర్థిక వ్యవస్థ 5వ స్థానానికి చేరుకుందని అన్నారు. బిజెపి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తరువాతే దేశంలో యువతకు ఉపాధి అవకాశాలు ఎక్కువయ్యాయని అన్నారు. ఇండియా ఫోరం అలైన్‌మెంట్ దెబ్బతిన్నదని, అందులో ఒకరిపై ఒకరికి నమ్మకం లేదని పేర్కొన్నారు. అలాంటప్పుడు దేశ ప్రజలు ఆయా పార్టీలను ఎలా నమ్ముతారని ప్రశ్నించారు.

ప్రభుత్వరంగ సంస్థల్ని నాశనం చేస్తున్నారు

- మోడీ ప్రభుత్వంపై రాహుల్

రాంచీ : ప్రభుత్వ రంగ సంస్థల్ని మోడీ ప్రభుత్వం నెమ్మదిగా నాశనం చేస్తోందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ విమర్శించారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ్ యాత్ర రాంచీకి చేరుకుంది. సోమవారం రాంచీలో జరిగిన బహిరంగ సభలో రాహుల్ మాట్లాడుతూ.. 'నరేంద్ర మోడీ ప్రభుత్వం నెమ్మదిగా ప్రభుత్వ రంగ సంస్థల్ని నాశనం చేస్తోంది. హెవీ ఇంజనీరింగ్ కార్పొరేషన్ (హెచ్‌ఇసి) పనిచేయకూడదని కేంద్రప్రభుత్వం కోరుకుంటోంది. రాబోయే రోజుల్లో హెచ్‌ఇసి పేరు స్థానంలో అదానీ నేమ్ ప్లేట్‌ను పెడతారు. దాన్ని ప్రయివేటీకరించాలనుకుంటున్నారు. నేను ఎక్కడికి వెళ్లినా పిఎస్‌యుకి చెందిన వ్యక్తులు పోస్టర్లు చేతుల్లో పట్టుకుని నిలబడడం చూస్తున్నాను. బిహెచ్‌ఇఎల్, హెచ్‌ఎఎల్, లేదా హెచ్‌ఇసి అన్నీ అదానీకి అప్పగించబడుతున్నాయి. ఇలాంటి వాటిని కాంగ్రెస్ ఎప్పటికీ అనుమతించదు. అదానీకి ఇలాంటి ఉచిత బహుమతులు లభించవు' అని ఆయన అన్నారు. అసెంబ్లీలో బలపరీక్షలో నెగ్గిన చంపయీ సోరెన్ ప్రభుత్వానికి రాహుల్ అభినందనలు తెలిపారు.

పశ్చిమాసియా అంతటా దాడులు

- యెమెన్ పోర్టు సిటీ ధ్వంసం
- 30 మంది మృతి
- ఐరాస నియమావళికి విరుద్ధం
- అమెరికా, బ్రిటన్ దాడులపై ఇరాన్, చైనా

సనా: పాలస్తీనాపై యూదు దురాక్రమణదారుల దాడులు ఇప్పుడు పశ్చిమాసియా అంతటికీ విస్తరిస్తున్నాయి. యూదు దురహంకార ఇజ్రాయిల్‌కు ఆయుధాలు, డబ్బు ఇస్తూ యుద్ధాన్ని ఎగదోస్తున్న అమెరికా, బ్రిటన్‌లు దీనిని పశ్చిమాసియా ప్రాంత యుద్ధంగా మార్చాలని చూస్తున్నాయి. గత కొద్ది రోజులుగా ఇరాక్, సిరియా, యెమెన్‌లపై దాడులు చేస్తున్న అమెరికా, బ్రిటన్ ఇప్పుడు వాటిని మరింత తీవ్రతరం చేశాయి. యెమెన్ రాజధాని సనాలోని పోర్టు సిటీపై ఆదివారం రాత్రి పెద్దయెత్తున బాంబుల వర్షం కురిపించాయి. ఏడు ప్రదేశాల్లోని 85 కేంద్రాలపై దాడులు చేశాయి. ఈ దాడుల్లో 30 మంది చనిపోయారు. సిరియాలోని 4 ఇరాక్‌లోని ఇస్లామిక్ రివల్యూషనరీగా కోస్ట్‌గార్డు (ఇరాన్ ఆర్మీ) స్థావరాలపై దాడి చేసినట్లు అమెరికన్ సెంట్రల్ కమాండ్ తెలిపింది. గత వారం ఇరాన్ అనుకూల మిలీషియా గ్రూపులు జోర్డాన్‌లోని అమెరికన్ టవర్-22పై జరిగిన దాడిలో ముగ్గురు అమెరికన్ సైనికులు చనిపోగా 40 మంది దాకా గాయపడ్డారు. దీనిని సాకుగా చూపి అమెరికా అన్ని అంతర్జాతీయ నియమాలను తుంగలో తొక్కి పెద్దయెత్తున వైమానిక దాడులకు తెగబడింది. అమెరికా, బ్రిటన్ చర్యను ఇరాన్, చైనా, రష్యా తీవ్రంగా వ్యతిరేకించాయి. ఇవి ఐరాస నియమావళికి విరుద్ధమని వ్యాఖ్యానించాయి. సంక్షోభ కేంద్ర బిందువు నుండి ప్రజల దృష్టిని మళ్లించే వికృత ప్రయత్నంగా ఇరాన్ పేర్కొంది.

ఇదిలా వుండగా గాజాపై ఇజ్రాయిల్ ఏకపక్షంగా సాగిస్తున్న యుద్ధం అయిదో నెలలోకి ప్రవేశించింది. రఫా ప్రాంతంపై పెద్దయెత్తున దాడులకు ఇజ్రాయిల్ తెగబడుతోంది. ఇజ్రాయిల్ సృష్టిస్తున్న మారణ హోమానికి ఇంతవరకు 27, 478 మంది పాలస్తీనీయులు చనిపోయారు. ఇప్పుడు ఈ దాడులు పాలస్తీనాకే పరిమితం కాలేదు. ఇతర అరబ్ దేశాలకు కూడా పాకాయి.

కాల్పుల విరమణ తక్షణమే ప్రకటించాలని ప్రపంచ దేశాలు ఒత్తిడి తెస్తున్నా అమెరికా, బ్రిటన్ ఖాతరు చేయడం లేదు. కాల్పుల విరమణకు సంబంధించి ఇజ్రాయిల్, హమాస్ మధ్య ఒక ఒప్పందం సాధించేందుకు అంతర్జాతీయ దౌత్యాధికారులు యత్నాలను ముమ్మరం చేశారు. పారిస్‌లో జరిగిన సమావేశంలో ఈ విషయమై చర్చలు జరుగుతున్నట్లు తెలిసింది. కాల్పుల విరమణ ఒప్పంద ప్రతిపాదనల్లో అస్పష్టమైన అంశాలే ఎక్కువగా ఉన్నాయని, కాబట్టి దీనిని క్షుణ్ణంగా పరిశీలించాకే తమ వైఖరిని తెలియజేస్తామని హమాస్ తెలిపింది.

అధికారంలోకొస్తే పించను పెంపు

(మొదటి పేజీ తరువాయి)

విమర్శించారు. వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలోని పరిశ్రమలను తరిమేసిందని, విశాఖను క్రైం, గంజాయి క్యాపిటల్‌గా మార్చిందని విమర్శించారు. ముఖ్యమంత్రి తన సలహాదారులకు, సాక్షి పత్రికకు, రుషికొండ ప్యాలెస్‌కు రూ.2,200 కోట్లు ఖర్చు పెట్టారని, ఈ ఐదేళ్లలో ఉత్తరాంధ్ర ఇరిగేషన్ ప్రాజెక్టులకు నిధులు ఖర్చు చేయలేదని దుయ్యబట్టారు. తాము అధికారంలోకి వస్తే రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలతో పాటు అభివృద్ధికి పరుగులు పెట్టిస్తానన్నారు. పోలవరం, చింతలపూడి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని, పామాయిల్‌కు ప్రోత్సాహకాలు, ఆక్వాకు రూపాయిన్నరకే విద్యుత్ ఇస్తామని హామీ ఇచ్చారు. వైసిపి ఫ్యాన్ మూడు రెక్కలను రాష్ట్రంలోని మూడు ప్రాంతాల ప్రజలు చిత్తు చేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.

హెలిప్యాడ్ వద్ద కలకలం

చింతలపూడిలో చంద్రబాబు సభ ప్రారంభానికి ముందు హెలిప్యాడ్ వద్ద కొద్దిసేపు కలకలం నెలకొంది. చంద్రబాబు హెలికాప్టర్ ల్యాండ్ అయ్యే ప్రాంతంలో బాంబ్‌స్క్వాడ్ తనిఖీలు చేపట్టగా బజర్ మోగింది. దీంతో, అప్రమత్తమై అక్కడ తవ్వగా చిన్నపాటి ఇనుప ముక్క బయటపడింది. దీంతో, అంతా ఊపిరి పీల్చుకున్నారు.

ఓట్ల కోసం శ్రీరాముడి పేరు దుర్వినియోగం

(మొదటి పేజీ తరువాయి)

ఉద్యోగాలు కూడా కల్పించలేదని విమర్శించారు. సోమవారం లోక్‌సభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చలో సిపిఎం తరపున ఎఎం ఆరిఫ్ మాట్లాడారు. ఈ తీర్మానం పట్ల తాను భిన్నాభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నానని అన్నారు. నూతన పార్లమెంటు భవనం ప్రారంభోత్సవానికి రాష్ట్రపతిని ఆహ్వానించలేదని, ఇది రాజ్యాంగానికి విరుద్ధమని అన్నారు. రామమందిర నిర్మాణం శతాబ్దాల ఆకాంక్షల నెరవేర్చడంగా ప్రసంగంలో పొందుపరిచిన అంశాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. 'రాజ్యాంగం అమల్లోకి వచ్చిన 1950 జనవరి 26న భారతదేశ 'ప్రాణ ప్రతిష్ట' జరిగిందని నమ్ముతారు. లౌకిక దేశమైన భారత్‌ను పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ మాదిరి మత దేశంగా మార్చే ప్రయత్నం జరుగుతోంది. దేశ స్వాతంత్య్రం కోసం వేలాది మంది ప్రాణత్యాగం చేశారు. వారెవ్వరూ ఇలాంటి మత రాజ్యాన్ని అనుమతించలేదు' అని పేర్కొన్నారు. సామాన్య ప్రజల ఆకాంక్షలను తీర్చే విజనే ఈ ప్రభుత్వానికి ఉందా? అని ప్రశ్నించారు. బ్రిటీష్ వారు విభజించు పాలించు వలే, ప్రభుత్వం భాష ప్రాతిపదికన విభజిస్తుందని, హిందీని రుద్దుతుందని విమర్శించారు. కీలకమైన బిల్లులను చర్చ లేకుండా ఆమోదిస్తుందని, అందుకు ప్రతిపక్ష సభ్యులను సస్పెండ్ చేస్తుందని దుయ్యబట్టారు.

'ఈ ప్రభుత్వ హయాంలోనే గ్లోబల్ హంగర్ ఇండెక్స్‌లో భారత్ 107వ స్థానం నుంచి 111వ స్థానానికి పడిపోయింది. పదేళ్లలో దేశానికి అన్నదాతలైన వేలాది మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు. 'వెయ్యి కోట్లతో విగ్రహాలు నిర్మిస్తున్నారు కానీ దేశ క్రీడల ఔన్నత్యానికి స్టేడియంలు నిర్మించటం లేదు. కేరళ పట్ల విద్వేషం కారణంగానే రాష్ట్రానికి ఎయిమ్స్‌ను ఇవ్వలేదు' అని ఆరిఫ్ విమర్శించారు.

విశ్వాస పరీక్షలో నెగ్గిన చంపయీ సోరెన్

(మొదటి పేజీ తరువాయి)

చేయలేరని, గిరిజనులను, అమాయకులను లక్ష్యంగా చేసుకోవడమే వారు చేయగలరని చెప్పారు. గిరిజనులు న్యాయమూర్తులుగా, ఐపిఎస్‌లుగా, ఐఎఎస్‌లుగా, నాయకులుగా ఎదగడం వారికి ఇష్టం లేదని అన్నారు. కుతంత్రాలతో విజయం సాధిస్తామని వారు భావిస్తున్నారని, కానీ జార్ఖండ్, గిరిజనులు, దళితులు త్యాగాలు చేసిన రాష్ట్రమని గుర్తు చేశారు.

హేమంత్ భార్యను కలిసిన రాహుల్‌గాంధీ

హేమంత్ సోరెన్ భార్య కల్పనా సోరెన్‌ను కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కలిశారు. రాష్ట్రంలో భారత్ జోడో న్యాయ్ యాత్ర సందర్భంగా ఆమెతో సమావేశమయ్యారు. జెఎంఎం-కాంగ్రెస్ కూటమి బలపరీక్షలో నెగ్గిన తర్వాత రాహుల్‌గాంధీ ఆమెను కలిసినట్లు కాంగ్రెస్ నేత జైరాం రమేష్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.

పార్లమెంటులో ఆంధ్రప్రదేశ్

ప్రొఫెసర్ పోస్టుల్లో రిజర్వేషన్ల రద్దు రాజ్యాంగ విరుద్ధం

- విజయసాయి రెడ్డి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

విశ్వవిద్యాలయాల అధ్యాపక పోస్టుల నియామకాల్లో ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసిలకు కేటాయించిన రిజర్వేషన్‌ను రద్దు చేస్తూ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) జారీ చేసిన మార్గదర్శకాలను వెంటనే ఉపసంహరించుకోవాలని వైసిపి ఎంపి వి విజయసాయి రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఉన్నత విద్యా సంస్థల్లో అధ్యాపక పోస్టుల నియామకాల్లో ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసిలకు రిజర్వు చేసిన ఖాళీలు భర్తీకాని పక్షంలో వాటిని జనరల్ కేటగిరికి మార్చాలని ప్రతిపాదిస్తూ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) విడుదల చేసిన ముసాయిదా మార్గదర్శకాలపై సోమవారం రాజ్యసభ జీరో అవర్‌లో విజయసాయి రెడ్డి మాట్లాడారు. అలాగే టీచర్ క్యాడర్ నియామకాలకు సంబంధించి ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసిలకు రిజర్వు చేసిన పోస్టులను డి-రిజర్వ్ చేయడాన్ని సెంట్రల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ చట్టం 2019 నిరోధిస్తుందని, వీటిని అతిక్రమిస్తూ యుజిసి తాజాగా మార్గదర్శకాలు జారీ చేయడం శోచనీయమని అన్నారు.

ప్రత్యేక హోదా గురించి అడుగుతూనే ఉన్నాం

రాష్ట్రానికి ప్రత్యేక హోదా గురించి అడుగుతూనే ఉన్నామని విజయసాయి రెడ్డి అన్నారు. హేతుబద్ధత లేకుండా అశాస్త్రీయంగా ఆంధ్రప్రదేశ్ విభజనకు పాల్పడిన కాంగ్రెస్ పార్టీని రాష్ట్ర ప్రజలు ఏనాటికీ క్షమించబోరని విమర్శించారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై రాజ్యసభలో జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ.. ప్రత్యేక హోదా అంశాన్ని విభజన బిల్లులో పొందుపరచి పార్లమెంటు ఆమోదం పొందినట్లయితే ఆంధ్రప్రదేశ్‌కు హోదా చట్టబద్ధంగా లభించి ఉండేదన్నారు. ప్రత్యేక హోదా అంశాన్ని ప్రణాళికా సంఘానికి పంపించడం వల్లే హోదా అంశం చట్టబద్ధతను కోల్పోయిందని అన్నారు.

వైసిపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటికి ఎనిమిది సార్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. ప్రధాన మంత్రిని కలిసి ప్రత్యేక హోదా కోసం విజ్ఞప్తి చేశారని, హోంమంత్రిని కలిసిన పన్నెండుసార్లు ఆయన వద్ద ప్రత్యేక హోదా అంశాన్ని ప్రస్తావిస్తూనే వచ్చాని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలోనే కూలిపోతుందని అన్నారు.

రెండు పడవల మీద నడవడం చాలా కష్టం

- టిడిపి ఎంపి గల్లా జయదేవ్

రెండు పడవల మీద నడవడం చాలా కష్టమని టిడిపి ఎంపి గల్లా జయదేవ్ అన్నారు. రాజకీయాల్లో ఉండే వ్యాపారవేత్తలకు వేధింపులు తగవని అన్నారు. సోమవారం నాడిక్కడ లోక్‌సభలో రాష్ట్రపతికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగే చర్చలో ఆయన మాట్లాడారు. రాముడు 14 ఏళ్ల వనవాసం తర్వాత తిరిగొచ్చినట్లు తానూ మళ్లీ రాజకీయాల్లోకి వస్తానని, ఈసారి మరింత బలంగా తిరిగి వస్తానని స్పష్టం చేశారు. రాజకీయాలకు తాత్కాలికంగా మాత్రమే దూరమవుతున్నానని తెలిపారు. రాజకీయాల్లో తాను కొనసాగాలనుకోకపోవడానికి ప్రధాన కారణం రెండు పడవలపై ప్రయాణించదలచుకోకపోవడమేనని, తనకు అనేక పరిమితులు కూడా ఉన్నాయని అన్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో వ్యాపారవేత్తలు రాజకీయాల్లో భాగం కావాలని ప్రోత్సహిస్తారని, మన దేశంలో ఆ పరిస్థితి లేదని అన్నారు. ప్రభుత్వాలకు వ్యతిరేకంగా వ్యాపారవేత్తలైన రాజకీయ నేతలు మాట్లాడితే వారి కంపెనీలపై ప్రతీకార దాడులు జరగడం బాధాకరమన్నారు. చట్టాలకు లోబడి వ్యాపారాలు చేసుకున్నా రాజకీయ కారణాలతో వేధింపులు అధికమవుతున్నాయన్నారు. ప్రస్తుత లోక్‌సభలో 20 శాతం మంది వ్యాపారవేత్తలున్నారని, వారందరిదీ తనలాంటి ఆవేదనేనని తెలిపారు. విభజన హామీలను అమలు చేయాలని, పోలవరం సవరించిన అంచనాలను ఆమోదించాలని డిమాండ్ చేశారు. టిడిపి ప్రభుత్వ హయాంలో 75 శాతం పూర్తయిన పోలవరం.. ఇప్పుడు ఎక్కడ వేసిన గొంగళి అక్కడేనన్న చందంగా తయారైందని గల్లా జయదేవ్ అన్నారు.

విశాఖ ఉక్కు అమ్మకానికి ఇఒఐ జారీ చేయలేదు

- రాజ్యసభలో జ్యోతిరాదిత్య సింధియా

విశాఖపట్నం ఉక్కు కర్మాగారం (ఆర్ఐఎన్ఎల్) అమ్మకానికి ఇఒఐ (ఆసక్తి వ్యక్తీకరణ) జారీ చేయలేదని కేంద్ర ఉక్కుశాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా అన్నారు. సేలం స్టీల్ ప్లాంట్, దుర్గాపూర్ అల్లాయ్ స్టీల్ ప్లాంట్, భద్రావతిలోని విశ్వేశ్వరాయ స్టీల్ ప్లాంట్లలో పెట్టుబడుల ఉపసంహరణను ప్రభుత్వం ఉపసంహరించుకున్న నేపథ్యంలో విశాఖ ఉక్కు కర్మాగారం విక్రయానికి సంబంధించి కొనుగోలుదార్ల నుంచి ఆసక్తి వ్యక్తీకరణ (ఇఒఐ) జారీ చేసే ప్రక్రియను ప్రభుత్వం విరమించుకున్నదా? అని రాజ్యసభలో సోమవారం వైసిపి ఎంపి విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ.. విశాఖ ఉక్కు విక్రయానికి ఇఒఐ జారీ చేయలేదని తెలిపారు. పెట్టుబడుల ఉపసంహరణ చేపట్టే సమయం, అందుకు నిర్దేశించిన ధర, విక్రయానికి సంబంధించిన నియమ నిబంధనలు, నాన్-కోర్ అసెట్స్, మైన్స్, అనుబంధ పరిశ్రమలు, యూనిట్లు, జాయింట్ వెంచర్లలో ఆర్ఐఎన్ఎల్ వాటా వంటి అంశాలు పరిగణనలోనికి తీసుకున్న తర్వాత మాత్రమే విశాఖ ఉక్కులో పెట్టుబడుల ఉపసంహరణ ప్రక్రియకు శ్రీకారం చుట్టాలని ప్రభుత్వం స్పష్టం చేసినట్లు మంత్రి చెప్పారు. సేలం స్టీల్, దుర్గాపూర్ స్టీల్ ప్లాంట్, భద్రావతి స్టీల్ ప్లాంట్లలో పెట్టుబడుల ఉపసంహరణపై బిడ్డర్లు ఆసక్తి చూపనందునే ఆయా స్టీల్ ప్లాంట్ల విక్రయ ప్రతిపాదనలను ఉపసంహరించుకున్నట్లు మంత్రి వెల్లడించారు.

ఎపిలో 32,754 టన్నుల ముడి ఇనుము ఉత్పత్తి

ఆంధ్రప్రదేశ్‌లో గడిచిన ఐదేళ్లలో 32,754 టన్నుల ముడి ఇనుమును ఉత్పత్తి చేసినట్లు కేంద్ర ఉక్కుశాఖ సహాయ మంత్రి ఫగ్గన్ సింగ్ కులస్తే వెల్లడించారు. రాజ్యసభలో విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా బదులిస్తూ ఎపిలో 2018-19లో 6,933 టన్నులు, 2019-20లో 6,539 టన్నులు, 2020-21లో 5,898 టన్నులు, 2021-22లో 7,096 టన్నులు, 2022-23లో 6,288 టన్నుల ముడి ఇనుము ఉత్పత్తి చేసినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా ఐదేళ్లలో మొత్తం 5,71,093 టన్నుల ముడి ఇనుము ఉత్పత్తి జరిగినట్లు పేర్కొన్నారు.

తాడేపల్లిగూడెంలో రూ.71.24 కోట్లతో అమృత్ పనులు

ఆంధ్రప్రదేశ్‌లోని తాడేపల్లిగూడెంలో కేంద్ర ప్రభుత్వ అమృత్ పథకం కింద రూ.71.24 కోట్లతో చేపట్టిన ప్రాజెక్టులు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని, రాష్ట్ర ప్రభుత్వం అందించిన సమాచారం మేరకు ఈ ఏడాది డిసెంబరు నాటికి పనులు పూర్తి కావచ్చని కేంద్ర గృహ నిర్మాణ పట్టణ వ్యవహారాలశాఖ మంత్రి కౌశల్ కిశోర్ వెల్లడించారు. రాజ్యసభలో విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ.. పట్టణంలో పార్కులు అభివృద్ధికి నాలుగు ప్రాజెక్టులు, నీటి సరఫరాకు 3 ప్రాజెక్టులు, సివేజ్, సెప్టేజ్ నిర్వహణకు 2 ప్రాజెక్టులు మంజూరు చేసినట్లు తెలిపారు. కేటాయించిన నాలుగు ప్రాజెక్టుల్లో మూడు పూర్తికాగా, మరో ప్రాజెక్టుకు సంబంధించి కాంట్రాక్టు ఖరారైనట్లు పేర్కొన్నారు. అలాగే నీటి సరఫరాకు సంబంధించిన మూడు ప్రాజెక్టుల్లో ఒక ప్రాజెక్టు పూర్తికాగా, మిగిలిన రెండు ప్రాజెక్టులకు కాంట్రాక్టు ఖరారు చేసినట్లు తెలిపారు.

కేంద్ర బడ్జెట్‌లో బిసిలకు అన్యాయం

- ఎంపి ఆర్ కృష్ణయ్య
- జంతర్ మంతర్ వద్ద ధర్నా

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఇటీవల కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో బిసి సంక్షేమానికి కేవలం రూ.2,150 కోట్లు కేటాయించి వెనకబడిన తరగతులకు తీవ్ర అన్యాయం చేసిందని జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ ఎంపి ఆర్ కృష్ణయ్య విమర్శించారు. సోమవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో బిసి నేతలు గుజ్జ కృష్ణ, గవ్వల భరత్, ఆళ్ల రామకృష్ణ, తెలుగు రాష్ట్రాలకు చెందిన బిసి సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ.. కేంద్రం బిసిల సంక్షేమానికి కేటాయించిన నిధులతో దేశంలోని రూ.75 కోట్ల మంది బిసిలకు కనీసం బిస్కెట్లు కూడా రావన్నారు. బిసిల విద్య, ఉద్యోగ, ఆర్థికాభివృద్ధికి ఎలాంటి కేటాయింపులు చేయలేదని ఆగ్రహించారు. బడ్జెట్‌లో బిసిలకు కేటాయింపులు రూ.2 లక్షల కోట్లకు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రతి బిసి కుటుంబానికి రూ.10 లక్షలు ఇవ్వాలన్నారు. అలాగే బిసిలకు విధించిన క్రిమిలేయర్ విధానం ఎత్తివేయాలన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బిసిలకు 50 శాతం సీట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జనగణనలో కుల గణన, బిసి ఉద్యోగులకు రిజర్వేషన్ల ఆధారంగా ప్రమోషన్లు, పార్లమెంటులో బిసి బిల్లు పెట్టి, చట్ట సభల్లో బిసిలకు 50 శాతం రిజర్వేషన్లు, బిసిలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ కేటాయించాలని డిమాండ్ చేశారు.

మీ కోసం

ములక్కాయలు ఎక్కువ రోజులు నిల్వ ఉండాలంటే వాటిని ఒకవైపు నీటిలో ముంచి వుంచాలి.

జీవన సౌరభం

నిన్నటి గురించి బాధపడకుండా, రేపటి గురించి ఆలోచించ గలిగిన వ్యక్తికి విజయం అందినట్లే !

ఈరోజుకు సెలవిద్దాం

ఈరోజును ఎలాగో గడిపేసాం
రేపటి రోజును చక్కగా తీర్చేద్దాం
కష్టసుఖాల్ని తప్పొప్పుల్ని
జీవిత పాఠాలుగా తీసుకుందాం

చేసిన మంచిని మరువక మనం
రేపటి కోసం వుంచేద్దాం
మరుసటి రోజును ఆహ్లాదంగా
ఉత్సాహంగా సాగిద్దాం

సంతోషాల వారధిపై
రోజును మొత్తం నడిపేద్దాం
చెరిగిపోని మంచి పేరును
చరిత్ర పుటల్లో చేర్చేద్దాం

చేతనైన చిరు సాయం తోటి
తోటివారి మదిలో కొలువౌదాం
శ్రద్ధగా పనిలో నిమగ్నమౌతూ
సమయస్ఫూర్తికి ఓటేద్దాం

పెద్దల దగ్గర ఒద్దిక కూడి
మార్కులు బాగా సంపాదిద్దాం
తారతమ్యాలను విస్మరించుదాం
సమానతకే పట్టం కడదాం

ఆగ్రహావేశాలకు స్వస్తి పలికి
నిగ్రహంగా పని కానిద్దాం
దూకుడుతనాన్ని దూరం వుంచి
సహనంతో ముందుకడుగేద్దాం

పట్టింపులనే పేజీలను మూసి
స్నేహ పాఠాలను చదివేద్దాం
పదిమంది నోటిలో మంచిగా నానుతూ
కలకాలం కమ్మగా పయనిద్దాం
ఈరోజును ఎలాగో గడిపేసాం
రేపటి రోజుకు చక్కటి ప్రణాళికవేద్దాం!

- నరెద్దుల రాజారెడ్డి,
96660 16636.



చుక్కలు కలపండి

పిల్లలూ, ఇక్కడ కనిపిస్తున్న అంకెలను వరుసగా కలపండి. ఏ బొమ్మ వచ్చిందో చూడండి

నేను గీసిన బొమ్మ

పి.ప్రణయ్,
6వ తరగతి,
జెడ్‌పిహెచ్‌ఎస్,
కుల్చారం,
మెదక్ జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

విభిన్నంగా.. విస్తారంగా ...

ఎన్ని అవరోధాలు ఎదురైనా ఉన్నత లక్ష్యాలు చేరేవారు ఎంతోమంది ఉంటారు. వైకల్యంతో బాధపడుతున్నా ఉన్నత శిఖరాలు అధిరోహించేవారూ కనపడతారు. కాళ్లు, చేతులు సహకరించకపోయినా, చక్రాల కుర్చీకే పరిమితమైనా ఆటల్లో, చదువుల్లో రాణించేవారు కోకొల్లలు. ఇప్పుడు మనం చెప్పకుంటున్న వ్యక్తులు ఈ కోవలోకే వస్తారు. అయితే వీరు కొంచెం భిన్నంగా ఆలోచించారు. వాళ్లు ఏం చేశారు? ఎలా చేశారు? తెలుసుకుందాం.

అహ్మదాబాద్‌లో పుట్టి పెరిగిన శివమ్ పుట్టుకతోనే హోకోమిలియా సిండ్రోమ్ బాధితుడు. ఈ వ్యాధి గల వ్యక్తులకు కాళ్లు, చేతులు సరిగ్గా ఎదగవు. అలా శివమ్ రెండు కాళ్లు, పాదాలు లేకుండా ఉంటాయి. అలాగే చేతులకు మూడు వేళ్లే ఉంటాయి. అయితే ఈ వైకల్యం శివమ్ ఫ్యాషన్‌ని ఎంతమాత్రం నిరుత్సాహపర్చలేదు. దేశమంతా బైక్‌పై తిరిగేయాలని శివమ్ ఆశ. ఆ కలకు అతని వైకల్యం అడ్డుకాకూడదు అనుకున్నాడు. అంతే.. ఇప్పుడు రోడ్డుపై బైక్‌లో సాధారణ వ్యక్తిలా తిరిగేస్తున్న శివమ్‌ను చూసి ఆశ్చర్యపోని వారు ఉండరు. ఈ 26 ఏళ్ల యువకుడు ఒక్క రోడ్డు ట్రిప్స్‌తోనే ఆగలేదు. జిప్ లైనింగ్, పారాగ్లైడింగ్, స్కైడైవింగ్‌లో ప్రావీణ్యం సంపాదించాడు. 'మిమ్మల్ని మీరు నమ్మడమే మీ విజయానికి కారణం' అని చెప్పే శివమ్ బుల్లెట్ బండిపై చాలా స్వల్ప కాలంలోనే అహ్మదాబాద్ నుండి లడక్ వరకు ప్రయాణించేశాడు.

59 దేశాలు చుట్టొచ్చింది..

ప్రపంచ దేశాలు చుట్టి వస్తున్న పర్విందర్ చావ్లా, స్కూల్లో చదువుకునే వయసు నుండే హ్యూమటాయిడ్ అర్థ్రైటిస్‌తో బాధపడుతోంది. విపరీతమైన కీళ్ల నొప్పులతో అడుగుతీసి అడుగు వేయలేనంత బాధ అనుభవిస్తోంది. అయితేనేం ఇప్పటివరకు ఏకంగా 59 దేశాలు చుట్టి వచ్చింది. వీల్ ఛైర్‌లోనే ఇవన్నీ తిరిగింది అంటే ఎవరూ నమ్మరు. 'సహాయం అడగడానికి ఎప్పుడూ వెనకాడవద్దు. వైకల్య బాధితులని ప్రపంచం భయపెట్టినా, ఎక్కడో ఓ చోట సాయం చేసేవారు ఉంటారు. ఆశ ఎప్పుడూ కోల్పోకండి' అని చెబుతోంది.

100 రోజుల మిషన్‌లో..

హ్యూమటైడ్ అర్థ్రైటిస్‌తోనే బాధపడుతున్న రెన్నీ థామస్ గంగానదిని 100 రోజుల పాటు నావిగేట్ చేసే ఓ మిషన్‌లో పాల్గొని సాధారణ వ్యక్తులకు ఎంతమాత్రం తీసిపోనని నిరూపించాడు. 'మీ కలను సాకారం చేసుకోవడానికి మిమ్మల్ని మీరే ముందుకు తీసుకెళ్లండి. అప్పుడే లక్ష్యం చేరుకోగలరు' అని చెబుతున్నారు.

తనతో పాటు వందలమందిని..

మూర్ఛ వ్యాధితో బాధపడుతున్న ప్రీతీ విశ్వకర్మకు ఓ కల ఉంది. ఆ కల నెరవేర్చుకోవాలంటే ఆమె ప్రపంచం చుట్టేయాలి. 'అది నీకు సాధ్యం కాదు. నీ వల్ల కాదు' అన్న మాటలే ఆమెకు ఎదురయ్యేవి. అయితే మూర్ఛ రోగులు ఇంటికే పరిమితమవ్వాలనే ధోరణి నుండి పూర్తిగా బయటపడి, సొంతంగా 'వుమానియా ఆన్ రోడ్ ట్రిప్స్' అనే ట్రావెల్ ఏజెన్సీ స్థాపించింది. తను ప్రయాణించలేని సుదూర ప్రాంతాలకు ఎంతోమందిని తన ఏజెన్సీ ద్వారా పంపిస్తున్నారు. అంతేకాదు, వారితో పాటు తాను కూడా వెళుతోంది. ప్రత్యేకంగా వైకల్య బాధితుల ప్రయాణాలపై శ్రద్ధ పెట్టడం, వారి రక్షణ, ప్రయాణ జాగ్రత్తలు, ముఖ్యంగా అవసరమైన వసతులు కల్పించడంలో వుమానియా సంస్థ చాలా తక్కువ కాలంలోనే మంచి పేరు తెచ్చుకుంది.

ఎన్ని అవరోధాలు ఎదురైనా ఎంచుకున్న మార్గంలో ప్రయాణించడం ఆషామాషీ కాదు. ముఖ్యంగా వైకల్యంతో బాధపడుతున్న వ్యక్తులకు ఎన్నో అడ్డంకులు ఎదురవుతాయి. అయినా వాటన్నింటినీ అధిగమించి, సాధారణ వ్యక్తులకు ఏమాత్రం తీసిపోమని నిరూపిస్తున్న ఈ వైకల్యబాధితులు ఎంతోమందికి స్ఫూర్తినిస్తున్నారు.

రెన్నీ థామస్



ప్రీతీ విశ్వకర్మ

పర్విందర్ చావ్లా

శివమ్

ఆరోగ్యాన్ని పెంచే రేగుపళ్లు

రేగుపండ్లు ... ప్రతి ఒక్కరి బాల్యంలో చక్కని జ్ఞాపకాలుగా ముడిపడి ఉంటాయి. చలికాలం నుంచి వేసవికాలం వరకూ ఇది విరివిగా లభిస్తుంటాయి. దేశవాళీ, హైబ్రీడ్ రకాల్లో ఇవి మార్కెట్లో అందుబాటులో ఉంటున్నాయి. సైజును బట్టి ధరల్లో దొరుకుతున్నాయి. వీటిని తినటం వల్ల ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు ఒనగూరుతాయి. ఈ పండ్లలో ఎక్కువగా ఉండే కాల్షియంతో ఎముకలు బలిష్టంగా మారతాయి. పొటాషియం, జింక్, మాంగనీస్, పాస్ఫరస్, ఐరన్, కాల్షియం సమృద్ధిగా ఉంటాయి. ఈ పండును తినడం వల్ల ఆరోగ్యానికి కావాల్సిన చాలా రకాల పోషకాలు అందుతాయి. రక్త హీనత నుంచి మనల్ని కాపాడుతాయి.

ఆర్థరైటిస్ నిరోధానికి దోహదం

రక్తంలో చక్కెరను తగ్గించే గుణాన్ని కల్గివుంటాయి. తద్వారా మధుమేహ వ్యాధిగ్రస్తులకు చాలా మంచిది. రోజువారీ ఆహారంలో రేగు పండ్లను చేర్చటం వల్ల మలబద్ధకాన్ని నివారించొచ్చు. ఆస్టియో ఆర్థరైటిస్‌ను నివారించటానికి దోహదపడతాయి.

ఇన్ఫెక్షన్లు తగ్గుముఖం

కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించటమే కాకుండా రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. గుండెను ఆరోగ్యంగా ఉంచటానికి, జబ్బుల ప్రమాదాన్ని తగ్గించటానికి దోహదపడుతుంది. యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలను కలిగివుండటంతో ఇన్ఫెక్షన్ల నుంచి కాపాడుతుంది.

జీర్ణ వ్యవస్థ మెరుగుదల

ఈ పండ్ల పేస్టును చర్మంపై పూయటం వల్ల గాయం నయం కావటంతోపాటు చర్మం మృదువుగా ఉంటుంది. వీటిలో యాంటీ మైక్రోబయల్, యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు ఉన్నాయి. ఆకలిని, జీర్ణ వ్యవస్థ పనితీరును మెరుగుపర్చటానికి సహాయపడుతుంది. పండ్లను ముక్కలుగా చేసి తేనెలో నానబెట్టుకుని భోజనం తర్వాత తీసుకుంటే జీర్ణక్రియ మెరుగుపడుతుంది. కీళ్ల నొప్పులు, వాపులు ఉన్న వారు వీటిని తినటం వల్ల ఉపశమనం పొందుతారు.

గ్రామీ అవార్డుల్లో 'శక్తి' బ్యాండ్ విజయకేతనం

సంగీత రంగంలో ప్రతిష్ఠాత్మకంగా భావించే గ్రామీ అవార్డుల ప్రదానోత్సవం ఇటీవల అమెరికా లాస్ ఏంజిల్స్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రపంచదేశాలకు చెందిన సినీ ప్రముఖులు పాల్గొని తమ పాటలతో అలరించారు. భారతీయ సంగీత కళాకారులు శంకర్ మహదేవన్, జాకిర్ హుస్సేన్ కూడా ఈ వేదికపై విజయకేతనం ఎగురవేశారు. వీళ్లు కంపోజ్ చేసిన 'దిస్ మూమెంట్' ఉత్తమ గ్లోబల్ మ్యూజిక్ ఆల్బమ్ అవార్డును సొంతం చేసుకుంది. ఈ పాటను జాన్ మెక్‌లాఫ్లిన్ (గిటార్), జాకిర్ హుస్సేన్ (తబలా), శంకర్ మహదేవన్ (సింగర్), గణేశ్ రాజగోపాలన్ (వయోలిన్) వంటి ప్రతిభావంతులైన ఎనిమిది మంది 'శక్తి' బ్యాండ్ పేరిట కంపోజ్ చేశారు. గ్రామీ పోటీల్లో ఈ బ్యాండ్ విజేతగా నిలిచింది. గ్రామీ 2024 విజేతలు వీరే.. ఉత్తమ ర్యాప్ ఆల్బమ్–మైఖేల్ (కిల్లర్ మైక్), ఉత్తమ ఆఫ్రికన్ సంగీత ప్రదర్శన – టైలా (వాటర్), మ్యాజిక్ వీడియో – జోనథన్ క్లైడ్ ఎమ్ కూపర్ (ఐయామ్ ఓన్లీ స్లీపింగ్), గ్లోబల్ మ్యూజిక్ ప్రదర్శన – జాకిర్ హుస్సేన్, బెలా ఫెక్ (పష్టో), గ్లోబల్ మ్యూజిక్ ఆల్బమ్ – శక్తి (దిస్ మూమెంట్), ఉత్తమ క్లాసికల్ సోలో వోకల్ ఆల్బమ్ , జూలియా బూల్లక్, సోలోయిస్ట్ (వాకింగ్ ఇన్ ద డార్క్), ఉత్తమ రాక్ ఆల్బమ్ – పారామోర్ (దిస్ ఇజ్ వై), ఉత్తమ రాక్ సాంగ్, ప్రదర్శన – బాయ్‌జెనియస్ (నాట్ స్ట్రాంగ్ ఎనఫ్), ఉత్తమ కామెడీ ఆల్బమ్ – డేవ్ చాపెల్ (వాట్స్ ఇన్ ఏ నేమ్), ఉత్తమ కంట్రీ సాంగ్, సోలో ప్రదర్శన – క్రిస్ స్టేప్లెటన్ (వైట్ హార్స్).

'ఈగల్' ప్రీరిలీజ్ ఫంక్షన్‌లో చిత్రబృందం

'ఈగల్' చాలా అద్భుతంగా వచ్చింది

రవితేజ

ఈగల్ సినిమా ఔట్‌పుట్ చాలా అద్భుతంగా వచ్చిందనీ, సూపర్ హిట్ అవుతుందని హీరో రవితేజ అన్నారు. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై నిర్మాత టీజీ విశ్వప్రసాద్ ఈ సినిమాను నిర్మించారు. వివేక్ కూచిభొట్ల సహ నిర్మాతగా వ్యవహరించారు. కావ్య థాపర్, అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈనెల తొమ్మిదో తేదీన ఈ సినిమా విడుదల కానుంది. ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రవితేజ మాట్లాడుతూ 'నవదీప్‌ది ఈ సినిమాలో బలమైన క్యారెక్టర్. ఆయనకు మంచి పేరు వస్తుంది. శ్రీనివాస్‌రెడ్డి, వినయ్‌రాయ్, శ్రీనివాస్ అవసరాల, అజయ్‌ఘోష్ ఇలా అందరూ అద్భుతంగా పనిచేశారు' అని వివరించారు.

'విశ్వంభర' సెట్‌లోకి త్రిష

విశ్వంభర సెట్‌లోకి త్రిషకు స్వాగతం పలుకుతున్న చిరంజీవి

చిరంజీవి నటిస్తున్న 'విశ్వంభర' చిత్రం షూటింగ్ శరవేగంగా నిర్వహిస్తున్నారు. తాజాగా ఈ సెట్‌లోకి త్రిష అడుగుపెట్టారు. అందుకు సంబంధించిన వీడియోను చిరంజీవి సోషల్‌మీడియాలో పోస్ట్ చేశారు. చాలా రోజుల నుంచి ఈ చిత్రంలో త్రిష నటించబోతున్నారని వార్తలు వచ్చాయి. కొన్ని రోజుల క్రితమే చిరంజీవి ఈ విషయంపై స్పష్టత ఇచ్చారు. ఈ సందర్భంగా త్రిష కూడా తన ఎక్స్ పేజీలో ఒక పోస్ట్ చేసింది. '18 ఏళ్ల తర్వాత మెగాస్టార్‌తో మళ్లీ కలవడం ఎంతో సంతోషంగా ఉంది. ఇది నాకు ఎంతో గొప్ప గౌరవం. చిరు సార్ నాకు హృదయ పూర్వక స్వాగతం పలికినందుకు చాలా ధన్యవాదాలు' అని తెలిపింది. ఈ చిత్రంలో ముగ్గురు హీరోయిన్లు ఉంటారని టాక్. ఒకరు త్రిష కాగా, మిగిలిన పాత్రల్లో అనుష్క, హనీ రోజ్ పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నాయి. యూవీ క్రియేషన్స్ పతాకంపై వంశీ, ప్రమోద్, విక్రమ్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఎమ్ఎమ్ కీరవాణి సంగీతం అందిస్తున్నారు. 2025 సంక్రాంతి కానుకగా జనవరి 10న ఈ చిత్రం విడుదల కానుంది.

25 ఏళ్ల యువకుడిగా

రజనీకాంత్, లోకేష్ కనగరాజ్ కాంబినేషనల్లో వస్తున్న 171వ చిత్రం గురించి తాజా అప్డేట్ ఒకటి బయటికి వచ్చింది. ఈ సినిమాలో రజనీకాంత్‌ని 25 ఏళ్ల కుర్రాడిగా చూపిస్తున్నారని తెలుస్తోంది. అందుకోసం డీఏజినింగ్ అనే టెక్నాలజీని వినియోగిస్తున్నారని సమాచారం. 'కబాలి'.. 'కాలా'... 'రోబో' చిత్రాల్లో రజనీకాంత్‌ని వయసు తగ్గించి చూపించారు. అయితే చాలా కాలంగా రజనీకాంత్‌ని వయసు మళ్లిన పాత్రల్లోనే కనిపిస్తున్నారు. మేకర్స్ కూడా ఆయన వయసును దృష్టిలో పెట్టుకునే స్టోరీలు రాస్తున్నారు. లోకేష్ మాత్రం తన కథ కోసం అదే రజనీని యువకుడిగానే మార్చేస్తున్నాడని అభిమానులు తెగ ఖుషీ అవుతున్నారు.

రకుల్ బ్యాచిలర్ పార్టీ

రకుల్‌ప్రీత్‌సింగ్, బాలీవుడ్ నిర్మాత జాకీ భగ్నాని వివాహం త్వరలో జరగనుంది. గోవాలో ఈనెల 22న ఈ జంట వివాహం జరగనుంది. ఈ క్రమంలోనే ప్రస్తుతం థాయ్‌లాండ్‌లో బ్యాచిలర్ పార్టీ చేసుకున్నారు. దీనికి సంబంధించి ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ పార్టీలో మంచు లక్ష్మితోపాటు హీరోయిన్లు ప్రగ్యా జైస్వాల్, సీరత్ కపూర్ కూడా కనిపించారు. రకుల్‌కు వీరు ముగ్గురూ చాలాకాలం నుంచి స్నేహితులుగా ఉంటున్నారు. త్వరలో పెళ్లి జరగనుండటంతో రకుల్ వీరికి బ్యాచిలర్ పార్టీని ఇచ్చారని సమాచారం.

మళ్లీ మెరిసిన బుమ్రా

- రెండోటెస్ట్‌లో ఇంగ్లండ్‌పై టీమిండియా గెలుపు
- సిరీస్ 1–1తో సమం

విశాఖపట్నం: తొలి ఇన్నింగ్స్‌లో ఆరువికెట్లతో ఇంగ్లండ్ పతనాన్ని శాసించిన పేస్ గుర్రం జస్ప్రీత్ బుమ్రా.. రెండో ఇన్నింగ్స్‌లోనూ బౌలింగ్‌లో మెరిసాడు. ఓవర్ నైట్ స్కోర్ వికెట్ నష్టపోయి 67పరుగులతో సోమవారం రెండో ఇన్నింగ్స్‌ను కొనసాగించిన ఇంగ్లండ్‌ను జస్ప్రీత్ బుమ్రా(3/46), అశ్విన్(3/72) దెబ్బకు ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌లో 292 పరుగులకు కుప్పకూలింది. దీంతో టీమిండియా 106 పరుగుల తేడాతో విజయం సాధించి ఐదు టెస్టుల సిరీస్‌లో 1–1తో సమంగా నిలిచింది. బుమ్రాకి తోడు రవిచంద్రన్ అశ్విన్(3/72) అద్భుత బౌలింగ్‌తో ప్రత్యర్థిని కట్టడి చేయడంలో కీలక పాత్ర పోషించారు. రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ కలిపి 9 వికెట్లు తీసిన బుమ్రాకే 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది. మూడో టెస్టు మ్యాచ్ ఫిబ్రవరి 15 నుంచి రాజ్‌కోట్ వేదికగా ప్రారంభం కానుంది. సోమవారం తొలి సెషన్‌లోనే ఇంగ్లండ్‌కు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఆరంభంలో భారత బౌలర్లను కాస్త ఇబ్బంది పడ్డా.. ఇంగ్లండ్ బ్యాటర్లు.. కీలక సమయంలో వికెట్లను సమర్పించారు. మరీ ముఖ్యంగా అశ్విన్ కట్టుదిట్టమైన బౌలింగ్‌తో విజృంభించాడు. జాక్ క్రాలే(73) అర్ధసెంచరీ సాధించాడు. రెహాన్(23)ను ఎల్బీ చేసిన అక్షర్ పటేల్ వికెట్ల పతనానికి తెరదీశాడు. కీలకమైన ఓలీ పోప్(23), జో రూట్(16)ను అశ్విన్ ఔట్ చేశాడు. పోప్ ఇచ్చిన క్యాచ్‌ను స్లిప్‌లో భారత కెప్టెన్ రోహిత్ శర్మ అద్భుతంగా ఒడిసిపట్టాడు. లంచ్ విరామానికి ముందు బెయిర్ స్టో(26)ను బుమ్రా, జాక్ క్రాలేను కుల్దీప్ యాదవ్ ఔట్ చేయడంతో ఇంగ్లండ్ టాప్ ఆర్డర్ కథ ముగిసింది. డీఆర్ఎస్‌కు వెళ్లినా బ్యాటర్లకు అనుకూలంగా ఫలితం రాలేదు. లంచ్ సమయానికి ఇంగ్లండ్ 43ఓవర్లకు 6వికెట్లు నష్టపోయింది. అనంతరం కెప్టెన్ బెన్ స్టోక్స్ క్రీజ్‌లోకి వచ్చి బెన్ ఫోక్స్‌తో కలిసి దాదాపు పది ఓవర్లపాటు వికెట్ ఇవ్వకుండా భారత బౌలింగ్‌ను అడ్డుకున్నాడు. అయితే, అనవసర పరుగుకు యత్నించిన బెన్ స్టోక్స్‌ను(11) శ్రేయస్ అయ్యర్ డైరెక్ట్ హిట్‌తో రనౌట్ చేశాడు. చివర్లో ఫోక్స్(36), హార్ట్‌లీ(36) కాసేపు పోరాడినా.. ఓటమి అంతరాన్ని మాత్రమే తగ్గించగలిగారు. వీరిద్దరూ ఎనిమిదో వికెట్‌కు 55 పరుగుల భాగస్వామ్యం నిర్మించారు. చివరికి వీరి జోడీని బుమ్రా విడగొట్టాడు. స్లో బంతిని సంధించి రిటర్న్ క్యాచ్‌తో ఫోక్స్‌ను పెవిలియన్‌కు పంపాడు. భారత బౌలర్లు అశ్విన్, బుమ్రాకు మూడేసి, కుల్దీప్, అక్షర్ పటేల్, ముకేశ్ కుమార్ తలో వికెట్ పడగొట్టారు. ఆఖరి రెండు వికెట్లను ముకేశ్, బుమ్రా తీసి భారత్‌కు విజయాన్ని ఖాయం చేశాడు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ బుమ్రాకు లభించగా.. మూడో టెస్ట్ రాజ్‌కోట్ వేదికగా ఫిబ్రవరి 15నుంచి జరగనుంది.

స్కోర్‌బోర్డు...

ఇండియా తొలి ఇన్నింగ్స్ : 396

ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్ : 253

ఇండియా రెండో ఇన్నింగ్స్: 255

ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్ : క్రాలే (ఎల్‌బి)కుల్దీప్ 73, డకెట్ (సి)శ్రీకర్ భరత్ (బి)అశ్విన్ 28, రెహాన్ అహ్మద్ (ఎల్‌బి)అక్షర్ 23, ఓలీ పోప్ (సి)రోహిత్ (బి)అశ్విన్ 23, రూట్ (సి)అక్షర్ (బి)అశ్విన్ 16, బెయిర్‌స్టో (ఎల్‌బి)బుమ్రా 26, స్టోక్స్ (రనౌట్)శ్రేయస్ 11, ఫోక్స్ (సి అండ్ బి)బుమ్రా 36, హార్ట్ లీ (బి)బుమ్రా 36, షోయబ్ బషీర్ (సి)శ్రీకర్ భరత్ (బి)ముఖేశ్ కుమార్ 0, ఆండర్సన్ (నాటౌట్) 5, అదనం 15. (69.2ఓవర్లలో ఆలౌట్) 292పరుగులు.

వికెట్ల పతనం: 1/50, 2/95, 3/132, 4/154, 5/194, 6/194, 7/220, 8/275, 9/281, 10/292

బౌలింగ్: బుమ్రా 17.2–4–46–3, ముఖేశ్ కుమార్ 5–1–26–1, కుల్దీప్ 15–0–60–1, అశ్విన్ 18–2–72–3, అక్షర్ పటేల్ 14–1–75–1.

ఇన్నింగ్స్ తేడాతో ఆంధ్ర గెలుపు

పాట్నా: రంజీట్రోఫీ ఎలైట్ గ్రూప్–బిలో ఆంధ్రప్రదేశ్ జట్టు ఇన్నింగ్స్ 157పరుగుల తేడాతో బీహార్‌పై ఘన విజయం సాధించింది. తొలి ఇన్నింగ్స్‌లో ఆంధ్ర జట్టు 463పరుగులు చేయగా.. బీహార్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 182, రెండో ఇన్నింగ్స్‌లో 124పరుగులకే కుప్పకూలింది. ఓవర్‌నైట్ స్కోర్ 8వికెట్ల నష్టానికి 111పరుగులతో సోమవారం రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన బీహార్ జట్టును ఆంధ్ర బౌలర్లు కట్టడి చేశారు. లలిత్ మోహన్‌కు నాలుగు, శశికాంత్‌కు మూడు వికెట్లు దక్కాయి. ఈ గెలుపుతో ఎలైట్ గ్రూప్–బిలో ఆంధ్ర జట్టు 22పాయింట్లతో రెండోస్థానంలో నిలిచింది. 9నుంచి జరిగే లీగ్ మ్యాచ్‌లో ఆంధ్ర జట్టు ఉత్తరప్రదేశ్‌తో తలపడనుంది.

సర్వీసెస్ నయా చరిత్ర...

రంజీ ట్రోఫీలో సర్వీసెస్ జట్టు సరికొత్త చరిత్ర లిఖించింది. 80 ఏళ్ల రంజీ ట్రోఫీ చరిత్రలో ఒక్క పరుగు తేడాతో విజయం సాధించిన తొలి జట్టుగా సర్వీసెస్ రికార్డులకెక్కింది. రంజీట్రోఫీ 2023–2024లో భాగంగా హర్యానాతో జరిగిన మ్యాచ్‌లో ఒక్క పరుగు తేడాతో సంచలన విజయం నమోదు చేసిన సర్వీసెస్.. ఈ అరుదైన రికార్డును తమ పేరిట లిఖించుకుంది. లో స్కోరింగ్ మ్యాచ్‌లో 146 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన హర్యానా 144 పరుగుల వద్దే ఆలౌట్ అయింది. సర్వీసెస్ తొలి ఇన్నింగ్స్‌లో 108 పరుగులు, రెండో ఇన్నింగ్స్‌లో 140పరుగులు చేయగా.. హర్యానా తొలి ఇన్నింగ్స్‌లో 103పరుగులే చేయడంతో సర్వీసెస్‌కు 5 పరుగుల ఆధిక్యతల లభించింది. ఆ తర్వాత సర్వీసెస్ రెండో ఇన్నింగ్స్‌లో 140పరుగులకే ఆలౌట్ కావడంతో 146 పరుగుల లక్ష్యాన్ని ప్రత్యర్థి ముందు ఉంచింది. ఛేదనలో హర్యానా 144 పరుగులకే కుప్పకూలడంతో సర్వీసెస్ ఒక్క పరుగు తేడాతో గెలిచి సరిక్రొత్త చరిత్ర లిఖించింది.

టీమిండియాకు కఠిన పరీక్ష

- నేడు దక్షిణాఫ్రికా యువజట్టుతో సెమీస్ పోరు
- మధ్యాహ్నం 1.30గం॥లకు

జొహన్నెస్‌బర్గ్: ఐసిసి(అండర్–19) వన్డే ప్రపంచకప్‌లో ఓటమి ఎరుగని టీమిండియా నేడు కఠిన పరీక్షను ఎదుర్కోనుంది. మంగళవారం జరిగే తొలి సెమీస్‌లో ఆతిథ్య దక్షిణాఫ్రికాతో సెమీస్‌లో తలపడనుంది. ఈ టైటిల్‌ను అత్యధికసార్లు ముద్దాడిన టీమిండియా.. ఈసారి లీగ్, సూపర్–6 పోటీల్లో అదే అద్భుత ప్రదర్శనలతో అదరగొట్టింది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన భారత యువజట్టు లీగ్‌లో వరుస విజయాలను నమోదు చేసుకొని సూపర్–6 న్యూజిలాండ్, నేపాల్‌పై ఘన విజయం సాధించి సెమీస్‌కు చేరింది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68